సాక్షి 24|7

సంగారెడ్డి

సోమవారం 21-8-2017




సిరిసిల్ల మగ్గాలపై నేస్తున్న బతుకమ్మ చీరలు



వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీలు

వరి జోరు



- ముమ్మరంగా ఖరీఫ్ సాగు
- 'నల్లవాగు' పరిధిలో జోరందుకున్న నాట్లు
- వ్యవసాయ పనుల్లో రైతులు బిజీబిజీ

కల్హేర్ (నారాయణఖేడ్): మధ్యతరహా ప్రాజెక్టు అయిన నల్లవాగు జిల్లా రైతులకు వరప్రదాయినిగా మారింది. ప్రాజెక్టు కింద 'ఖరీఫ్' సాగు పనులు జోరందుకున్నాయి. ఆయకట్టు కింద వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇటీవల అడపాదడపా కురిసిన వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో జలకళను సంతరించుకుంది. జిల్లాలో ఎక్కడా లేని విధంగా నల్లవాగులో వరద నీరు చేరడంతో ఆయకట్టు పరిధిలోని రైతులు సంతోషంగా ఉన్నారు. వరి సాగు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రాజెక్టులో ఖరీఫ్ సాగు కోసం ఆశించిన మేర నీరు ఉండడంతో ఈనెల 3న నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి కాల్వల ద్వారా నీటిని విడుదల చేశారు. కుడి కాల్వ పరిధిలోని సుల్తానాబాద్, గోసాయిపల్లి, పోచాపూర్, బీబీపేట, ఖానాపూర్(కె), కృష్ణపూర్, మార్డి, ఎడమ కాల్వ పరిధిలోని బోక్కాస్‌గాం, అంతర్‌గాం, కామారెడ్డి జిల్లా పిట్లం మండలం మార్దండ, తిమ్మానగర్ గ్రామాల్లో వరి నాట్లు జోరందుకున్నాయి. రైతులు ట్రాక్టర్లు, నాగళ్లతో దుక్కి దున్నే పనులు శరవేగంగా చేపట్టారు. దీంతో ఆయకట్టు పరిధిలోని గ్రామాలు కోనసీమ అందాలను తలపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రాజెక్టులో చేరిన నీటితో ఖరీఫ్‌లో చివరి ఆయకట్టు వరకు ఎలాం లాంటి

- మిగతా 2లో▸

ప్రాజెక్టు నీటితోనే..



నల్లవాగు కుడి కాల్వ కింద రెండెకరాల భూమి ఉంది. నాలుగు ఎకరాలు కౌలు కింద సాగు చేస్తున్నాను. మొత్తం ఆరు ఎకరాల్లో వరి వేశాను. ఆయకట్టు కింద భూములు సస్యశ్యామలంగా ఉన్నాయి. ప్రాజెక్టు మమ్మల్ని ఎప్పటికీ ఆదుకుంటోంది.

-హమీద్, రైతు, పోచాపూర్

వేడుక కానుక

- బతుకమ్మ పండుగకు చీరలు
- జిల్లాలో లబ్ధిదారులు : 4,37,413
- అత్యధికంగా జహీరాబాద్‌లో: 1,01,085
- సిరిసిల్ల, సూరత్ నుంచి వస్త్రాలు
- రెండు రోజుల్లో జిల్లాకు చేరే అవకాశం
- మూడు చోట్ల గోదాముల ఏర్పాటు
- వచ్చేనెల 15 నుంచి పంపిణీకి సిద్ధం

తెలంగాణ మహిళలకు అత్యంత విశిష్టమైన పండుగ బతుకమ్మ. ఎంగిలి పూలతో మొదలై సద్దుల దాకా తొమ్మిది రోజుల పాటు పల్లె, పట్నం తేడా లేకుండా సాగే వేడుక. బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పేద మహిళలకు తొలిసారిగా కొత్త చీరలు పంపిణీ చేయనుంది. మరో నెల రోజుల్లో పండుగ సందడి మొదలు కానుండడంతో చీరల పంపిణీకి జిల్లా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. చీరల పంపిణీ పారదర్శకంగా ఉండేలా క్షేత్రస్థాయి ప్రణాళికను సిద్ధం చేశారు. **- సాక్షి, సంగారెడ్డి/జోగిపేట**

ఇన్నాళ్లూ రంజాన్, క్రిస్మస్ పండుగల సందర్భంగా మైనార్టీలకు కొత్త దుస్తులను కానుకగా ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. తెలుపు రంగు రేషన్ కార్డు కలిగి 18ఏళ్ల పైబడిన మహిళలను లబ్ధిదారులుగా గుర్తించారు. తెలుపు రంగు ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డులు) ఆధారంగా జిల్లా పౌర సరఫరాల శాఖ లబ్ధిదారుల

- మిగతా 2లో▸

నియోజకవర్గాల వారీగా అర్హులు..

నియోజకవర్గం	అర్హులు
అందోలు	71,400
సంగారెడ్డి	81,785
పటాన్‌చెరు	86,169
నారాయణఖేడ్	78,524
జహీరాబాద్	1,01,085

అర్హుల జాబితా సిద్ధం..

చీరల పంపిణీకి సంబంధించి అర్హుల జాబితాను సిద్ధం చేశాం. చీరలు నిల్వ చేసేందుకు గోదాంలు ఏర్పాటు చేశాం. తహసీల్దార్లు నోడల్ అధికారులుగా ఉంటారు. గ్రామస్థాయిలో వీఆర్ఓ, వీఓ, రేషన్ డీలర్లు, అర్బన్‌లో బిల్‌కలెక్టర్‌లు, రేషన్ డీలర్లు, ఎస్‌హెచ్‌జీ సంఘాల వారు కమిటీ సభ్యులుగా ఉంటారు.




- తస్మీన్ అక్తర్ జహాన్, చేనేత జౌళి శాఖ ఏడీ, సంగారెడ్డి జిల్లా

హోరెత్తిన వాన

- నమోదైన వర్షపాతం: 4.8 సెం.మీ
- అత్యధికం కల్హేర్, సిర్గాపూర్‌లో : 15.1 సెం.మీ
- అత్యల్పం అమీన్‌పూర్, రామచంద్రాపురంలో : 8 మి.మీ
- పంటలకు జీవం పోసిందని రైతుల సంతోషం

కల్హేర్: జలమయమైన వ్యవసాయ భూములు



సంగారెడ్డిజోన్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. సగటు వర్షపాతం 4.8 సెంటీమీటర్లుగా నమోదైంది. అత్యధికంగా నారాయణఖేడ్ సబ్ డివిజన్ పరిధిలో కల్హేర్, సిర్గాపూర్‌లలో

- మిగతా 2లో▸

సూపర్ మార్కెట్



నారాయణఖేడ్ సంతలో పప్పు ధాన్యాల విక్రయాలు

8-9 లో

1న విద్రోహదినంగా పాటించాలి


వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): సీపీఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పాటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ అతిథి గృహం వద్ద ఆదివారం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సీపీఎస్ శాపంగా మారిందన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ భిక్ష కాదని.. అది ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ తీర్పును తుంగలో తొక్కుతూ ప్రభుత్వ పెన్షన్ విధానాన్ని రద్దు చేశాయన్నారు. ప్రభుత్వ పెన్షన్‌ను సాధించే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పాటించి, నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కేంద్రాల్లో జరిగే భారీ ర్యాలీ, ధర్నాకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవయ్య, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర్, టీపీటీఎఫ్ జిల్లా బాధ్యులు నాసర్‌పటేల్, సోమశేకర్, అశోక్, రవీందర్, వరప్రసాద్, శ్రీనివాసరావు, జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వేడుక.. కానుక

▶మొదటిపేజీ తరువాయి

జాబితాను రూపొందించింది. బతుకమ్మ చీరల పథకానికి అర్హులైన జాబితాను చేనేత జౌళి శాఖ ద్వారా ప్రభుత్వానికి పంపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద సుమారు 19 లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. జిల్లాలో 4,37,413 మంది లబ్ధిదారులను గుర్తించారు. మరోవైపు పారదర్శకంగా చీరల పంపిణీ చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయి ప్రణాళికను సిద్ధం చేశారు. పథకం అమలుకు వీలుగా జిల్లా స్థాయిలో జేసీ, మండల స్థాయిలో తహసీల్దార్లను నోడల్ అధికారులుగా నియమించారు. గ్రామస్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు, రేషన్ డీలర్‌తో ఏర్పాటైన త్రిసభ్య కమిటీ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుంది. పట్టణాల్లో బిల్ కలెక్టర్, మెప్మా అధ్యక్షురాలు, డీలర్లు సభ్యులుగా ఉన్న కమిటీలకు బాధ్యతలు అప్పగించారు. సిరిసిల్ల, సూరత్ నుంచి


సిరిసిల్ల మగ్గాలపై నేస్తున్న బతుకమ్మ చీరలు

లబ్ధిదారుల సంఖ్యకు అనుగుణంగా చీరలను తెప్పించేందుకు అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. ఈ నెల 22 లేదా 23 తేదీల్లో నిల్వలు జిల్లాకు చేరే అవకాశముందని చేనేత, జౌళి శాఖ అధికారులు వెల్లడించారు. సుమారు వంద రకాల డిజైన్లలో చీరలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. సిరిసిల్ల మరమగ్గాలకు చీరలు నేసే బాధ్యత అప్పగించగా.. తక్కువ వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా సరఫరా చేయడంపై అశక్తత వ్యక్తం చేశారు. దీంతో సిరిసిల్లతో పాటు సూరత్ నుంచి కూడా తెప్పించి ఇవ్వాలని నిర్ణయించారు. 20 రోజులు ముందుగానే జిల్లాకు వస్త్రాలు చేరుకుంటుండటంతో నిల్వ చేసేందుకు గోదాములను గుర్తించారు. జిల్లా కేంద్రం సంగారెడ్డిలోని పాత డీఆర్‌డీఏ భవనం, నారాయణఖేడ్, దిగ్వాల్‌లో మార్కెటింగ్ శాఖ గోదాముల్లో నిల్వ చేయడంతోపాటు, సంబంధిత మండలాలకు చెందిన తహసీల్దార్లకు బాధ్యతలు అప్పగించారు. నారాయణఖేడ్, దిగ్వాల్ గోదాముల ద్వారా ఏడేసి మండలాలకు దుస్తులు సరఫరా చేస్తారు. మరోవైపు గ్రామ స్థాయిలో పంచాయతీ భవనాలు, పాఠశాల భవనాలను గుర్తించాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారికి లేఖ రాశారు. డీపీఓ జాబితా ఆధారంగా గ్రామ స్థాయిలో గోదాములు ఏర్పాటు చేసి.. వచ్చే నెల 15వ తేదీ నుంచి బతుకమ్మ చీరల పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నారు.

సంతోషకరం..


సాంప్రదాయ పండుగలకు కేసీఆర్ ప్రభుత్వం గుర్తింపు తీసుకురావడం సంతోషకరం. మహిళలకు బతుకమ్మ చీరలు ఇవ్వాలనుకోవడం మంచి నిర్ణయమే. తెలంగాణలో ఆడపడుచుల అతిపెద్ద పండుగ బతుకమ్మ. చీరల పంపిణీతో నిరుపేద మహిళలు ఆనందంగా పండుగ జరుపుకొంటారు.

–లక్ష్మి, జోగిపేట

రుణాల కోసం విధివిధానాలు ప్రకటించాలి

నాయీబ్రాహ్మణ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ధన్‌రాజ్


సదస్సులో పాల్గొన్న నాయకులు

నారాయణఖేడ్: 'నాయీబ్రాహ్మణుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.250 కోట్లు కేటాయించింది. ఈ నిధుల వినియోగంపై విధి విధానాలను ప్రకటించలేదు. వెంటనే స్పందించి విధివిధానాలను ప్రకటించాలి' అని నాయీబ్రాహ్మణ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ధన్‌రాజ్ డిమాండ్ చేశారు. నాయీబ్రాహ్మణ యువసేన తాలూకా అధ్యక్షుడు కన్నబాబు ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లో ఆదివారం నాయీబ్రాహ్మణుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్‌రాజ్ మాట్లాడుతూ.. గ్రూపులవారీగా కాకుండా, వ్యక్తిగతంగా బ్యాంకు లింకేజీ లేకుండా రుణాలు అందించాలని కోరారు. ప్రతి నాయీబ్రాహ్మణుడు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. రాష్ట్ర వర్కిగ్ అధ్యక్షుడు నర్సింగ్‌నాయి, జిల్లా అధ్యక్షుడు మారేపల్లి నర్సింహులు మాట్లాడుతూ.. రుణాల మంజూరు కోసం కొందరు డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎవరూ డబ్బులు చెల్లించనవసరం లేదన్నారు. ప్రభుత్వం విధి విధానాలు ప్రకటించిన తరువాత అందరికీ తెలియజేస్తామన్నారు. దుకాణాలకు కరెంటు బిల్లుల విషయంలోనూ పూర్తి వివరాలు రాలేదన్నారు. పలు కమిటీల బాధ్యులకు నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యువసేన తాలూకా నాయకులు మల్లికార్జున్, చందూలాల్, రవి, సత్యనారాయణ, శంకర్, మారుతి, సత్యం, నరేందర్, పాండు, తుల్జారాం పాల్గొన్నారు.

19న రాష్ట్రవ్యాప్తంగా సమ్మె

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

పటాన్‌చెరు టౌన్: సెప్టెంబర్ 19న జరిగే రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పాశమైలారంలో ఉన్న సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. షెడ్యూల్డ్ పరిశ్రమలకు సంబంధించిన జీఓల కాలపరిమితి దాటినా కొత్త జీఓలను విడుదల చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన కనీస వేతనాల సలహా మండలి ప్రభుత్వానికి సిఫారసు చేసిన ఫైల్‌పై సీఎం సంతకం చేయడం లేదన్నారు. పరిశ్రమల యజమానులపై ప్రేమతోనే ప్రభుత్వం జీఓలను సవరించకుండా కార్మికుల పొట్టకొడుతోందని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం జీఓలను సవరించి కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పరమేశ్, వీరేశం, శాంతకుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వరి.. జోరు


నల్లవాగు ఎమర్జెన్సీ కెనాల్ కింద వేసిన వరి నాట్లు


నాట్లు వేసేందుకు ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న రైతు

▶మొదటిపేజీ తరువాయి

ఢోకా ఉండదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నల్లవాగుకు 50 ఏళ్లు..

ఇటీవలే నల్లవాగు ప్రాజెక్టు 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. సిర్గాపూర్ మండలం సుల్తానాబాద్ వద్ద రూ.98 లక్షలతో నల్లవాగు ప్రాజెక్టు నిర్మించారు. 1967 ఆగస్టు 12న అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి శీలం సిద్ధారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేశారు. కుడి కాల్వ పరిధిలో సుల్తానాబాద్, గోసాయిపల్లి, పోచాపూర్, బీబీపేట, ఖానాపూర్(కె), కృష్ణపూర్, మార్డి, ఇందిరానగర్, కల్హేర్ గ్రామాల్లో 4,100 ఎకరాల నిర్ధారిత ఆయకట్టు ఉంది. ఎడమ కాల్వ పరిధిలో బోక్కస్‌గాం, అంతర్‌గాం, కామారెడ్డి జిల్లా మార్దండ, తిమ్మనగర్ గ్రామల్లో 1,230 ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. ఎమర్జెన్సీ కెనాల్ పరిధిలో సుల్తానాబాద్ శివారులో 80 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రాజెక్టు పరిధిలో మొత్తం 5వేల ఎకరాల వరకు వరి సాగు చేస్తున్నారు.

వరి పండించేందుకు..


నల్లవాగు ఆయకట్టు కింద 20 గుంటల భూమి ఉంది. కాల్వ ద్వారా సాగు నీరు వదలడంతో వరి సాగు పనులు చేస్తున్నాను. వరి పండించేందుకు నాట్లు వేసే పనిలో ఉన్నాను.

–అంబయ్య, రైతు, సుల్తానాబాద్

వర్షం.. హర్షం

▶మొదటిపేజీ తరువాయి

15.1 సెం.మీ, నారాయణఖేడ్‌లో 13.4, కంగ్టిలో 10.8 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైంది. నాగల్‌గిద్ద, మనూరు మండలాల పరిధిలో 9.6, న్యాల్‌కల్‌లో 5, వట్‌పల్లిలో 4.6, రాయికోడ్‌లో 4.5, జహీరాబాద్, మొగుడంపల్లిలో 3.4, జహీరాబాద్‌లో 3.9 సెం.మీ వర్షం కురిసింది. మునిపల్లిలో 3.4, పుల్‌కల్‌లో 3.6, అందోల్‌లో 3.3, హత్నూరలో 2.6, సదాశివపేటలో 2.4 సెం.మీ, అత్యల్పంగా అమీన్‌పూర్, రామచంద్రాపురంలో 8 మి.మీ చొప్పున వర్షపాతం నమోదైంది. గ్రామాల్లో రైతులు ప్రస్తుతం సోయాబీన్, పత్తి, కంది, మినుము, చెరుకు తదితర పంటలు సాగు చేస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలకు జీవం వచ్చిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటికి 'పన్నెండు'..హరితం చూడు

వర్గల్/ములుగు(గజ్వేల్): సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు గడా ఓఎస్డీ హన్మంతరావు, డీపీఓ సురేష్‌బాబు ఇంటింటా మొక్కలు నాటే కార్యక్రమానికి ఆదివారం మర్కూక్ మండలం పాములపర్తి, మర్కూక్ గ్రామాల నుంచి శ్రీకారం చుట్టారు. ఎంపీడీఓ మొదలుకొని పంచాయతీ కార్యదర్శి వరకు, ఐకేపీ, ఉపాధి హామీ యంత్రాంగం, యువకులు, స్వయం సహాయక సంఘాల మహిళలను కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. స్వీయ పర్యవేక్షణలో రెండు రోజుల పాటు ఇంటి ఆవరణలో మొక్కలు నాటించడానికి గడా అధికారి, డీపీఓలు నిమగ్నమయ్యారు. పాములపర్తిలో 940 ఇళ్లు, మర్కూక్‌లో 935 ఇళ్లు ఉన్నాయి. ప్రతి ఇంటికీ 12 మొక్కలు పంపిణీ చేశారు. వాటిని ఇంటి ఆవరణలో నాటించే వరకు వార్డులవారీగా ఒక్కో అధికారికి, యువకులు, మహిళలకు బాధ్యతలు అప్పగించారు. వార్డుల వారీగా మొక్కలు ఇళ్లకు చేరేలా వాహనాలను సమకూర్చారు. రెండు లేదా మూడు రోజుల్లో ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటా మొక్కలు నాటే ప్రక్రియ ముగియాలని అధికారులు పేర్కొన్నారు.

- పాములపర్తి, మర్కూక్‌లో శ్రీకారం
- మహిళలు, యువత భాగస్వామ్యం
- ఇంటింటికీ 12 మొక్కలు పంపిణీ
- పర్యవేక్షించిన గడా ఓఎస్డీ హన్మంతరావు, డీపీఓ సురేష్‌బాబు

ఉద్యమంలా...

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉద్యమంలా... ఇంటి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఆదివారం జిల్లాలోని మర్కూక్, పాములపర్తి గ్రామాల నుంచి శ్రీకారం చుట్టామని గడా ఓఎస్డీ హన్మంతరావు పేర్కొన్నారు. పాములపర్తిలో డీపీఓ సురేష్‌బాబుతో కలిసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఇంటికి కొబ్బరి చెట్టుతో కలిపి 12 మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఫలాలు, నీడనిచ్చే, పూలు పూచే మొక్కలు ఉన్నాయన్నారు. రెండు గ్రామాల్లో దాదాపు 2 వేల ఇళ్లు ఉండగా 24 వేల మొక్కలు తెప్పించినట్లు చెప్పారు. ప్రత్యేకంగా 2 వేల కొబ్బరి చెట్లు తెప్పించినట్లు తెలిపారు. మండల యంత్రాంగానికి వార్డులవారీగా పని విభజన చేసి బాధ్యతలు అప్పగించామన్నారు. పాములపర్తి, మర్కూక్‌లో యువకుల భాగస్వామ్యం అధికంగా ఉందన్నారు. రెండు నుంచి మూడు రోజుల్లో ఈ రెండు గ్రామాల్లో ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటే ప్రక్రియ సంపూర్ణమవుతుందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ జిల్లాలోని అనేక మండలాల్లో ఇంటింటా మొక్కలు నాటే కార్యక్రమం మొదలైందన్నారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భాగస్వాములు కావాలన్నారు. రెండు మండలాల ఎంపీడీఓలు శ్రీనివాస్, దిలీప్‌కుమార్, సర్పంచులు మ్యాకల చంద్రకళ కనకయ్య, నర్సింలు, నాయకులు రాజేష్‌గౌడ్, రాంరెడ్డి, మాధవరెడ్డి, పాండు గౌడ్ తదితరులు కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.



పాములపర్తిలో మొక్కలు నాటుతున్న గడా ఓఎస్డీ తదితరులు



కొబ్బరి మొక్కలను పంపిణీ చేస్తున్న అధికారులు

సీఎం కేసీఆర్ వస్తారనే భావనలోనే..

పెద్ద ఎత్తున అధికారులు, అదే స్థాయిలో యువత, మహిళలు భాగస్వాములుగా పాములపర్తి, మర్కూక్‌లో జరిగిన ఇంటింటా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ లాంఛనంగా ప్రారంభిస్తారని ప్రచారం కొనసాగింది. అధికారులు సైతం అదే భావనలో ఉండిపోయారు. సాయంత్రం ఫాంహౌజ్ నుంచి సీఎం హైదరాబాద్‌కు వెళ్లిపోయే వరకు అదే ఉత్కంఠ కొనసాగింది.

ఘనంగా బోనాల పండుగ



బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

నంగునూరు(సిద్దిపేట): శ్రావణమాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పిల్లాపాపలను చల్లంగా చూడాలని కోరుతూ గట్లమల్యాల, నర్మేటలో గ్రామస్తులంతా బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్లు, బోనాలతో పోచమ్మ, పెద్దమ్మ దేవాలయాలకు తరలివెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. నంగునూరులోని నల్లపోచమ్మ దేవాలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ముడుపులు చెల్లించారు. అక్కడే వనబోజనాలు నిర్వహించారు.

'రాజీవ్ సేవలు ఎనలేనివి'

సిద్దిపేట జోన్: మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ 73వ జయంతి ఉత్సవాలను ఆదివారం సిద్దిపేటలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ రహదారి పొన్నాల దాబాల వద్ద పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌వర్మ, నాయకులు గంప మహేందర్ రావు, బొమ్మల యాదగిరి, వహీద్‌ఖాన్, ఖలీమ్, అత్తు తదితరులు పాల్గొన్నారు. యుజవన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ వహీద్ ఆధ్వర్యంలో రాజీవ్ జయంతి వేడుకలు జరిగాయి. నాయకులు శ్రీహరి, బాలు, అమీర్, ఇమ్రాన్, రియాజ్, ఫరీద్ పాల్గొన్నారు. సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజీవ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవులపల్లి యాదగిరి, నాగరాజు, లక్ష్మి, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.



పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ జయంతి

నంద్యాలలో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం

బెజ్జంకి(సిద్దిపేట): నంద్యాలలోని 4వ వార్డు కోట వీధిపార్కులో ఆదివారం వార్డు ఇన్‌చార్జి వేణుగోపాల్‌తో కలిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో భాగంగా వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాల పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపిస్తే నంద్యాలను జిల్లా, వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని జగన్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వైశ్య కార్పొరేషన్, నిరుపేదలకు ఇళ్లు ఇస్తామని జగన్ తెలిపారని ప్రజలకు వివరించారు. రోడ్డు వెడల్పులో భాగంగా ఇళ్లు కోల్పోయిన వారికి ఎక్కువ నష్ట పరిహారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వీరభద్రస్వామి, గోవిందరెడ్డి, వైశ్య సంఘం నాయకులు కటకం భరత్‌గుప్తా, చంద్రశేఖర్ గుప్తా,రవి కుమార్‌గుప్తా, మేడం సుబలక్ష్మయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.



నంద్యాలలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వర్షాలకు కూలిన ఇళ్లు

దుబ్బాక: శనివారం రాత్రి కురిసిన వర్షాలకు దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో రెండు ఇళ్లు కూలిపోయాయి. ఆకారం గ్రామంలోని శనిగరం గంగమణి, శనిగరం శ్యామకు చెందిన ఇళ్లు కూలిపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో రెండు కుటుంబాలు రోడ్డు పాలయ్యాయి. రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. ఇరువురి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



కూలిన గంగమణి ఇల్లు

అట్రాసిటీ కేసుపై విచారణ

ఏసీపీ నర్సింహారెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రమైన మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రెబర్తి సర్పంచ్ అందె భూపతిని ముగ్గురు వ్యక్తులు కులం పేరుతో దూశించారని ఇచ్చిన ఫిర్యాదుపై ఏసీపీ నర్సింహారెడ్డి ఆదివారం విచారణ చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో సాక్షులు, సర్పంచ్‌ను విచారించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఏసీపీ మాట్లాడుతూ కేసును పారదర్శకంగా విచారిస్తామని తెలిపారు. ఆయన వెంట చేర్యాల సీఐ చంద్రశేఖర్‌గౌడ్, మద్దూరు ఎస్ఐ ఎన్ వీరేందర్ ఉన్నారు.



సర్పంచ్‌ను విచారిస్తున్న ఏసీపీ

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం
29.0°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు




మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



కొమురవెల్లి ఆలయ సమాచారం

మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ సాధారణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు మల్లికార్జునస్వామిని ఆలయ ముఖమండపం నుంచి అర్థమండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:

ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామి వారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వారబంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవదర్శనం. రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వారబంధనం.

ఆర్జిత సేవలు:

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహనాల పూజలు, ఉ.10:30 నుంచి స్వామి వారి నిత్యకల్యాణం,

రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో సోమవారం గదుల సమాచారం:

రూ.300 గదులు 69 ఖాళీగా ఉన్నాయి,
రూ.600 గదులు 30 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201
ఈఓ రామకృష్ణారావు ఫోన్: 94910 00652
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి పోచయ్య ఫోన్: 95537 83488





Padi-Panta

టమాట అధిక దిగుబడికి

సహజ ఎరువు.. ఆదరువు..

- వ్యవసాయాధికారుల సూచనలు తప్పనిసరి
- టేక్మాల్ వ్యవసాయాధికారి ప్రతాప్‌కుమార్, సెల్: 72888 94440



టేక్మాల్(మెదక్): టమాట పంటకు రసాయన ఎరువులకంటే సహజ ఎరువులను వాడాలని టేక్మాల్ వ్యవసాయాధికారి ప్రతాప్‌కుమార్ సూచించారు. టమాట పంటకు ఆశించే పురుగులు, వ్యాప్తి చెందే తెగుళ్ల విషయంలో జాగ్రత్తలు పాటిస్తేనే అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. సమయానుకూలంగా మెలుకువలు పాటిస్తే పంట వృద్ధి చెందుతుందని, పంటలో దిగుబడి కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. యాజమాన్య పద్ధతులతో రైతుల ఇంట సిరులు పండించవచ్చన్నారు. టమాట పంటలకు ఆశించే పరుగులు వ్యాప్తి చెందే తెగుళ్లను అధిగమించి పంటను కాపాడుకునేందుకు ఆయన అందించిన సలహాలు, సూచనలు మీకోసం..



టేక్మాల్‌లో సాగువుతున్న టమాట పంట

పురుగులు..

కాయతొలుచు పురుగు: లేత ఆకులను, కొమ్మలను తినేస్తుంది. కోత దశలో కాయలను తొలచి నాశనం చేస్తుంది. దీని నివారణకు ఎరపంటగా బంతిని వేసుకోవాలి (ఒక వరుస బంతి మొక్కలు ప్రతి 16 వరుసలకు) టమాట కంటే బంతి నారును 20 రోజుల ముందుగా నాటుకోవాలి. ఎకరాకు 4 లింగాకర్షణ బుట్టలను పెట్టాలి. నాటిన 28,35 రోజులకు ఫ్లూబెండమైడ్ 0.3 మిల్లీలీటరును లీటరు నీటి చొప్పున పిచికారీ చేయాలి

పచ్చదోమ: ఆకుల అడుగు భాగం నుంచి రసాన్ని పీల్చటంవల్ల, ఆకుల చివర్లు పసుపు పచ్చగా మారి క్రమేపీ ఆకు అంతా ఎర్రబడి చివరగా ఆకులు ముడుచుకొని దోనెలాగా కనిపిస్తాయి. దీని నివారణకు డైమిథోయేట్ గానీ, మిథైల్ డెమటాన్ 2 మిల్లీ లీటర్ల మందును పిచికారీ చేయాలి.

రబ్బరు పురుగు: కాయతోలుచు పురుగులవలె ఇది కూడా పంటను నాశనం చేస్తుంది. పురుగుల చివరి దశలో నివారణకు విషపు ఎరలను పెట్టాలి. (10 కిలోల తవుడు+ కిలో కార్బరిల్ 50 పొడి మందును + కిలో బెల్లం తగినంత నీటికి కలిపి పాకం చేసి పులియ పెట్టినది.)

తెగుళ్లు..


నారుకుళ్లు తెగులు: ఈ తెగులు ఆశించడంవల్ల, నారుమడిలో మొక్కల మొదళ్లు కుళ్లిపోతాయి. నారు గుంపులు, గుంపులుగా చనిపోతుంది. విత్తడానికి ముందు తప్పనిసరిగా 3 గ్రాముల థైరం గానీ. మాంకోజబ్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. నారుమడిలో తెగులు కనిపించిన వెంటనే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి నారుమడిని 10 రోజుల వ్యవధితో 2–3 సార్లు తడపాలి.

ఆకుమాడు తెగులు (ఎర్లీబ్‌లెట్): ఆకుల మీద, కాండం మీద గానీ, కాయల మీద గోధుమ రంగుతో కూడిన మచ్చలు ఎర్పడి, క్రమేణా ఆకులు మాడి, ఎండిపోతాయి. మొక్కదశలో ఎప్పుడయినా ఆశించవచ్చు. దీని నివారణకు 3 గ్రాముల కాప్టాన్ గానీ, మాంకోజబ్ గానీ, ప్రోపికొనజోల్ మిల్లీ లీటర్ మందును లీటరు నీటికి 15 రోజుల వ్యవధితో 3 గానీ, 4 సార్లు పిచికారీ చేయాలి.

వడలు తెగులు(బాక్టీరియల్ విల్ట్): మొక్క అడుగు భాగంలోని ఆకులు పసుపు రంగురు మారి, తొడిమతో సహా రాలి, తర్వాత మొక్క వడలిపొయి. చనిపోతుంది. దీని నివారణకు బలమైన మొక్కల నుంచి విత్తనాలను ఎన్నుకోవాలి. తెగులు ఎక్కవగా ఉన్న ప్రాంతాల్లో తెగులును తట్టుకునే బిటి–1 వంటి రకాలను వాడుకోవాలి.

వైరస్ తెగులు (టబాకో మొజాయిక్): తెగులు సోకిన మొక్కల ఆకుల మీద, అక్కడక్కడ పసుపు పచ్చ మచ్చలు ఏర్పడి, ఆకులు ముడుచుకుని, మొక్క గిడసబారి ఎండిపోతుంది. దీని నివారణకు అంతర్వాహిక కీటక నాశనులను పిచికారీ చేయాలి.

టమాట స్పాటెడ్ విల్ట్ వైరస్: టమాట చిగురాకుల పైభాగంలో ఈనెలు గోధుమ వర్ణానికి మారి, ఆకుల మీద పసుపు రంగు మచ్చలు ఏర్పడి, మాడిపోతాయి. మొక్కలు గిడసబారి, పూత పిందె పట్టక ఎండిపోతాయి. దీని నివారణకు తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. తెగులును వ్యాప్తి చెందించే తామర పురుగుల నివారణకు డైమిథోయేట్ గానీ, మిథైల్–డెమటాన్ 2 మిల్లీ లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	125	145

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు





సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం, ప్రహరీ పూర్తిస్థాయిలో లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

నెల రోజులకే ధ్వంసం

- రోడ్డంతా గుంతలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

హత్నూర(సంగారెడ్డి):వేసిన నెల రోజులకే రోడ్డంతా ధ్వంసమైంది. నాసిరకంగా వేయడంతో రోడ్డంతా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారులు పట్టించుకోకపోవడంతో నాసిరకంగా రోడ్డు వేయడంతో నెలరోజుల లోపే రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి.సంగారెడ్డి–దౌల్తాబాద్ ప్రధాన రహదారిపై మండలంలోని పల్పనూర్ గ్రామ శివారులో కొత్తగా నిర్మించిన బ్రిడ్జి వద్ద ఇరువైపులా నెలరోజుల క్రితమే బీటీరోడ్డును వేశారు. కాంట్రాక్టర్ నాసిరకంగా రోడ్డు వేయడంతో ఇప్పుడే పెద్దగుంతలు ఏర్పడ్డాయి. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో రహదారిపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నాసిరకంగా రోడ్డు నిర్మించిన సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పలువురు కోరుతున్నారు.





హత్నూర:ధ్వంసమైన బీటీరోడ్డు, సదాశివపేట రూరల్: కంకర తేలిన చందాపూర్ రోడ్డు

గుంతలమయంగా చందాపూర్ రోడ్డు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని చందాపూర్ రోడ్డు అధ్వానంగా ఉంది.ఆత్మకూర్ నుంచి చందాపూర్కి వెళ్లే రహదారి పొడవునా కంకర తేలి గుంతలుమయంగా మారింది. దీంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దాదాపు పదిహేను ఏళ్ల క్రితం నిర్మించింది కావడంతో ప్రస్తుతం రోడ్డు పరిస్థితి దారుణంగా మారింది. ఈ దారిపై ప్రయాణించడం నరకప్రాయంగా మారిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి



ప్రధాన రహదారిపై నాసిరకంగా రోడ్డు వేయడంతో గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సదరు కాంట్రాక్టర్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలి.

–బంటు శ్రీనివాస్, సర్పంచ్

ఇబ్బందులు పడుతున్నాం



బ్రిడ్జి వద్ద ఏర్పడిన గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు గాయాల పాలవుతున్నారు. రాత్రిపూట ద్విచక్ర వాహనదారులు ఈ రహదారిపై రావాలంటే జంకుతున్నారు. సంబంధిత అధికారులు రోడ్డుకి మరమ్మతులు చేపట్టాలి.

–సురేందర్‌రెడ్డి

అవస్థలు పడుతున్నాం



మా ఊరికి వెళ్లే ప్రధాన రోడ్డు పొడవునా గుంతలు పడడంతో నరకం అనుభవిస్తున్నం. ద్విచక్ర వాహనదారులు అనేక మంది గుంతలో అదుపు తప్పి కిందపడ్డారు.

–రమేష్, చందాపూర్

త్వరలో కొత్త రోడ్డు వేయిస్తాం

పల్పనూర్ బ్రిడ్జి వద్ద ధ్వంసమైన రోడ్డును తిరిగి త్వరలోనే వేయిస్తాం. మట్టి నాసిరకంగా ఉండం వల్లనే వేసిన రహదారి పాడైపోయింది. తిరిగి కొత్త రహదారి వేసేందుకు చర్యలు చేపడతాం. వాహనదారులు, ప్రయాణికుల సమస్యలు పరిష్కరిస్తాం.

–రవీందర్, ఏఈ , హత్నూర

న్యూస్ బాక్స్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



సంగారెడ్డి రూరల్:ప్రతి వారు పుట్టిన రోజును పురస్కరించుకొని కనీసం ఐదు మొక్కలు నాటాలనినవ భారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ అన్నారు. ఆదివారం ఇస్మాయిల్‌ఖాన్‌పేట పరిధిలోని గౌడిచర్లలో శ్రీధర్ జన్మదినంగా సందర్భంగా చిన్నారులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు పుట్టిన రోజు, పెళ్లి రోజులను పురస్కరించుకోని విధిగా ఒక మొక్క అయిన నాటి వాటిని సంరక్షిస్తే భవిష్యత్ తరాలను కాపాడిన వాళ్లమవుతామన్నారు.

వయోజనులకు ఎన్ఐవోఎస్ పరీక్షలు



సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్, ఆరూర్, కంబాలపల్లి, ఎన్కేపల్లి, నందికంది, పెద్దాపూర్, నిజాంపూర్, చందాపూర్, అంకెనపల్లి, ఎల్లారం, ఆత్మకూర్, మాచిరెడ్డిపల్లి, కోనాపూర్ తదితర గ్రామాలలో ఆదివారం నేషనల్ లిటరసీ మిషన్, నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో వయోజనులకు అక్షరాస్యత పరీక్షలను నిర్వహించారు.పరీక్షలు జరుగుతున్న తీరును సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ సంగమేశ్వర్ పర్యవేక్షించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

మందిర అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

సంగారెడ్డి జోన్:శ్రీ వీరభద్రేశ్వర మందిర అభివృద్ధికి తనవంతు చేయూత అందిస్తానని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఆదివారం సంగారెడ్డి కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో వీరశైవ లింగాయత్ సమాజం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అఖండ లక్షబిల్వార్చన రెండొందల మంది దంపతులతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రావణ మాసం ముగిస్తున్న నేపథ్యంలో సమాజం ఆధ్వర్యంలో బిల్వార్చన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చక్రేశ్వర్‌రావు తెలిపారు. అంతరం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం నిర్వహించారు. కార్యదర్శి ఎం.మనోహర్, సమాజగౌరవ అధ్యక్షుడు గిరిజానాథం, అధ్యక్ష, కార్యదర్శులు మరెల్లి ఆడివప్ప, పట్లోళ్ల శివరాజ్‌పాటిల్, శ్రీనివాస్, సంగమేశ్వర్, వీరన్నపాటిల్, వైద్యనాథ్, రాజు , శరణప్ప, ఈశ్వరప్ప, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

లోకల్ వాయిస్

రుణాలు ఇవ్వాలి



కొండాపూర్(సంగారెడ్డి):ప్రభుత్వం రజకులకు రూ 250 కోట్లు ప్రవేశ పెట్టిన నేపథ్యంలో కేవలం దుస్తులు ఉతికేందుకు ఆధునిక యంత్రాలనే కాకుండా గ్రూపులతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి నిర్దిష్ట కాలపరిమితితో రుణాలు ఇవ్వాలి.

–నామాల నాగేష్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు

ఖేడ్ సమగ్రాభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించాలి

- కిసాన్‌సభ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి
- ఖేడ్ సమగ్రాభివృద్ధిపై చర్చాగోష్టి



చర్చాగోష్టిలో మాట్లాడుతున్న కిసాన్‌సభ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ప్రాంత సమగ్రాభివృద్ధి, సాగునీటి కోసం రూ.200 కోట్లు కేటాయించాలని కిసాన్‌సభ జాతీయ ఉపాధ్యక్షుడు, సీపీఎం సీనియర్ నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధిపై ఆదివారం చర్చాగోష్టి నిర్వహించారు. కార్యక్రమానికి సారంపల్లి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒక ప్రాంతం అభివృద్ధి సాధించాలంటే సాగునీరు కావాలన్నారు. నారాయణఖేడ్ పక్కనే మంజీరా నది ఉన్నా సాగు నీటికి నోచుకోవడం లేదన్నారు. సాగునీటిని డివిజన్‌లోని ఆరు మండలాలకు అందించేందుకు రూ.200 కోట్లు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం నుంచి వలసలు నివారించాలంటే వ్యవసాయంతో పాటు వ్యవసాయాధారిత పరిశ్రమలను నెలకొల్పాలన్నారు. ప్రాంతంగుండా రైల్వేలైన్ వేయాలన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తీసుకురావాలన్నారు. విద్య, వైద్యం అందక వందల కిలోమీటర్లు వెళ్లి తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రతీ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల, రెసిడెన్షియల్ పాఠశాల నెలకొల్పాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో 500 పడకల ఆస్పత్రిని నెలకొల్పాలన్నారు. చర్చాగోష్టిలో సీపీఎం జిల్లా కార్యదర్శి బీరం మల్లేశం, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అతిమాల మాణిక్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నరిసింహులు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాములు చిస్తి, యూత్‌కాంగ్రెస్ జహీరాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వినోద్‌పాటిల్, జేఏసీ తాలూకా చైర్మన్ మూఢ నారాయణ, నాయకులు ఖాజా, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.సాయిలు, మోర్గి సర్పంచ్ సంజీవులు, సీఐటీయూ నాయకులు చిరంజీవి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు, ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు బస్వరాజ్ పాటిల్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీవన్, నాయకులు బొమ్మ రాములు, నరేందర్, భాస్కర్, బీమసేన, కాన్షీరాం, గాళయ్య, అశోక్, సంతోష్ కుమార్, రాములు, అర్జున్, ఈశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

పోరాటాలను ఉధృతం చేస్తాం

- సెప్టెంబర్ 19న రాష్ట్రవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు

సంగారెడ్డిక్రైం: 'కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలను ఉధృతం చేస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం ఆలోచించకుండా పెట్టుబడిదారుల కొమ్ముకాస్తున్నాయి' అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని కేవల్‌కిషన్ భవన్‌లో సీఐటీయూ కార్యకర్తలు, వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను పెట్టుబడిదారులకు చుట్టాలుగా మారుస్తున్నారన్నారు, చికాగో దేశంలో కార్మికులు ఐక్యంగా పోరాడి 8 గంటల పని దినాలను సాధించుకున్నారని గుర్తు చేశారు. చట్టాల రక్షణ కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. యాజమాన్యాలు వివిధ అంశాలను ముందుకు తీసుకొస్తూ కార్మికుల మధ్య చీలికలు తెస్తున్నాయని, వాటిని తిప్పికొట్టి ఐక్యంగా ఉండాలని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తోందన్నారు. షెడ్యూల్ పరిశ్రమల్లోని 52 సంస్థల్లో జీఓల కాల పరిమితి ముగిసిందని, వాటిని సవరించి కొత్త జీఓలను తీసుకురావాలని అన్నారు. కనీస వేతనాల సలహా మండలి తీర్మానం చేసి సీఎం వద్దకు ఫైల్ పంపినా సంతకం చేయడం లేదన్నారు. కార్మికులపై సీఎంకు చిత్తశుద్ధ లేదనే విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కాలపరిమితి ముగిసిన జీఓలను వెంటనే సవరించాలని, కొత్త జీఓలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ 19న రాష్ట్రవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లేశం, సాయిలు, బాగారెడ్డి, ప్రసన్న, మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, దయానంద్, అశోక్, లక్ష్మన్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రవర్ణ రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్న ప్రజలు



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేపల్లి ప్రభాకర్

సంగారెడ్డి జోన్: పల్లె నుంచి ఢిల్లీ వరకు దళిత, ఆదివాసి, ముస్లిం, బలహీన వర్గాలు భూస్వామ్య, అగ్రవర్ణ రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్నారని సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్, గోసంరక్షణ దళ్ పేరుతో దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు అల్లరి మూకలకు సహాయ పడుతూ హింసను ప్రేరేపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర, తెలంగాణలో అగ్రవర్ణం పెత్తందారీ, భూస్వామ్య రాజకీయాలు పెచ్చుమీరి ప్రవర్తిస్తున్నాయని అన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన దళితులనే నేరస్తులుగా, అభివృద్ధికి పనికిరాని వారిగా చిత్రికరించేలా పాలన కొనసాగుతోందన్నారు. నేరెళ్ల సంఘటన ఒక రుజువు మాత్రమే అన్నారు. రాజ్యాంగేతర శక్తులైన ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియాలకు ప్రభుత్వం అండదండలు ఇస్తోందన్నారు. దళిత, బహుజన ప్రగతీ శీల ఉద్యమాలను నిర్మిస్తామని వెల్లడించారు. మేధావులు, అభ్యుదయవాదులు తమతో కలిసి రావాలని కోరారు. సమావేశంలో వెంకట్‌రెడ్డి, రియాజ్, స్వామిగౌడ్, సంపగి పద్మ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

సంగారెడ్డి జోన్: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని టీఎన్‌జీఓ భవన్‌లో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి, బీజేవైఎం జిల్లా ఇన్‌చార్జి ప్రీతమ్‌రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం బీజేవైఎం నాయకులు కంకణ బద్ధులై ఉంటారన్నారు. రానున్న రోజుల్లో యువకులదే రాజ్యమన్నారు. ప్రజా సమస్యలు, యువజనులు, అనాగరిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీజేవైఎం నాయకులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నేటి జాతీయ నాయకులు ఒకప్పుడు బీజేవైఎంలో పని చేసిన వారేనని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. బీజేవైఎం కార్యకర్తలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయజెండాను ఎగురవేయాలని పిలుపు నిచ్చారు. ఉద్యోగ నియామకాలకు కొత్త జిల్లాల ప్రకారం నోటిఫికేషన్ విడుదల చేయాలని, గురుకులాలకు నూతన భవనాలు నిర్మించాలని, సంగారెడ్డి జిల్లాలో కాలుష్యకారక పరిశ్రమలను మూసి వేయాలని, ప్రతి మండలానికి ఒక డిగ్రీ కళాశాలలను నిర్మించాలని, బీడీఎల్, బీహెచ్‌ఈఓ, ఓడీఎఫ్, ఎంఆర్‌ఎఫ్ తదితర పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ నాయకులు అనంతరావు కులకర్ణి, పి.సురేందర్, విజయ్‌కుమార్, పవన్‌కుమార్, నాగరాజు, సంతోష్, రాము, వినోద్, వీరేందర్, బండి వెంకట్, సాయికృష్ణ, మహేష్, నవీన్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి

నర్సింగ్‌పై నజరేదీ?

టీచింగ్ పోస్టులు

జిల్లా	మొత్తం పోస్టులు	ఖాళీగా ఉన్న పోస్టులు
ఆదిలాబాద్	24	16
జగిత్యాల	24	19
వరంగల్	20	18

సికింద్రాబాద్ 'గాంధీ'లో 17 పోస్టులకు 17 నింపారు.

ఆదిలాబాద్ నుంచి రొడ్డ దేవిదాస్:

తెలంగాణలోని నాలుగు ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలు నైరాశ్యంలో ఉన్నాయి. 2013లో ఆదిలాబాద్, జగిత్యాల, సికింద్రాబాద్, 2012లో వరంగల్ నర్సింగ్ కళాశాలలు ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటివరకు ఈ కళాశాలల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదు. దీంతో సిబ్బంది కొరత వేధిస్తోంది. వరంగల్ కళాశాల ప్రిన్సిపల్ మినహా అన్ని కళాశాలల్లో ఇన్‌చార్జీలు, డిప్యుటేషన్‌లపైనే ఉన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలేదు. ఉన్న బోధన సిబ్బందిపైనే పనిభారం పెరిగిపోతోంది.

> *తెలంగాణలోని అన్ని కళాశాలల్లో కలిపి 248 టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులకు గాను 179 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.*



> ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు.

నైరాశ్యంలో నర్సింగ్ కళాశాలలు
- నాలుగు జిల్లాల్లో భర్తీకాని పోస్టులు
- 248 పోస్టుల్లో 179 ఖాళీ.. 69 భర్తీ
- రెగ్యులర్ పోస్టుల్లేవు.. నిధులూ లేవు..
- విద్యార్థులకు అందని బోధన
- భవనాలులేక ఆస్పత్రి గదుల్లో వసతి

ఒక్క రూపాయీ రాలె..

నాలుగు జిల్లాల్లోని నర్సింగ్ కళాశాలలకు ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అయినా పరిస్థితి మారుతుందనుకుంటే అదేతీరు కొనసాగుతోంది. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు నాణ్యమైన విద్యాబోధన అందడం లేదు. కళాశాల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు విడుదల చేయలేదు. ప్రతి కళాశాలకు సుమారు రూ.10 కోట్లు అవసరం ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కళాశాల మంజూరుతోనే నిధులు విడుదల చేయాల్సి ఉన్నా.. కేవలం నర్సింగ్ సీట్లు కేటాయించి విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించారు.


ఒక్కపోస్టూ రెగ్యులర్ కాదు

నాలుగు జిల్లాలో వరంగల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మినహా మిగతా జిల్లాల్లో ఇప్పటి వరకు ఒక్క రెగ్యులర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రెగ్యులర్ ప్రిన్సిపల్ ఉంటేనే ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవుతాయి. కానీ.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులకు బోధన కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు. బోధన సమయంలో విద్యార్థినులకు అవసరమైన పరికరాలు, న్యూట్రిషన్, ప్రాక్టికల్ మెటీరియల్, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఎంసీహెచ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా.. ఆ దిశగా ఆలోచన చేయడం లేదు.

రోగుల వార్డుల్లో వసతి



నాలుగు జిల్లాల్లో 850 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఆదిలాబాద్ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల పరిస్థితి దారుణంగా ఉంది. కళాశాలలో ప్రస్తుతం నాలుగు బ్యాచ్‌లలో 160 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఏపీలోని శ్రీకాకుళం, కాకినాడ, కర్నూల్, విజయవాడ, తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వీరికి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. నర్సింగ్ కళాశాలకు ఇప్పటివరకు సొంత భవనం, వసతి గృహం లేవు. దీంతో రిమ్స్ ఆస్పత్రిలోని మూడో అంతస్తులో కళాశాల, రోగుల వార్డులను వసతికి ఉపయోగిస్తున్నారు. భోజనం సైతం మెడికల్ కళాశాల మెనూ నుంచే ఇస్తున్నారు. దీని కోసం రూ. రెండు వేలు తీసుకుంటున్నారు. జగిత్యాలలో కళాశాల భవన నిర్మాణం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ ఏరియా ఆస్పత్రిలో కళాశాల నడుస్తోంది.



ఈ పీడీఎస్‌లో వెనకంజలో ఉన్న జిల్లాలు..

ముందంజలో ఉన్నవి

నల్లగొండ నుంచి బొల్లం శ్రీనివాస్:

31 జిల్లాల్లో ఆహార భద్రత కార్డులు **85,42,213**

> రాష్ట్రంలో తొలిసారిగా ఆహార భద్రత కార్డుల్లో మతాల వారీగా గణన చేశారు. ఈ పాస్ విధానానికి మతాలతో సంబంధం లేకున్నా ప్రభుత్వం ఈ వివరాలు సేకరించింది.

ప్రజాపంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానం అమల్లోకి తెస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అమలు చేస్తున్న ఈ-పాస్ (ఎలక్ట్రానిక్ పోర్టల్ అస్సెస్ సర్వీసెస్) విధానం ఫలితాలను ఇస్తుండడంతో దీన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఆహారభద్రత పథకం కింద లబ్ధిపొందుతున్న కార్డుదారుల వివరాలు, ఫోన్ నంబర్లను రెవెన్యూ యంత్రాంగం సేకరిస్తోంది. వీటినన్నింటినీ ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. జూలై 1 నుంచి రెవెన్యూ యంత్రాంగం ఈ కసరత్తు చేపట్టింది.

మతాలవారీగా కార్డుదారులు

తొలిసారిగా మతాలవారీగా ఆహార భద్రత కింద లబ్ధి పొందుతున్న కార్డుదారులను గణన చేశారు. మొత్తం 85.42 లక్షల కార్డుల్లో హిందువులవి 37,75,808, ముస్లింలు 5,21,933, క్రిస్టియన్లు 1,39,533, సిక్కులు 1,398, బుద్దిస్ట్‌లు 514, జైనులు 572, ఇతర మైనార్టీలు 2,331, ఇతరులవి 3,248 కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రచార కార్యక్రమానికి ఉపయోగించుకునేందుకు ప్రజాపంపిణీ కింద వీరి లెక్కలు తీసి పెట్టింది. అన్ని మతాలకు ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పుకోవడానికి మతాలవారీగా కార్డులదారుల సంఖ్య వివరాలు తీసుకుంది.



ఇక పక్కా లెక్క!


రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఇలా కట్టడి చేస్తారు..

- నిరుపేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దులు దాటి పక్కదారి పడుతోంది.
- దీనికి చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈ – పాస్ విధానాన్ని పక్కాగా అమలు చేస్తోంది.
- ముందుగా ఈ పాస్ విధానంపై డీలర్లు, తహసీల్దార్లు, సివిల్ సప్లయీస్, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.
- ఈ పాస్ మిషన్లు దశలవారీగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల రేషన్ దుకాణాలకు రానున్నాయి.
- ఈ విధానంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లవుతుంది.
- లబ్ధిదారులు దుకాణాలకు వచ్చినప్పుడు వేలిముద్రలు తీసుకుని సరుకులు పంపిణీ చేస్తారు.
- కార్డుపైన ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరైనా వేలిముద్ర వేసి సరుకులు పొందవచ్చు.
- రేషన్ దుకాణానికి సరుకులు వచ్చిన సమాచారం, కార్డుదారులు డీలర్ నుంచి సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే కార్డుదారుల ఫోన్ నెంబర్‌కు వెళ్తుంది.
- డీలర్ వద్ద ఎం-రిజిష్టర్ అనేది ఇక ఉండదు. ఈ పాస్‌లోనే అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయి.
- దీంతో పాటే పోర్టబులిటీ విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు.
- కార్డుదారులు రేషన్ సరుకులు తమకు కేటాయించిన దుకాణాల్లోనే కాకుండా అందుబాటులో ఉన్న ఏ దుకాణం నుంచి అయినా పొందవచ్చు.

31 జిల్లాల్లో 85,42,213 ఆహార భద్రత కార్డులున్నాయి.. 3,12,14,828 మంది లబ్ధిపొందుతున్నారు. మొత్తం కార్డుల్లో ఇప్పటివరకు 44,45,337 కార్డులు ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదయ్యాయి. మిగతా 40,96,876 కార్డుదారుల వివరాల అప్‌డేట్ చేయలేదు.



భూమి నుంచి ఉద్భవించిన స్వయంభూ రాజేశ్వరస్వామి దర్శనం చేసుకునేందుకు భక్తులు తపించిపోతారు. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా భావించిన భక్తులు.. కోర్కెలు తీరగానే కోడె మొక్కులు చెల్లిస్తారు. శ్రావణమాసం కావడంతో వేములవాడ తర్వాత ప్రసిద్ధి చెందిన పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. వారికి రాత్రి పూట స్వామి సన్నిధిలో నిద్రించడానికి వసతులు లేక వచ్చి దర్శనం చేసుకునే వెళ్లే భక్తులు ఎక్కువగా వస్తుంటారు. శ్రావణ మాసం ప్రతి రోజు స్వామి దర్శనం చేసుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి దర్శించుకుంటారు. ఏకవింశతి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..


పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి దేవాలయం

- ఆధ్యాత్మక చింతనలో పొట్లపల్లి
- కాకతీయుల నాటి ఎత్తయిన శివలింగం
- భక్తుల కోర్కెలు తీర్చే స్వయంభూ రాజేశ్వరుడు
- రేణుక ఎల్లమ్మ నది ఒడ్డున శివక్షేత్రం
- స్వామి దర్శనం.. భక్తులకు బంగారం
- శివుడి దర్శనం కోసం పొరుగు రాష్ట్రాల భక్తుల రాక
- నది పొడవునా జన జాగరణం



సెప్టెంబర్ 11 వరకు 'ఏకవింశతి' వార్షికోత్సవం

101 @ పొట్లపల్లి ఆలయాలు

హుస్నాబాద్‌రూరల్:

హుస్నాబాద్ పట్టణానికి 3 కిలో మీటర్ల దూరంలో ఉండే పొట్లపల్లి ప్రజలు చుక్క పొద్దుకే సుప్రభాతాన్ని వింటూ నిద్రలేస్తారు. యువతీయువకులు శివక్షేత్రం, మల్లికార్జున స్వామి, సీతారామ ఆలయం, హనుమాన్ దేవాలయాలకు వెళ్లి దైవదర్శనం చేసుకుని దినచర్య ప్రారంభిస్తారు. గ్రామంలో జరిగే ఉత్సవాల్లో అందరూ పాల్గొని.. స్వామి వారి కృపకు పాత్రులవుతారు. ఇరవై ఏళ్ల కిందట భూమి నుంచి ఉద్భవించిన స్వయంభూ రాజేశ్వరస్వామి నిత్యం భక్తుల పూజలు అందుకుంటూ మరో వేములవాడ పుణ్యక్షేత్రాన్ని తలపించే దిశగా పొట్లపల్లి శివక్షేత్రం అభివృద్ధి చెందుతోంది. ప్రతి ఏటా మహాశివరాత్రి ఉత్సవాలకు పొట్లపల్లికి దాదాపు 2 లక్షల పైచిలుకు భక్తులు దైవదర్శనం చేసుకుంటారు. వేములవాడ తర్వాత పెద్దశివలింగం కావడంతో భక్తుల తాకిడి ప్రతి ఏటా పెరుగుతూనే ఉంది. పొట్లపల్లి గ్రామం నూటొక్క దేవాలయలకు నిలయం కావడంతో ఇక్కడి ప్రజలు ఆధ్యాత్మక చింతనలోనే గడుపుతారు. శివరాత్రికి నెలరోజుల ముందు నుంచే భక్తులు శివమాలను ధరించి దీక్షలో ఉండి శివ నామస్మరణ చేస్తారు. సిద్దిపేట వర్తక బృందం వారు నూతన ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావడం, హుస్నాబాద్ మండలం సిద్దిపేట జిల్లాలో కలవడం స్వామివారి కృపగా చెప్పుకోవచ్చు. సిద్దిపేటకు చెందిన మారంశెట్టి వెంకటేశం ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ఉండి గణపతి విగ్రహాన్ని అందించారు. కూర పండరి నంది విగ్రహాన్ని అందించారు. కొంరెల్లి లింగం అమ్మవారి విగ్రహాలను అందించి ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. ఏటా 12 లక్షల వరకు ఆదాయం వచ్చే పొట్లపల్లి దేవాలయానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. పొట్లపల్లిలో వెలిసిన శివలింగం నిత్య పూజలతో విలసిల్లుతోంది. కాకతీయుల కాలం నాటి శిల్పకళా వైభవాన్ని చాటుతూ భూమి నుంచి తనకు తానుగా బయటపడిన శివలింగాన్ని ప్రజల కష్టాలను తీర్చే దైవంగా భావించి ప్రజలు పూజిస్తున్నారు. భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో ఆలయ కమిటీ నూతన దేవాలయాన్ని నిర్మించి భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. కాగా ఇక్కడ ఆదివారం నుంచి ఏకవింశతి వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 11వ తేదీ వరకు కొనసాగుతాయి.

ఇలా రావాలి..

సిద్దిపేట నుంచి హుస్నాబాద్‌కు బస్సు సౌకర్యం ఉంది. బస్సులు ఇతర వాహనాల్లో వచ్చే వారు పందిల్ల స్టేజీ వద్ద దిగి స్వయంభూ రాజేశ్వరస్వామి కమాన్ నుంచి మరో రెండు కిలో మీటర్లు ఆటోలో రావాల్సి ఉంటుంది. కరీంనగర్, హన్మకొండ నుంచి వచ్చే వారు హుస్నాబాద్‌కు బస్సులో వచ్చి అక్కడి నుంచి పొట్లపల్లి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఆర్‌టీసీ వాళ్లు ఏర్పాటు చేశారు. కోహెడ, బెజ్జంకి, శనిగరం ప్రాంతాల నుంచి వచ్చే వారు కోహెడ మీదుగా పొట్లపల్లికి చేరుకోవచ్చు.


ఆలయం వార్షికోత్సవం సందర్భంగా కోలాట నృత్యాలు చేస్తున్న మహిళలు


శివలింగం బయల్పడిన విధం...

పవిత్ర శ్రావణ మాసంలో పొట్లపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి పోచయ్య తన ఇంటి పహారీ నిర్మాణం నిమిత్తం కందకం తవ్వుతుండగా.. అరగజం లోతున నల్లటి రాయి కన్పించింది. ఇది శివలింగమని గమనించిన పోచయ్య గ్రామ పెద్దలకు సమాచారం అందించారు. 1996 సెప్టెంబర్ 11న శ్రీధాత నామ సంవత్సర శ్రావణ బహుళ బుధవారం రోజు శివలింగం భక్తులకు దర్శనమిచ్చింది. అదే రోజు సాయంత్రం కుంభవృష్టితో వర్షం పడటంవల్ల వరుణ దేవుడు భూమి నుంచి వచ్చిన శివుడికి జలాభిషేకం చేసినట్లు అయింది. అప్పటినుంచి భక్తుల పాలిట కొంగుబంగారమైంది.

శివలింగం ప్రత్యేకత ప్రతిష్ట..


హుస్నాబాద్ పట్టణంలోని సిద్దేశ్వరుని, వరంగల్ జిల్లా రామప్పగుడిలోని పానవట్టం వంటి చతుర్థస్రాకారపు నల్లరాతి పానవట్టంపై ఈ శివలింగం అమర్చబడి ఉంది. స్వామివారు మూడు మెట్లు ఉన్న పానవట్టంలపై ప్రతిష్ఠింపబడ్డాడు. స్వయంభూ రాజేశ్వరస్వామికి పొట్లపల్లి గ్రామంలోని మల్లికార్జునస్వామి గుడిలోని ఈశాన్యం భాగమున 14 అక్టోబర్ 1996న అష్టకాల నర్సింహశర్మ సలహా మేరకు జలప్రతిష్ఠ జరిగింది. స్వామి మహిమతో లక్షల రూపాయలు సమకూరినందున గ్రామ ప్రముఖులు, సిద్దిపేట వర్తక బృందం కలిసి ప్రత్యేక ఆలయం నిర్మించడానికి కమిటీని నియమించారు. గుడి నిర్మాణానికి పొట్లపల్లి గ్రామానికి ఉత్తరాన రేణుక ఎల్లమ్మ నది తీరాన మూడు ఎకరాల స్థలాన్ని సేకరించి నూతన దేవాలయాన్ని నిర్మించారు. 1997లో ఆలయ నిర్మాణానికి భూమి పూజ జరిగింది. కర్నాటక బసవకళ్యాణం పీఠాధీశ్వరులు పరమహంస పరివ్రాజాకాచార్యులు కోటి లింగేశ్వరదేవస్థానం వ్యవస్థాపకులు మదనానంద సరస్వతీస్వామి వారు 1997 ఫిబ్రవరి 17న ఆలయానికి శంకుస్థాపన చేశారు. గుడినిర్మాణం మద్రాసు శిల్పులతో జరిగింది. ఆలయ ముఖద్వారం తమిళనాడు శిల్పులతో నిర్మాణం జరుగుతోంది. ప్రతి సంవత్సరం శివరాత్రి పండగ నాడు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. కార్యక్రమాలు గణపతి పూజ తో మొదలై రుద్రాభిషేకం, లింగోద్భవం పుణ్య కాలంలో విశేషమైన పూజలను అర్చకులు నిర్వహిస్తారు.

భక్తులకు ధర్మగుండం నిర్మించాలి..



సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల ప్రజాప్రతినిధుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతోంది. గాలిగోపురం పూర్తి చేయడం, భక్తులకు ధర్మగుండం, ధర్మసత్రాలను నిర్మించితే భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉంది. కరీంనగర్, సిద్దిపేట జిల్లాల ముఖ్యులు రాజేశ్వస్వామి దర్శనం చేసుకొనే భాగ్యం కలుగనుంది.
– వాసుదేవశర్మ, అర్చకుడు

ప్రజలకు చేరువలో స్వామి దర్శనం..



స్వామి వారి దర్శనం ప్రజలకు చేరువలో ఉండాలని శివలింగానికి ఆలయ నిర్మాణానికి కృషి చేశాం. నేనే నంది విగ్రహం అందించి ఆలయ అభివృద్ధికి సహకరించా. నేడు భక్తులకు స్వామి వారికి సేవలు చేసే భాగ్యాన్ని ఈ ప్రాంత ప్రజలకు కల్పించాం. ప్రతి ఏటా వార్షికోత్సవానికి వచ్చి దర్శనం చేసుకుని వెళుతా. శివరాత్రి పర్వదినం కూడా దైవదర్శనం చేసుకుంటాం.
– కూర పండరి, సిద్దిపేట


కోడె మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

అభివృద్ధికి నిధులు వెచ్చించాలి..



వేములవాడ తర్వాత పెద్ద శివక్షేత్రం పొట్లపల్లి స్వయం భూ రాజేశ్వరస్వామియే. భక్తులు, దాతల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతోంది. రూ.కోటి పైచిలుకు నిధుల వ్యయంతోని ఆలయం రాజగోపురాన్ని తమిళనాడుకు చెందిన శిల్పులతో నిర్మిస్తున్నాం. ప్రతి ఏటా వచ్చే ఆదాయాన్ని అభివృద్ధికి ఖర్చు చేస్తున్నాం. ప్రభుత్వం నిధులు ఇస్తే మరింత అభివృద్ధి చెందుతుంది.
– చెన్నారెడ్డి, కోశాధికారి

ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేయాలి..

1996లో కుమ్మరి పోచయ్య ఇంటి నిర్మాణం చేస్తుండగా.. పహరీ పునాదిలో శివలింగం బయల్పడింది. అప్పటినుంచి శాలివాహన భక్త సమాజం ఆధ్వర్యంలోనే ప్రచారం నిర్వహించడం, నిత్యపూజలు చేస్తున్నాం. ప్రభుత్వం గుర్తించి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాం.


– మోహన్, శాలివాహన భక్త సమాజం

- పిన్నీసు నుంచి ధాన్యం వరకు
- ఎండిన చేపల నుంచి మేకల వరకు
- దొరకని వస్తువంటూ లేని అంగడి
- రూ.కోటికిపైగా జరుగుతున్న వ్యాపారం
- వారం వారం అన్నం పెట్టే అంగడి


నారాయణఖేడ్ పట్టణంలో సంత

పేదోడికి సూపర్ మార్కెట్

నారాయణఖేడ్:

అదో పేదోడికి సూపర్ మార్కెట్.. వారం వారం జరిగే సంత. చిన్న పిన్నీసు, గుండు సూది మొదలుకొని భారీ వస్తువుల వరకు క్రయ, విక్రయాలు జరుగుతాయి. సంతలో దొరకని వస్తువంటూ ఏదీ ఉండదు. ఏ వస్తువు కొనుగోలు చేసేందుకైనా సంతకు రావాల్సిందే. చివరకు రైతుకు అవసరమయ్యే వ్యవసాయ సామగ్రి సైతం సంతలోనే లభిస్తుంది. వారం వారం జరిగే సంతకు వేలాది మంది జనాలు తరలివస్తారు. జిల్లాలోనే నారాయణఖేడ్ పట్టణంలో ప్రతీ మంగళవారం జరిగే సంత అతి భారీ సంత. ఈ సంతలో లభించని వస్తువంటూ ఏదీ ఉండదు. జనం అవసరాలకు కావాల్సిన ఏ వస్తువైనా కనీసం ఒక్కటైనా ఈ సంతలో లభిస్తుంది. జనం అవసరాలు తీర్చడమే కాకుండా చిరువ్యాపారులు, కులవృత్తుల వారిని ఇంకా బతుకు బండి నడిపేందుకు మార్గంగా నిలిచింది. అన్ని కులవృత్తుల వారు తమ వృత్తులను ఇక్కడ విక్రయించుకోవచ్చు. కూరగాయలు మొదలుకొని ధాన్యం వరకు దొరకనిదంటూ ఏదీ ఉండదు. నియోజకవర్గంలోని కల్హేర్, కంగ్టి, మనూరు, సిర్గాపూర్, నాగల్‌గిద్ద, నారాయణఖేడ్ మండలంలోని గ్రామాలతోపాటు, పెద్దశంకరంపేట, అల్లాదుర్గం, రేగోడ్, వట్‌పల్లి తదితర మండలాల నుంచి సైతం ప్రజలు కొనుగోళ్లకు, వ్యాపారులు విక్రయాల కోసం తరలివస్తుంటారు పట్టణంలోని రాజీవ్ చౌక్ మొదలుకొని శివరావుషెట్కార్ చౌక్, పోలీస్‌స్టేషన్ ఆవరణ, వెంకటేశ్వర థియేటర్ రోడ్, శివాజీచౌక్, కరస్‌గుత్తి రోడ్డు వరకు సుమారు 2 కిలోమీటర్లకుపైగా సంత సాగుతుంది.

చార్జీలు లేని సంత..

వ్యాపారులు, రైతులు, కులవృత్తుల వారు ఎలాంటి పెట్టుబడి, చార్జీలు లేకుండానే సంతలో క్రయ, విక్రయాలు చేసుకోవచ్చు. గ్రామ పంచాయతీకి తైబజార్ చార్జీ తప్ప ఎవ్వరికీ ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.

అన్ని వస్తువులకు నిలయం..

మంగళవారం జరిగే ఈ సంతలో అన్ని వస్తువులకు నిలయమే. కూరగాయలు, ఆకుకూరలు, పప్పులతోపాటు జనానికి నిత్యం కుటుంబ అవసరాలకు అవసరమయ్యే ప్రతీ సామగ్రి ఇక్కడ లభిస్తుంది.

మేకలు, పశువుల భారీ అంగడి..

మేకలు, గొర్రెలు, పశువులకు ఇది భారీ అంగడి. జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో మాసం విక్రయాలకు మేకలు, గొర్రెలు ఇక్కడి నుంచే తరలిస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి కాపర్లు, రైతులు వాటిని తెచ్చి విక్రయిస్తారు. సిద్దిపేట, సంగారెడ్డి, జోగిపేట, హైదరాబాద్, నిజామాబాద్, బోధన్, పిట్లం, నిజాంసాగర్, ఎల్లారెడ్డి, కర్ణాటకలోని లాతూర్, మహారాష్ట్రలోని దెగ్లూర్, నాందెడ్ తదతర ప్రాంతాల నుంచి జీవాల కొనుగోళ్లకు తరలివస్తారు. వీటితోపాటు పశువుల విక్రయాలు సైతం సాగుతాయి. మేకలు, గొర్రెలు, పశువులకు వేర్వేరు చోట్ల అంగడిని ఏర్పాటు చేస్తారు. గ్రామ పొలిమేరలో ఈ సంత జరుగుతుంటుంది.

ఉదయం నుంచి రాత్రి వరకు..

ఉదయం 8 గంటల నుంచి ఈ సంత ప్రారభం అవుతుంది. రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుంది. ఉదయం 11 నుంచి సాయంత్రం 6 వరకు భారీ సంత సాగుతుంటుంది. మధ్యాహ్నం వ్యాపారం అధికంగా ఉంటుంది. సంత రోజు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన జనాలు కొనుగోళ్లు సాగిస్తారు.

సంతరోజు కూలీకి సెలవు..

సంతరోజు కూలీపనులు చేసేవారు కూలీ పనులకు వెళ్లరు. ఆ రోజు సెలవులో ఉంటారు. వారం రోజులపాటు కూలీ పనులు చేసిన వారు మంగళవారం కూలీ డబ్బులు తీసుకొని అంగడికి వచ్చి వారం రోజులకవసరమయ్యే కూరగాయలను కొనుగోలు చేసుకుని వెళ్తారు.


రూ.కోటి వరకు వ్యాపారం..

ఖేడ్‌లో మంగళవారం జరిగే అంగడిలో సుమారు రూ.కోటి వరకు వ్యాపారం సాగుతుందంటే అతిశయోక్తి కాదు. నియోజకవర్గంతోపాటు, అందోల్, మెదక్ నియోజకవర్గాల్లోని మండలాలు, కామారెడ్డి జిల్లాలోని మండలాల ప్రజలు సైతం క్రయ, విక్రయాలకు వస్తారు. సంతరోజు 25 వేల నుంచి మొదలుకుంటే 40 వేలకు పైగా జనాభా వస్తారు. ఇలా అంగడి నాడు ఏ వస్తువునైనా విక్రయించుకొనే అవకాశం లభిస్తుంది. కాగా 2017–18వ సంవత్సరానికి సంబంధించి తైబజార్ కింద రూ.18లక్షలు, మేకలబజార్‌కు రూ.5.50 లక్షలు, ఎడ్లబజార్‌కు రూ.4లక్షలు, మేకల వధశాలకు రూ.60 వేలు, పశువధశాలకు రూ.60 వేలు వసూలు అయ్యాయి.


పోపు సామగ్రి, అప్పడాల విక్రయాలు


వస్త్రాలు విక్రయిస్తూ..

జ్యువెల్లరీ అమ్ముతా..



పిన్నీసులు మొదలుకొని జ్యువెల్లరీ వస్తువులన్నింటినీ విక్రయిస్తా. పెద్ద అంగడి నారాయణఖేడ్‌దే. నారాయణఖేడ్, పెద్దశంకరంపేట, కంగ్టి, వట్‌పల్లి, అల్లాదుర్గం, సిర్గాపూర్ అంగళ్లకు కూడా వెళ్తా. అంగడిలో 2 నుంచి 3 వేల వరకు గిరాకీ అవుతుంది.
– సయ్యద్ మైతాబ్, నారాయణఖేడ్

20 ఏళ్లుగా వ్యాపారం చేస్తున్నా..



నా చిన్నతనం నుంచి వ్యాపారం చేస్తున్నా. కంది, పెసర, మినుము, ఎర్రపప్పు, నువ్వులు, అవుశలు, పల్లీలు, గడ్డినువ్వులు, ఆవాలు, బెబ్బర్లు ఇలా పప్పు ధాన్యాలన్నింటినీ విక్రయిస్తాను. రైతుల వద్ద కొనుగోలు చేసి అమ్మకాలు చేస్తాను. సంతలో 2 వేల నుంచి 5 వేల వరకు గిరాకీ చేస్తుంటా. అంగడిపైనే జీవనం.
– స్వామి, డోవూర్

రైతు సామగ్రి అమ్ముతున్నా..



రైతులకు అవసరమైన సామగ్రికి అమ్ముతుంటా. కొడవలి, కల్వార్, గొడ్డలి తదితర ఇనుప వస్తువులను అమ్ముతుంటా. ప్రతీ మంగళవారం సంతలో అమ్ముతా. వారం వారం రూ.1000 వరకు గిరాకీ అవుతుంది. మిగతా రోజులు ఖేడ్ కంగ్టి రోడ్‌లో అమ్మకాలు చేస్తా. – అంబదాస్, నారాయణఖేడ్

అద్దాలు విక్రయిస్తా..



గిరిజనులు ధరించే సంప్రదాయ అద్దాలు, దారాలు, లేపా, పూసలు, బొక్కగాజులు ఇలా గిరిజనుల వస్త్రాలకు అవసరమయ్యే అలంకరణ సామగ్రిని అమ్ముతా. పెళ్లిళ్ల సీజన్‌లో గిరాకీ అధికంగా ఉంటుంది. వీటిని హైదరాబాద్ నుంచి తెచ్చి అమ్ముతా. నా భర్త గోపాల్ మెకానిక్ పని చేస్తాడు. నలుగురు పిల్లలు. నారాయణఖేడ్, పెద్దశంకరంపేట అంగడికి వెళ్తా. – అన్నిబాయి, అబ్బెంద కిందితండా

సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యం

- రాష్ట్ర సాక్షరభారత్ పరిశీలకులు, జిల్లా ఎన్‌ఐఓఎస్ పరీక్ష ప్రోగ్రామ్ అధికారి విజయలక్ష్మి
- ఎన్‌ఐఓఎస్ పరీక్ష కేంద్రాల పరిశీలన


నర్సాపూర్‌లో ఎన్‌ఐఓఎస్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న విజయలక్ష్మి

నర్సాపూర్‌రూరల్: సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే సాక్షరభారత్ లక్ష్యమని రాష్ట్ర సాక్షర భారత్ పరిశీలకులు, జిల్లా ఎన్‌ఐఓఎస్ పరీక్ష ప్రోగామ్ అధికారి విజయలక్ష్మి అన్నారు. ఆదివారం నర్సాపూర్, కాగజ్ మద్దూర్, చిన్నచింతకుంట, పెద్దచింతకుంట గ్రామాల్లోని సాక్షరభారత్ కేంద్రాల్లో జరిగిన ఎన్‌ఐఓఎస్ పరీక్షలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం 1.20 లక్షల మంది అభ్యాసకులు ఎన్‌ఐఓఎస్ పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. మెదక్ జిలా వ్యాప్తంగా 3,200 మంది పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. నర్సాపూర్ మండంలో 190 మంది పరీక్షలు రాసినట్లు చెప్పారు. పరీక్షలు రాసిన వారి నుంచి ఏ, బీ, సీ గ్రేడ్‌లలో ఉత్తీర్ణులను గుర్తిస్తామన్నారు. ఏ, బీ గ్రేడ్‌లలో ఉన్నవారు ఉత్తీర్ణత సాధించినట్లు అన్నారు. సీ గ్రేడ్‌లో ఉన్న వారికి ఆరు నెల తరువాత పరీక్ష రాయిస్తామన్నారు.

సాక్షరభారత్ కేంద్రాల్లో అక్షరాలు నేర్చుకున్న అభ్యాసకులకు ప్రతి ఆరు నెలలకోసారి ఎన్‌ఐఓఎస్ పరీక్షలు నిర్వహించి ఏ, బీ గ్రేడ్‌లలో నిలిచిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. రాష్ట్ర వయోజన విద్యాకేంద్రం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సాక్షరభారత్ కేంద్రాల్లో ఇప్పటికే చాలామంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దారని చెప్పారు. ఇంకా 35 శాతం నిరక్షరాస్యులున్నారని అన్నారు. కార్యక్రమంలో సాక్షరభారత్ ఎపీఓలు గోవిందరావు, ఉమ, మండల కోఆర్డినేటర్ సుధీర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ వార్షికోత్సవాలు


ముత్యాలమ్మకు బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ముట్రాజ్‌పల్లిలో ముత్యాలమ్మ ఆలయం 5వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం భక్తులు అమ్మవారికి బోనాలు ఊరేగించి సమర్పించారు. గ్రామ గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో చలువ పందిరిని(చేపలుపట్టె వల) ఊరేగించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్మాత, నిర్వాహకులు, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, అంజలి దంపతుల ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు శంకర్‌గౌడ్, సర్పంచ్ సోములనాయక్, కోఆప్షన్ సభ్యుడు రహీం, నాయకులు మధుసూదన్‌గౌడ్, సంజీవ్, వితనర్సింలు, వెంకటేశం, లింగం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

12న జిల్లాస్థాయి సైన్స్ సెమినార్

డీఈఓ సరోజినీదేవి

మెదక్‌జోన్: సెప్టెంబర్ 12న జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి సరోజినీదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఆదివారం పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల పాఠశాలల యాజమాన్య కమిటీలు 8, 9, 10వ తరగతులకు చెందిన విద్యార్థులకు పాఠశాలస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించాలన్నారు. ప్రథమస్థానం పొందిన విద్యార్థులను ఈ నెల 30న నిర్వహించే మండలస్థాయి సెమినార్‌కు పంపాలన్నారు. మండలస్థాయిలో మొదటిస్థానం పొందిన విద్యార్థులను సెప్టెంబర్ 12న జిల్లాస్థాయిలో నిర్వహించే సెమినార్‌కు పంపాలన్నారు. 'స్వచ్ఛ భారత్‌లో సైన్స్ మరియు టెక్నాలజీ పాత్ర, అవకాశాలు–సవాళ్లు' అనే అంశంపై సెమినార్ నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాస్థాయి సెమినార్ సెప్టెంబర్ 12న మెదక్‌జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను హైదరాబాద్‌లో ఎస్‌సీఈఆర్‌టీ వారు నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు.

ఫలాంబరిగా దుర్గామాత


అమ్మవారికి బోనాలు తీసుకొస్తున్న భక్తులు

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట మండలం ఏడుపాయల దుర్గామాత ఆదివారం భక్తులకు ఫలాంబరిగా దర్శనమిచ్చారు. శ్రావణమాసం ఆఖరి ఆదివారం కావడంతో అమ్మవారిని పలురకాల పండ్లతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు మంజీర పాయల్లో స్నానాలు చేశారు. బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు. కొందరు భక్తులు బోనాలు, మరికొందరు ఒడి బియ్యం, తలనీలాలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

కిలిమంజారో పర్వతారోహకుడికి ఘనస్వాగతం


బస్వరాజ్‌ను సన్మానించిన నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): దక్షిణ ఆఫ్రికాలోని అత్యంత ఎత్తుప్రదేశమైన కిలిమంజారో పర్వతం అధిరోహించి స్వగ్రామానికి చేరుకున్న మండలంలోని టి.మాందాపూర్ నివాసి బస్వరాజ్‌కు చిన్నశంకరంపేట మండల కేంద్రంలో ఆదివారం ఘనస్వాగం లభించింది. స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా కిలిమంజారో పర్వతం అధిరోహించిన బస్వరాజ్ అక్కడ భారత జాతీయ పతాకంతో పాటు తెలంగాణ సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని ప్రదర్శించారు. తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ చేరుకున్న ఆయన నేరుగా చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు వచ్చారు. తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. టీఆర్‌ఎస్ నాయకులు, మందాపూర్ గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, టి.మాందాపూర్ సర్పంచ్ సిద్దాగౌడ్ బస్వరాజ్‌ను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఎస్‌ఐ ప్రకాష్‌గౌడ్ బస్వరాజ్‌ను అభినందించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల నాయకులు పడాల సిద్దిరాములు, కోడూరి రమేష్‌గౌడ్, లక్ష్మాగౌడ్, లింగంగౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ ఉద్యోగుల హక్కు

- 1న పెన్షన్ విద్రోహదినం
- ఉపాధ్యాయ సంఘాల నాయకులు



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

మెదక్‌జోన్: ఉపాధ్యాయ, ఉద్యోగులకు పెన్షన్ భిక్ష కాదు... హక్కు అని టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్ సంఘాల నాయకులు వి.సంగయ్య, శ్రీనివాస్‌రావు, పద్మారావు, రాంకిషన్, యాదగిరి, రమేష్, నసీర్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 1న కలెక్టరేట్ల ఎదుట నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ ఆ రోజు రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయకపోతే 2019 ఎన్నికల్లో ప్రభావవర్గంగా పనిచేస్తామని హెచ్చరించారు. సెప్టెంబర్ 1న సామూహికంగా సెలవు పెట్టి కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మెదక్, హవేళిఘనాపూర్, పాపన్నపేట, కొల్చారం, చిన్నశంకరంపేట, రేగోడ్ మండలాల బాధ్యులు ప్రవీన్, ఎల్.కిషన్, గోపాల్, కొమ్మశ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, బాగన్న, శేషాద్రి, అజయ్, గణేష్, శేఖర్, పోచయ్య, భీమ్లా తదితరులు పాల్గొన్నారు.


టేక్మాల్‌లో కలిసిన 1979-80 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

టేక్మాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

టేక్మాల్(మెదక్): ఆప్యాయంగా పలకరింపులు... ఆలింగనాలు... కడుపిబ్బ నవ్వించే చిన్న నాటి కృత్యాలు... చిన్నతనంలో చదివిన దేవాలయంలో ఏకమయ్యారు. టేక్మాల్ ఉన్నత పాఠశాలలో 1979–80 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలిశారు. అప్పటి గుర్తులను నెమరువేసుకున్నారు. మనసారా నవ్వుకున్నారు. ఒకరికొకరి బాగోగులు తెలుసుకుంటూ సహపంక్తి భోజనాలు చేశారు. రోజంతా సంతోషంగా గడిపారు. చదువుకున్న పాఠశాలకు తమవంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో ట్రీగాడ్స్, కుర్చీలు తదితర ఫర్నిచర్, కొంత నగదు అందించారు. గుర్తింపుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఉపాధ్యాయులను సన్మానించారు. దుర్గయ్య, మాధవాచారి, రుద్రప్ప, అడివప్ప, దేవేందర్, వినోద, గౌరమ్మ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా శివపార్వతుల కల్యాణం

- ధనూర కాశీవిశ్వేశ్వరాలయంలో పూజలు


కాశీవిశ్వేశ్వరుడు

టేక్మాల్(మెదక్): శ్రావణమాసంలో భాగంగా మండలంలోని ధనూర కాశీవిశ్వేరాయంలో ఆదివారం శివపార్వతుల కల్యాణాన్ని కున్నులపండువగా నిర్వహించారు. సర్పంచ్ వసంత యాదగిరి, భక్తులు స్వామివారికి అభిషే కం, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయ పూజారి ఆంజనేయ స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశా రు. మూడు రోజులుగా అఖండ నామస్మరణ భజన కార్యక్ర మం నిర్వహిస్తున్నారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు దా తల సహకారంతో మహా అన్న దానం ఏర్పాటు చేశారు.

ఎరుకల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి


మాట్లాడుతున్న వనం రమేశ్

దుబ్బాక: ఆర్థిక, రాజకీయ, సామాజికంగా వెనుకబడి ఉన్న ఎరుకల (ఎస్టీ) ఆర్థికాభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఎరుకల సంఘం రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వనం రమేశ్ అన్నారు. మండల ఎరుకల సంఘం కార్యకర్తల సమావేశం ఆదివారం దుబ్బాకలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 80 శాతం సబ్సిడీపై తెల్లపందులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగానే పందుల రక్షణ కోసం పందుల షెడ్‌ను ఈజీఎస్ పథకం నిర్మిస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికో తెల్లపందుల సహకార సొసైటీల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎరుకల ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు నిమ్మ శ్రీనివాస్, సంఘం నాయకులు నిమ్మ నర్సింలు, వనం అశోక్, కుర్ర కనకరాజు, వనం రాజయ్య, నిమ్మ యాదగిరి, లచ్చపేట శ్రీనివాస్, వనం కనకయ్య, తిమ్మాపూర్ ముత్తయ్య, మహిళా సంఘం నాయకురాలు వనం నీరజ, బండి యాదమ్మ, వనం పోచవ్వ, కుర్ర సత్తవ్వ, కనకవ్వ, వెంకటవ్వ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న సర్కార్

పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను


నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

సిద్దిపేటఅర్బన్: రాష్ట్రం ప్రభుత్వం విద్యావ్యవస్థ నిర్లక్ష్యం చేస్తోందని ప్రాగ్రెసివ్ డెమాక్రటిక్ స్టూడెంట్ యూనియన్ (పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీను ఆరోపించారు. ఇందుకోసం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద వారు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ.. హాస్టళ్లను ఎత్తివేసే ఆలోచనను మాని విద్యారంగాన్ని ప్రక్షాళన చేయాలన్నారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అంతకుముందు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎస్‌వి.శ్రీకాంత్, విద్యార్థి నాయకులు అశోక్, పవన్, హరీశ్, మధు, కిరణ్, కిశోర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి

సిద్దిపేటఅర్బన్: ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు స్వామినాథన్ కమిటీ అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు రావడం సంతోషకరమని తెలంగాణ రైతు రక్షణ సమితి జల్లా అధ్యక్షుడు మారెడ్డి రాంలింగారెడ్డి అన్నారు. రైతు బజార్‌లో రైతులతో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులతో ప్రత్యక్ష సంబంధాలను కలిగి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించే రైతు బిడ్డ తెలంగాణకు సీఎం కావడం ఇక్కడి రైతుల అదృష్టంగా చెప్పారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి రైతును రాజును చేయలన్న సీఎం కల త్వరలో నెరవేరాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, సహాయ కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేశం, ప్రచార కార్యదర్శి లస్మయ్య, మండల అధ్యక్షుడు గూడ రాజిరెడ్డి పాల్గొన్నారు.

గిరిజన తండాలను పంచాయతీలుగా గుర్తించాలి

అక్కన్నపేట(హుస్నాబాద్): గిరిజన తండాలను అధికారంలో రాగానే గ్రామ పంచాయతీలుగా గుర్తిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని లంబాడ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుగులోతు రాజునాయక్ ఆరోపించారు. ఇక్కడ ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా గిరిజనులను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని, ఎన్నికల సమయంలో మాత్రం గిరిజన తండాలు గుర్తుకొస్తాయని మండిపడ్డారు. ఇప్పుటికైనా తెలంగాణ ప్రభుత్వం గిరిజన తండాలను తక్షణమే గ్రామ పంచాయతీలు గుర్తించాలని, లేకుంటే అందరిరీ ఏకతాటిపై తీసుకొచ్చి సర్కార్‌పై సమరశంఖం మోగిస్తామని హెచ్చరించారు.

'పోస్ట్‌బాక్స్'కు మూత

- సమ్మె బాటలో తపాలా ఉద్యోగులు
- తెరుచుకోని పోస్టాఫీసులు..
- ఇబ్బందులు పడుతున్న జనం
- కేంద్రం దిగిరాకుంటే ఉద్యమం ఉధృతం
- పట్టువదలని గ్రామీణ డాక్ సేవక్స్


సమ్మె చేస్తున్న జీడీఎస్ తపాలా ఉద్యోగులు

మిరుదొడ్డి(దుబ్బాక): గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న తపాలా ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో పోస్టాఫీసులు తెరుచుకోవడం లేదు. దేశవ్యాప్తంగా తపాలా శాఖలో పనిచేసే జీడీఎస్ (గ్రామీణ డాక్ సేవక్స్)లకు పనికి తగిన వేతనం, సమయపాలన, సర్వెంట్ హోదాతోపాటు ఏడో ఆర్థిక వేతన సంఘం సిపారసులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు. తపాలా ఉద్యోగుల ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో అయ్యే ఉత్తరాల బట్వాడా ఆగిపోయింది. వీటిలో ప్రధానంగా టెలిఫోన్ బిల్లులు, పార్సిళ్లు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు బల్క్ ఉత్తరాలు, నిరుద్యోగులకు కాల్‌లెటర్లు, ఉద్యోగ నియామకాల సమాచారం, ఉద్యోగులకు రాత పరీక్షలకు సంబంధించిన ఉత్తరాలు, ప్రత్యుత్తరాలు ఆగిపోయాయి. సమ్మె కారణంగా బట్వాడా పూర్తిగా ఆగిపోవడంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. దీంతోపాటు, పోస్టాఫీసుల్లో జరిగే ఆర్డీ (రికరింగ్ డిపాజిట్), ఎస్‌బీ (సేవింగ్ బ్యాంక్), గ్రామీణ తపాలా జీవిత బీమా, సుకన్య సమృద్ధి అకౌంట్, రెవెన్యూ, పోస్టల్ స్టాంపుల వంటి లావాదేవీలే పూర్తిగా స్థంభించిపోయాయి. సర్వెంట్ హోదాతోపాటు, ఏడో వేతన సంఘం సిపారసులను జీడీఎస్ సిబ్బందికి వర్తింప జేయాలనే డిమాంగ్‌తో ఉమ్మడి జిల్లాలోని సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి పోస్టల్ డివిజన్‌లో పనిచేస్తున్న జీడీఎస్ బీపీఎంలు (గ్రామీణ డాక్ సేవక్ బ్రాంచిపోస్టు మాస్టర్లు) జీడీఎస్ డీఏ (గ్రామీణ డాక్ సేవక్ డెలివరీ ఏజెంటు), జీడీఎస్ ఎంసీ (గ్రామీణ డాక్ సేవక్ మెయిల్ క్యారియర్)లు పూర్తిగా నిధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొంటున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నారు. తపాలా ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలావరకు ఆసరా పింఛన్లు పోస్టాఫీసుల ద్వారానే చెల్లిస్తుండగా.. సమ్మెతో ఆయా పోస్టాఫీసులు తెరుచుకోవడం లేదు. దీంతో ఆసరా పింఛన్‌దారులైన వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా మరి కొన్ని గ్రామీణ తపాలా కార్యాలయాల్లో ఉపాధి హామీ కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉండగా.. సమ్మె ప్రభావం పడుతోందని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మెబాట పట్టిన జీడీఎస్‌ల సమస్య పరిస్కారం కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉండడంతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసే దిశలో తపాలా ఉద్యోగులు పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది.

బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విక్రమ్‌గౌడ్

గజ్వేల్‌రూరల్: బీసీల సంక్షేమాన్ని రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్ ఆరోపించారు. గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ అతిథిగృహంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీసీలకు చట్టసభలో రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమం చేపట్టగా.. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ.. ప్రధాని వద్దకు తీసుకువెళ్లలేదన్నారు. విద్యార్థులకు బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. బీసీ గురుకులాను 270కి పెంచాలని కోరారు. సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు రజనీకాంత్, రాపోలు రమేష్, సురేష్, నరేష్‌గౌడ్, సుధాకర్, సాయి, సంజయ్, భాను, నరేష్ ఉన్నారు.

కొనసాగుతున్న వేములఘాట్ దీక్షలు



దీక్షల్లో కూర్చున్న వేములఘాట్ గ్రామస్తులు

తొగుట(దుబ్బాక): కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి గ్రామాలను ముంపు బారి నుంచి కాపాడాలని వేములఘాట్ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు నేటికి 442 రోజుకు చేరాయి. ఆదివారం నాటి దీక్షలో టి.తిరుపతి, గాండ్ల శ్రీకాంత్, పి.వెంకటేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. 14 గ్రామాలు ముంపుకు గురైతే ప్రజలు ఎక్కడ బతకాలని వారు ప్రశ్నించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన 1.5 టీఎంసీ సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మించి, కాల్వల ద్వారా సాగు నీరు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వర్గీకరణపై కాలయాపన తగదు


సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

చిన్నకోడూరు(సిద్దిపేట): ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ సేరుతో కాలయాపన చేయడం తగదని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు సుంచు రమేశ్ ఆరోపించారు. చిన్నకోడూరులో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉషామేహ్రా కమీషన్ ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేపట్టవచ్చన్నారు. మాదిగల ధర్మయుద్ధ సభలో బీజేపీ సీనియర్ నేత వెంకయ్యానాయుడు వర్గీకరణ అంశం దేశవ్యాప్త సమస్య కాదని చెప్పారని, వర్గీకరణ చేసుకునే అధికారాన్ని రాష్ట్రాలకు కల్పించేలా 341 ఆర్టికల్‌ను సవరణ చేయాలన్నారు. వర్గీకరణ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. సమావేశంలో నాయకులు మంకాలి ఎల్లయ్య, లక్ష్మినర్సయ్య, చంద్రం, రాజు ఉన్నారు.

లోహిత్‌సాయి ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

ఏడు కిలోల కణితి తొలగింపు

సిద్దిపేట పట్టణంలోని లోహిత్‌సాయి ఆస్పత్రిలో అరుదైన వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ఓ మహిళ కడుపులోంచి 7 కిలోల కణతిని శస్త్రచికిత్స ద్వారా తొలగించారు. తొగుట మండలం జప్తిలింగారెడ్డిపల్లికి చెందిన ఓ మహిళకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు కడుపులో కణతి ఉన్నట్లు గుర్తించారు. సదరు మహిళకు ఆదివారం ఆపరేషన్ చేసి 7 కిలోల కణతిని తీశారు. ఆపరేషన్ చేసిన వైద్యుడు డాక్టర్ ఏ.భాస్కర్ మాట్లాడుతూ.. కొన్ని సందర్భాల్లో మహిళల కడుపుల్లో కణతులు ఏర్పడుతుంటాయని, దీన్ని మెడికల్ టర్మినాలజీలో ఇడియోపథిక్ అంటారన్నారు. – సిద్దిపేటఅర్బన్

ఉద్యోగాల భర్తీ ప్రక్రియ సక్రమంగా చేపట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఉమేష్‌యాదవ్

సిద్దిపేటఅర్బన్: సీఎం కేసీఆర్ ప్రకటించిన లక్షలాది ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు న్యాయపరమైన చిక్కులు లేకుండా చూసుకుని నోటిఫికేషన్లు జారీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్‌యాదవ్ అన్నారు. స్థానిక కార్యాయంలో సంఘం ముఖ్య నాయకుల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగాల భర్తీపై ఉన్నతస్థాయిలో సమగ్రంగా చర్చించి చిక్కులు రాకుండా నోటిఫికేషన్లు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం సిద్దిపేట, కొండపాక మండలాల అధ్యక్షుడు కొమ్ము రాజు, స్వామి యాదవ్, నాయకులు కుమార్, రాజశేఖర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

12
మన సంగారెడ్డి
సాక్షి సంగారెడ్డి
సోమవారం I ఆగస్టు I 21 I 2017



వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి) 11.15, 2.15, 6.15, 9.15
గౌతమ్‌నంద:
నటరాజ్ 70.ఎం.ఎం 11.00,2.00,6.00,9.00
లై: సితార
జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం. (సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15
నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి

న్యూస్ బాక్స్

పంచాయతీలుగా చేసిన ఘనత బీజేపీదే



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత బీజేపీదే నని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య అన్నారు.మండల పరిధిలోని సీతారాం కుంటలో ఆదివారం గిరిజన మోర్చా అధ్యక్షుడు రాత్లా నెహ్రూ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎల్లయ్య మాట్లాడుతూ గతంలో తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత మాజీ ప్రధాని వాజ్‌పేయి దేనన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎటువంటి నిబంధనలు లేకుండా బేషరత్‌గా ప్రతి తండాని గ్రామ పంచాయతీగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు శివాజీ, నాయకులు శ్రీనివాస్, సికిందర్, నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు అభినందనలు

సంగారెడ్డి అర్బన్:వ్యవసాయంలో లీడర్‌షిప్, స్వామినాథన్ పురస్కారం అందుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎ.నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. రైతు బాంధవుడిగా, ఉద్యమ సారధిగా, కష్టసుఖాలను తెలుసుకున్న సీఎం కేసీఆర్‌కు అవార్డు దక్కడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి వినూత్న పథకాలు చేపడుతున్నామన్నారు. 24 గంటల ఉచిత కరెంట్ , రుణమాఫీ, ఎకరాకు రూ.4 వేలు చొప్పున రెండు సీజన్‌లకు ఇవ్వడానికి రైతుకు చెప్పకోదగ్గ విషయమన్నారు. మిషన్ కాకతీయకు చెరువులు, కుంటలతో జల కళ వస్తుందన్నారు. దీంతో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండన్నారు.



భక్తిశ్రద్ధలతో సువాసిని పూజ

శ్రావణ మాసం చివరి ఆదివారం సందర్భంగా పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వర మందిరంలో మహిళలు భక్తిశ్రద్ధలతో గీతాపారాయణం, సామూహిక సువాసిని పూజ నిర్వహించారు. -సదాశివపేట(సంగారెడ్డి)

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ తదితరులు



ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న సభ్యులు

సంగారెడ్డి రూరల్:ఫొటోగ్రఫీ వృత్తి సృజనాత్మకతతో కూడినది అని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం కంది మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి చౌరాస్తాలో జనప్రియ హోటల్‌లో ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ గాయని మాంగ్లీ తన ఆట, పాటలతో అలరించారు. అనంతరం ఎస్పీని సన్మానించారు. కార్యక్రమంలో ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు జగన్, సభ్యులు గోపాల్, శ్రీనివాస్, సురేందర్‌గౌడ్, కాశిరాం, వంశీ , రవి తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లకు సన్మానం

సంగారెడ్డి జోన్ : ఫొటోగ్రాఫర్ల వృత్తి చాలా సవాళ్లతో ముడిపడి ఉంటుందని రాష్ట్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. ఆదివారం కూన గంగమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని పత్రికల ఫొటోగ్రాఫర్లకు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్మానించారు. పదేళ్ల క్రితం వచ్చిన ఆధునిక, సాంకేతిక విప్లవం కారణంగా ఫొటో అనేది నేడు ఎంతో కీలకంగా మారిందన్నారు. ప్రతి రోజు తన పరిజ్ఞానంతో ప్రపంచంలోని ఏ మూలనైనా జరిగే అభివృద్ధి సమస్యలను ప్రపంచానికి తెలియజేసేందుకు నిత్యం శ్రమించే ఫొటోగ్రాఫర్ల కోసం ఒక రోజును కేటాయించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మీడియా ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు ఆరీఫ్, సంతోష్, సతీష్, గిరి, సత్యనారాయణలను సత్కరించారు. కూన దుర్గయ్య, సత్యనారాయణ, సీహెచ్ నాగరాజు. పూల్‌సింగ్ నాయక్, వెంకట్ పాల్గొన్నారు.

రాజీవ్ చూపిన బాటలో నడవాలి

హత్నూర(సంగారెడ్డి):కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నాయని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మెదక్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇబ్రహిం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వసతి గృహంలోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, నాయకులు కొన్యాల వెంకటేశం, ఇబ్రహిం, కృష్ణ, నర్సింలు, నాయకులు పాల్గొన్నారు.




హత్నూర: రాజీవ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, సంగారెడ్డిలో..

సంగారెడ్డి టౌన్:రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జార్జ్ మ్యాథ్యూస్ పిలుపునిచ్చారు. స్థానిక రాజీవ్‌పార్కులోని రాజీవ్ గాంధీ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. పలువురు పాల్గొన్నారు.

Zone Guide

నేడు 'డయల్ యువర్ మున్సిపల్ కమిషనర్'

సంగారెడ్డి టౌన్ :పట్టణంలోని సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చేందుకు సోమవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ మున్సిపల్ కమిషన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీరు, రోడ్లు తదితర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చేందుకు 8008321666 ఫోన్ చేసి ప్రజలు ఫిర్యాదులు చేయవచ్చు.

రిటైర్డ్ ఉద్యోగులకు అండగా ఉంటాం

సదాశివపేట:(సంగారెడ్డి): ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఆర్యవైశ్య సంఘం అండగా ఉంటుందని సంఘం పట్టణ గౌరవ అధ్యక్షుడు కోడూరి అంజయ్య పేర్కొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వర మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన 37 మందిని ఘనంగా సన్మానించి అభినందించారు, ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సహాయసహకారాలతో కన్యకా పరమేశ్వర మందిరం ఆవరణలో కల్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఆర్థికంగా స్థోమత లేని ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు సంఘం తరఫున కృషి చేస్తామని తెలి పారు, మాశెట్టి రాచయ్య, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు మాశెట్టి ప్రకాశం, కార్యదర్శి పురం సుధాకర్, వాసవీ కన్యకపరమేశ్వర ఆలయం అధ్యక్షుడు అనుముల సాయిరాజ్, కార్యదర్శి మల్లికార్జున శంకర్, కోశాధికారి పారిషం భిక్షపతి, వాసవీ క్లబ్ పట్టణ అధ్యక్షుడు కంది కృష్ణ, ఉపాధ్యక్షుడు చిలపల్లి వెంకన్న, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు దిడ్డిగె నాగేష్‌లున్నారు.

ఇంటర్వ్యూ

అంశం: విద్యుత్ సమస్యలు



ప్రకాష్
విద్యుత్ ఏఈ

ప్రశ్న:మండలంలో మొత్తం ఎన్ని విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి?
జవాబు: మొ 11,022 కనెక్షన్లు ఉన్నాయి
ప్రశ్న:గ్రామాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలొస్తున్నాయి?
జవాబు: అలాంటిది ఏమిలేదు, డీఎన్‌ఆర్ పథకం వస్తుంది.దీని ద్వారా ప్రతిపాదనలు పంపి సరిచేస్తాం.
ప్రశ్న:మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు వంగి ఉన్నాయి?వాటికీ మరమ్మతులు ఎప్పటివరకు పూర్తి చేస్తారు?
జవాబు: ఇప్పటికే కొన్ని గ్రామాల్లో మరమ్మతులు పూర్తి చేశాం.మరికొన్ని గ్రామాల్లో త్వరలో పూర్తి చేస్తాం.
ప్రశ్న:రైతులకు ఎన్ని గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు?
జవాబు:నెలకు రూ.30 చార్జీతో రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నా. రైతులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
ప్రశ్న:కొత్తగా విద్యుత్ కనెక్షన్ కావాలని వచ్చిన వారికీ ఎన్ని ఇస్తున్నారు?
జవాబు:నూతనంగా విద్యుత్ కనెక్షన్ కావాలని వచ్చిన వారికీ వారం రోజుల్లోనే ఇస్తున్నం.అవసరమైన వారు డీడీలు చెల్లించాలి
ప్రశ్న:మండలంలోని అన్ని గ్రామాలకు అవసరమైన సిబ్బంది ఉన్నారా?
జవాబు:మండలంలోని అన్ని గ్రామాలకు అవసరమైన సిబ్బందిసరిపడ లేకపోవడంతో చాలా ఇబ్బందిగా వుంది.

-సదాశివపేట రూరల్(సంగారెడ్డి)

సాక్షి
సంగారెడ్డి | సోమవారం | ఆగస్టు | 21 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Intelligence Bureau ACIO Grade-II/Executive exam success tips
→ Admissions: TS ICET - 2017 Spot Admissions from 22nd August
→ Download SBI: Probationary Officers Interview Call Letter

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్ బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాఫ్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) ఆంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ఠ పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సహానోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కులుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింఫోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ఫ్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థ్రోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిపెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మేటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిన్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాపేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనెసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

IBPS RRB Special Reasoning

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 15 and 35 days concept time 50 75 60 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75
and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,

21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?


22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

The relation between 1©5 and P8Z is as follows:
(3^{rd} from left) 1 © 5 :
+2 +3
(3^{rd} from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6^{th} from left) G 9 A :
–2 –3
(6^{th} from right) £ L ?
+2 +3

లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి



నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



నేడు గ్రీవెన్స్

సంగారెడ్డి జోన్: జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అందిస్తున్న సేవల్లో లోపం, ఆలస్యం తదితర అంశాలపై సోమవారం నిర్వహించే ప్రజా విజ్ఞప్తుల దినంలో నేరుగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. ఉదయం 10–30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్‌తో పాటు జేసీ, డీఆర్‌ఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొని ఆర్జీదారుల నుంచి వినతులుస్వీకరిస్తారు.

డయల్ యువర్ ఎస్పీ నేడు

సంగారెడ్డి క్రైం: జిల్లాలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం, అనంతరం రెండు గంటల వరకు ప్రజా విజ్ఞప్తుల దినాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డయల్ యువర్ ఎస్పీ కోసం 9440901824 నెంబర్‌కు నేరుగా ఫిర్యాదు చేసి ఎస్పీ ద్వారా మాట్లాడి సమస్యను తెలియజేయవచ్చన్నారు.

అవగాహన కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బీసీ సంక్షేమాధికారి ఆశన్న

సంగారెడ్డి టౌన్: బీసీ స్టడీ సర్కిల్ ద్వారా అందిస్తున్న కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి ఆశన్న అన్నారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని బీసీ బాలుర కళాశాల వసతిగృహంలో బీసీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గదర్శకత్వం చేశారు. ఈ సందర్భంగా ఆశన్న మాట్లాడుతూ బీసీ స్టడీసర్కిల్ ద్వారా ఆదివారం పట్టణంలోని బీసీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల వసతిగృహాల్లో వేరు వేరుగా తెలంగాణ చరిత్ర తదితర అంశాలపై విషయ నిష్ణాతులచే కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ చరిత్రను తెలుసుకోవడమే కాకుండా భవిష్యత్‌లో హాజరయ్యే పోటీ పరీక్షలకు ఉపయోగకారిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు, వసతిగృహ అధికారులు గౌస్, వెంకట్‌లక్ష్మి , కవిత, స్టడీసర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జైలులో వయోజన విద్యా పరీక్షలు



జిల్లా జైలులో పరీక్షలు రాస్తున్న ఖైదీలు

సంగారెడ్డి రూరల్: కంది మండల పరిధిలోని జిల్లా జైల్‌లో ఆదివారం వయోజన విద్యా పరీక్షలు నిర్వహించారు. జిల్లా జైలులో శిక్షణ అనుభవిస్తున్న, రిమాండ్ ఖైదీలకు సాక్షరభారత్ ఆధ్వర్యంలో అక్షరజ్ఞానం కల్పిస్తున్నారు. వివిధ తరగతులకు చెందిన 60 మంది ఖైదీలు పరీక్షలు రాశారు. వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి ఉషామార్త జిల్లా జైలును సందర్శించి పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణను కోఆర్డినేటర్ నాగయ్య జరిపించగా జైలర్ కాళిదాసు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. జైలులో ఖైదీలందరికీ నిర్బంధ ఉచిత విద్యను అందిస్తున్నట్లు, ఇప్పటి వరకు మొత్తం ఏడు వేలమంది నిరక్షరాస్యులైన ఖైదీలను విద్యాదానం కార్యక్రమం కింద అక్షరాస్యులుగా చేసినట్లు జైలర్ కాళిదాసు తెలిపారు. డిప్యూటీ జైలర్లు ప్రభాకర్, చంద్రశేఖర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హోరెత్తిన వాన..

కొద్ది రోజులుగా ముఖం చాటేసిన వర్షాలతో నిరాశలో మునిగిన రైతులకు రెండు మూడు రోజులుగా కురుస్తున్న జల్లులు ఆశలు రేకెత్తిస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా పలు మండలాల్లో శని, ఆదివారాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. వాడిపోయే దశలో ఉన్న పంటలకు ప్రస్తుత వర్షాలతో జీవం పోసినట్టయ్యింది. కంగ్టి మండలం రాంతీర్థ్ వాగులో వంతెన నిర్మాణం వద్ద బైపాస్ కొట్టుకుపోవడంతో నారాయణఖేడ్ నుంచి కంగ్టికి వచ్చే బస్సులు నిలిచిపోయాయి. కంగ్టి మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంల్లో భారీగా నీరు చేరింది. కల్హేర్ మండలంలోని మాసాన్‌పల్లి వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగు వద్ద ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోగా ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు.

-సాక్షి, నెట్‌వర్క్



కల్హేర్: మాసాన్‌పల్లి వాగు వద్ద వరద నీటి ప్రవాహంతో తెగిపోయిన రోడ్డు



న్యాల్‌కల్: వర్షపు జల్లుల కారణంగా పంట పొలంలో నిలిచిన నీరు



మునిపల్లి: మండల కేంద్రంలో కురుస్తున్న వర్షం



రాయికోడ్‌లో కురుస్తున్న వర్షం



రాయికోడ్: వాగులో ప్రవహిస్తున్న వరదనీరు



కంగ్టి: దామర్‌గిద్ద కాకివాగు ప్రాజెక్టు అలుగుపై నుంచి ప్రవహిస్తున్న నీరు

నల్లవాగులోకి భారీగా వరదనీరు

సిర్గాపూర్(నారాయణఖేడ్): జిల్లాలోనే రెండో మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు అయిన సిర్గాపూర్ మండలంలోని నల్లవాగుకు జలకళ ఉట్టిపడుతోంది. శనివారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కంగ్టి మండలంలోని తడ్కల్, నాగన్ పల్లి ,సిర్గాపూర్ మండలంలోని బొక్కస్‌గామ, గర్డెగామ, ముబారక్‌పూర్ తదితర గ్రామాల నుంచి వరద నీరు ఉధృతంగా చేరుతోంది. ఉదయం 8గంటలకు 1490అడుగులు ఉన్న నీరు సాయంత్రానికి వరద ధాటికి 1491 అడుగుల మేర చేరింది. శని,ఆదివారాలు కురిసిన వర్షాలు రైతుల్లో నూతనోత్తేజాన్ని నింపుతున్నాయి. ఆయకట్టు ప్రాంతమే కాక చుట్టు గ్రామాల్లో రైతులు జోరుగా వరి సాగు చేస్తున్నారు.ఆదివారం ఉదయం 9గంటల ప్రాంతంలో 1900 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. అది కాస్త ప్రాజెక్టు ఎగువ భాగంనుంచి వచ్చే వరద ప్రభావం సాయంత్రానికి తగ్గటంతో అదికాస్త 1490 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో గా ఉందని మరోసారి భారీ వర్షం పడితే ప్రాజెక్టు అలుగు పారుతుందని డీఈఈ జలంధర్ తెలిపారు.



నీటితో కళకళలాడుతున్న నల్లవాగు

సందర్శకుల తాకిడి..

నల్లవాగు ప్రాజెక్టులోకి నీరు చేరడంతో ఖేడ్, కంగ్టి, కల్హేర్, సిర్గాపూర్ మండలాలే కాక పిట్లం, తిమ్మానగర్ తదితర ప్రాంతాల నుంచి నీటిని చూడటానికి సందర్శకులు తరలి వస్తున్నారు. టీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు కృష్ణాగౌడ్, టీఆర్‌ఎస్ కల్హేర్ మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి, నాయకులు నీటి మట్టాన్ని పరిశీలించారు.



కోహీర్ మండల పరిధిలోని కవేలిలో ట్యాంక్ నిండి ఓవర్‌ఫ్లో ద్వారా నీరు పెద్ద మొత్తంలో వృథాగా పోతోంది. తాగునీరు కాలువలా పారుతున్నా పట్టించుకొనే నాధుడే కరువయ్యాడు. తరుచుగా నీరు వృథా పోతోంది. అధికారులు చర్యలు తీసుకోవాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9948499244

బస్సు షెల్టర్లు లేక ఇబ్బందులు

న్యాల్‌కల్(జహీరాబాద్): బస్‌స్టాప్‌ల వద్ద బస్సు షెల్టర్లు లేక ఉన్న కొన్ని షెల్టర్లు అసంపూర్తిగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షాలకు తడుస్తూ ఇబ్బందులు పడవలసి వస్తుందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. మండలంలోని ముంగి, మిర్జాపూర్(ఎన్), మిర్జాపూర్(బి), మల్గి, మామిడ్గి, హుస్సెళ్లి, రుక్మాపూర్, ఇబ్రహింపూర్ గ్రామాల ప్రధాన కూడళ్లతోపాటు టేకూర్, డప్పూర్, చాల్కి, హుస్సేన్‌నగర్, తదితర బస్ స్టాప్‌ల వద్ద కూడ బస్‌షెల్టర్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సు షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు చెట్లను, హోటళ్లను ఆశ్రయిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో హోటళ్ల యజమానుల నుంచి కూడా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఉందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. చాల్కి చౌరస్తా వద్ద బస్‌షెల్టర్ అసంపూర్తిగా ఉండగా గంగ్వార్ వద్ద నిర్మించిన బస్‌షెల్టర్ నిరూపయోగంగా ఉంది. అత్నూర్ వద్ద ఉన్న షెల్టర్ శిథిలావస్థకు చేరుకుంది. షెల్టర్‌కు కొద్ది పాటి మరమ్మతులు చేస్తే సరిపోతుందని, శిథిలావస్థకు చేరుకున్న బస్సు షెల్టరుకు మరమ్మతులు చేయించాలని తాము పలుమార్లు విన్నవించినప్పటికీ అధికారుల నుంచి ఏలాంటి స్పందన రాలేదని ఆ గ్రామస్తులు తెలిపారు. చాల్కి చౌరస్తా వద్ద



బస్సు షెల్టరు లేని ముంగి చౌరస్తా

నిర్మించిన బస్‌షెల్టర్ స్థల వివాదం కారణంగా 16 ఏండ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయింది. చౌరస్తా వద్ద బసు షెల్టర్ నిర్మించేందుకు ప్రభుత్వం అప్పట్లో నిధులు మంజూరు చేసినప్పటికీ స్థలం లేకపోవడంతో రాఘవాపూర్ గ్రామానికి చెందిన సంగయ్య అనే వ్యక్తి కొంత స్థలాన్ని ఇచ్చాడు. దీంతో అధికారులు అప్పట్లో బస్‌షెల్టర్ నిర్మాణం పనులను ప్రారంభించారు. తాను ఇచ్చిన స్థలం కంటే ఎక్కువ స్థలాన్ని బస్‌షెల్టర్ నిర్మాణానికి తీసుకున్నారని సంగయ్య అప్పట్లో ఆరోపించారు. అయినా అధికారులు వినకపోవడంతో బాధితుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. తీర్పు సంగయ్యకు అనుకూలంగా వచ్చింది. పిల్లర్ల స్థాయి వరకు వచ్చిన బస్ షెల్టర్ నిర్మాణం పనులు ఆగి పోయాయి. ఫలితంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. చాల్కి ప్రధాన చౌరస్తా కావడంతో సుమారు పది గ్రామాల ప్రజలు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఇక్కడకు వస్తుంటారు. నిల్చొవడానికి స్థలం లేక వానల్లో తడుస్తూ అవస్థలు పడవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంగ్వార్ చౌరస్తా వద్ద నిర్మించిన బస్‌షెల్టర్ ప్రయాణికులకు ఉపయోగం లేకుండా మారింది. అనువైన స్థలంలో బస్‌షెల్టర్‌ను నిర్మించక పోవడంతో అది ప్రయాణికులకు ఉపయోగ పడక మందు బాబులకు దేశదిమ్మరుకు అడ్డగా మారింది. అత్నూర్ వద్ద గల బస్‌షెల్టర్ శిథిలావస్థలకు చేరుకుంది. దానికి మరమత్తులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని ప్రధాన చౌరస్తాల వద్ద బస్‌షెల్టర్లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని బస్‌స్టాప్‌లు, ప్రధాన చౌరస్తాల వద్ద బస్‌షెల్టర్లను నిర్మించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన వాటి నిర్మాణం పనులను పూర్తి చేసి వినియోగంలో తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మరమ్మతులు చేయించాలి..



గ్రామంలోని చౌరస్తా వద్ద చాలా రోజుల కింద కట్టిన బస్ షెల్టర్ పాడైపోయింది. పెచ్చులూడిపోయి మీద పడుతున్నాయ్. ఇప్పుడు వానలు పడుతుండడంతో అక్కడ కూర్చునేందుకు బయమేస్తుంది. దానిని మంచిగా చేయించాలి.

– గౌసొద్దీన్, అత్నూర్

బస్సు షెల్టర్ నిర్మించాలి..



ముంగి చౌరస్తా వద్ద బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. ముంగి ప్రధాన చౌరస్తా కావడంతో చాలా గ్రామాలకు చెందిన ప్రజలు ఇక్కడ నుంచి ఆయా ప్రాంతాలకు వెళ్తాంటారు. బస్సు షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్నాం.

– రాము, ముంగి

న్యూస్ బాక్స్

అంబేడ్కర్ జెండా ఆవిష్కరణ

కోహీర్(జహీరాబాద్): మండలంలోని బడంపేట గ్రామంలో ఆదివారం ఉదయం దళితులు అంబేడ్కర్ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలోని అప్రోచ్ రోడ్డు పక్కన కమ్యూనిటీ హాల్ స్థల సేకరణలో భాగంగా ఈ మేరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో ఉన్న పాత కమ్యూనిటీ హాల్ అవసరాలకు ఇబ్బందిగా ఉండడంతో కొత్త కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థానికులు ఏర్పాట్లు చేసుకొంటున్నారు. అయితే పలువురు అభ్యంతరం తెలపడంతో పోలీసులు నిర్మాణం పనులను నిలిపివేశారు.

ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

4న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

జహీరాబాద్ టౌన్: ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఇచ్చిన హామీ ప్రకారం ముస్లిం మైనార్టీలకు 12 రిజర్వేషన్లు కల్పించాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బాస్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సీఎం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తామని, అసెంబ్లీలో తిర్మానం చేసి చేతులు దులుపుకున్నరని, కేంద్రంపై వత్తిడి తీసుకొచ్చి పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయించేంత వరకు సీఎం పోరాటం చేయాలన్నారు. 12 శాతం రిజర్వేషన్ల సాధన కోసం సెప్టెంబర్ 4న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలను నిర్వహిస్తామన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. సమావేశంలో జహీరాబాద్ నాయకులు ముజాయత్ మోయెుద్దీన్, హర్షిత్, ఖాజమియా, సలీమొద్దీన్, ఇమ్రాన్, అహ్మద్, ఫహీయ్ పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల సందడి

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని ముంగి, రేజింతల్, రాఘవాపూర్–హుమ్నాపూర్ గ్రామ శివారులో గల ఆదిలక్ష్మి ఆశ్రమం, శ్రీసిద్ధివినాయక ఆలయం, పంచవటి క్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది. గంగావిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పంచవటి క్షేత్రం సమీపంలో గల మంజీర నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు క్షేత్రంలో వెలసిన శ్రీశారదాదేవి, సాయిబాబా, సూర్యభగవాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమంలో ఆశ్రమ పీఠాదిపతి దేవగిరి మహారాజ్ భక్తులకు ప్రచవనాలు ఇచ్చారు. భక్తులకు ఇబ్బందలు కలగకుండా నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రాజీవ్‌కు ఘన నివాళి

జహీరాబాద్ టౌన్: స్వర్గీయ రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సుభాష్‌గంజ్‌లో గల పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు అధ్యక్షత జరిగిన వేడుకల్లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ చేశారు. ఈ సందర్భంగా కండెం నర్సింలు మాట్లాడుతూ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. గ్రామాలు అభివృద్ధికి పంచాయతీలకు నేరుగా నిధులు అందాలని ఈ మేరకు చర్యలు తీసుకున్నారన్నారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి పేదల అభ్యున్నతి పాటు పడ్డారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, కౌన్సిలర్లు రాజశేఖర్, జహంగీర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ చంద్రశేఖర్, నర్సింహ్మారెడ్డి, మాజీద్, ఇస్మాయిలప్ప, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అంత్యక్రియలో పాల్గొన్న ప్రముఖులు

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): టీఆర్ఎస్ జహీరాబాద్ నియోజవర్గ ఇన్‌చార్జీ మాణిక్‌రావు తమ్ముడు, ఆర్టీసీ డ్రైవర్ కొనింటి దశరత్(50) ఉగ్గెలి సమీపంలో రోడ్డు ప్రమాదంలో శనివారం రాత్రి మృతి చెందాడు. ఆదివారం ఝరాసంగంలో నిర్వహించిన అంత్యక్రియలో ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి,ఎం.శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమకాంత్‌పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, గౌని శివకుమార్, ఆర్టీసీ డీఎం ఇసాక్‌బిన్ అహ్మద్, సిబ్బంది పాల్గొని సంతాపం వ్యక్తంచేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

లోకల్ వాయిస్

బిల్లుల చెల్లింపులో జాప్యం



కోహీర్(జహీరాబాద్): హరితహారం బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. గత మూడు నెలలకుపైగా బిల్లులు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో హరితహారం మొక్కలకు ట్యాంకర్ సహాయంతో నీళ్లను పట్టాను. సుమారు రూ.1.50 లక్షలు బకాయలు చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం రూ.30 వేలు మాత్రమే వచ్చాయి. వెంటనే మిగతా బిల్లులు సైతం చెల్లించి ఆదుకోవాలి.

– బంధం సంగన్న, వెంకటాపూర్

వెండితెర



ఫిదా: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
బాహుబలి–2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)
నేనే రాజు నేనే మంత్రి:
సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
జయ జానికి నాయక: అనురాగ్
(11.30, 2.30, 6.30, 9.30)

ఎన్ఐఓఎస్ ద్వారా పరీక్షలు



కక్కర్‌వాడలో పరీక్షలు రాస్తున్న వయోజనులు

ఝరాసంగం(జహీరాబాద్‌): మండలంలోని వివిధ గ్రామాల్లోని నిరక్షరాస్యులకు ఎన్ఐఓఎస్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు నర్సాపూర్, కంబాలపల్లి, సిద్దాపూర్ కుప్పానగర్, బిడెకన్నె, బర్దీపూర్, కక్కర్‌వాడ, తదితర గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో వయోజనులకు సాక్షర భారత్ కోఆర్డినేటర్లు పరీక్షలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పరీక్షలు నిర్వహించటం జరిగిందని మండల కోఆర్డినేటర్ బి.జగదీశ్వర్ తెలిపారు.

వర్షాలతో జోరందుకున్న పనులు



సాగులో ఉన్న సోయాబీన్

ఝరాసంగం(జహీరాబాద్‌): మండలంలో కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. శనివారం మరియు ఆదివారం ఏకధాటిగా సన్నటి జల్లులతో వర్షం కురిసింది. దీంతో మండలంలో సాగు చేస్తున్న పంటలకు ఊపిరి పోసినట్టు అయింది. మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు కుప్పానగర్, మాచ్నూర్, కొల్లూర్, బోప్పన్‌పల్లి, బోరేగాం, కక్కర్‌వాడ, ఎల్గోయి, బర్దీపూర్‌లతో పాటు వివిధ గ్రామాల్లో వర్షం కురిసింది. గ్రామాల్లో రైతులు ప్రస్తుతం సోయాబీన్, పత్తి, కంది, మినుము, చెరుకు తదితర పంటలు సాగు చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆకాశంలో మబ్బులు నిండుకుని వాతావరణం పూర్తిగా చల్లగా మారింది. ప్రస్తుతం పంటల సాగుకు వర్షాలు ఎంతో అవసరం అని రైతులు తెలిపారు.

హరితహారం.. మేకలకు ఫలహారం



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో నాటిన మొక్కలు మేకలకు ఫలహారంగా మారుతున్నాయి. మేపే వారు లేని ఇళ్ల మధ్యన గుంపులుగుంపులుగా తిరిగే మేకలు హరితహారం లక్ష్యానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఒక కానుగ మొక్కలు మినహా మిగతా మొక్కలన్నిటిని మేసేస్తున్నాయి. మొక్కల రక్షణ కోసం సరైన కంచె ఏర్పాటు చేయకపోవడంతో రక్షణ లేకుండా పోతోంది. హరితహారం కార్యక్రమం విజయవంతం కావడానికి మొక్కలకు రక్షణ కంచెలను ఏర్పాటు చేయాలి. - కోహీర్(జహీరాబాద్)

విద్యార్థుల భవిష్యత్తుకు 'ఎన్ఎస్ఎస్' పునాది



కార్యక్రమంలో లైజన్ అధికారి సత్యనారాయణరెడ్డి

జహీరాబాద్ టౌన్: విద్యార్థుల భవిష్యత్తుకు ఎన్ఎస్ఎస్ పునాదిలాంటిదని లైజన్ అధికారి ఎం.సత్యనారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్–4 యూనిట్‌ను ప్రారంభించి ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదులకే పరిమితం కాకుండా సమాజసేవలో కార్యక్రమంలో పాల్గొనాడం వల్ల బహ్య ప్రపంచంపై అవగాహన కలుగుతుందన్నారు.ఓయూ మోటివేటర్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ విద్యార్థులు ఫేస్ బుక్, ఇంటర్‌నెట్‌తో విలువైన సమయాన్ని వృథా చేసుకొవద్దన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికుమార్, ప్రొగ్రాం అధికారులు వెంకట్‌రాంరెడ్డి, ప్రవీణ్‌కుమార్, నవనీల అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రారంభించిన సత్యనారాయణ రెడ్డి...

పట్టణంలోని వశిష్ట డిగ్రీ కళాశాలలో రాష్ట్ర లైజన్ అధికారి సత్యనారాయణరెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆయనను సన్మానించి జ్ఞాపిక అందచేశారు. కార్యక్రమంలో మోటివేటర్ రవితేజ, కళాశాల ప్రిన్సిపల్ సిద్దారెడ్డి, ప్రొగ్రాం అధికారి అమర్‌నాథ్, వైస్ ప్రిన్సిపల్ మారుతిరావు, డైరక్టర్లు సంజీవ్‌రావు, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంగమేశుని సన్నిధిలో భక్తుల సందడి

ఝరాసంగం రూరల్(జహీరాబాద్‌):

అష్ట తీర్థములకు నిలయమైన కేతకీ పార్వతి సమేత సంగమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు రాకతో సందడిగా మారింది. ఆదివారం సెలవు రోజు, శ్రావణ మాసం పురస్కరించుకోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులు అమృతగుండంలో పుణ్య స్నానచారాలు చేసి జలలింగానికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. స్వామి వారి దర్శనం కోసం వేకువజాము నుంచి గంటల తరబడి బారులు తీరారు. కేతకీ పార్వతి సమేత సంగమేశ్వర స్వామి వార్లకు దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు.



హోమ మండపంలో అభిషేకాలు చేస్తున్న భక్తులు.

మండపంలో అభిషేకాలు...

ఆలయానికి భక్తుల తాకిడి ఉండడంతో అభిషేకాలు హోమ మండపంలో చేయించారు. భక్తులు తమ మొక్కులకు అనుగుణంగా అన్నం పూజ, ఆకులపూజ, రుద్రాభిషేకం, కట్లంపూజ, గుండం పూజలు చేశారు. చికటి మందిరం, కాశీబాబా మఠం, బసవణ్ణ మందిరం, బలభీముని ఆలయం, పంచయతుల మందిరాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

భారీగా తరలి రానున్న భక్తులు...

శ్రావణ మాసం ముగింపు, సోమవారం, అమవాస్య ఉండడం చేత మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భక్తులు బారిగా తరలి రానున్నట్లు ఆలయ కార్యానిర్వహాధికారి మోహన్‌రెడ్డి తెలిపారు. దాదాపు 30 వేల వరకు భక్తులు రావొచ్చునన్నారు. భక్తుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకోని తాగునీరు, విద్యుత్తు, గదుల ఏర్పాటు, సరిపడు లడ్డులు, పులిహోరతో పాటు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన ప్రాంతంలో సూర్య గ్రహణ ప్రభావం లేదు కాబట్టి ఆలయం సోమవారం రాత్రి 9 గంటల వరకు దర్శనాలుంటాయన్నారు.

Zone Guide

నేడు ఎంఆర్ వ్యాక్సిన్

కోహీర్(జహీరాబాద్‌): మండలంలో సోమవారం ఎనిమిది గ్రామాల్లో ఎంఆర్ టీకామందు వేస్తామని మండల వైద్యాధికారి శ్రీధర్ తెలిపారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి, పర్వపల్లి, కోహీర్, గొడిగార్‌పల్లి, సిద్దాపూర్, గోపినాయక్ తండా, శేడెగుట్ట తండా, సజ్జాపూర్ గ్రామాల్లోని ఆయా పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తామని తెలిపారు.

మాసశివరాత్రి వేడుకలు

కోహీర్(జహీరాబాద్‌): మండలంలోని కవేలి క్రాస్‌రోడ్డు వద్ద గుట్టపై వెలసిన శ్రీ గిరిజా సంగమేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మాసశివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం పెద్ద ఎత్తున అన్న దాన కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు.

ఇంటర్వ్యూ

వేణుమాధవ్
అంశం: విద్యుత్ బిల్లుల చెల్లింపు
విద్యుత్ ఏఈ, కోహీర్



సాక్షి: ప్రతీ నెల మండలం నుంచి ఎంత బిల్లు చెల్లించాల్సి ఉంది?

అధికారి: ప్రతి నెల రూ.45 లక్షల బిల్లు చెల్లించాల్సి ఉంది. అందులో రూ.22 లక్షలు గృహ వినియోగం, రూ.8 లక్షలు కమర్షియల్, రూ.15 లక్షలు వ్యవసాయ రంగానికి చెందినవి ఉన్నాయి.

సాక్షి: బిల్లులు ఎక్కడ చెల్లించాలి?

అధికారి: విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్‌లో చెల్లించే అవకాశం ఉంది. గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి బిల్లులు వసూలు చేస్తున్నాము. కోహీర్ పట్టణంలోని ఫీజ్‌ఆఫ్‌కాల్ వద్ద రోజు బిల్లులు చెల్లించావచ్చు.

సాక్షి: మండలంలో క్యాటగిరీల వారిగా ఎన్ని పాత బకాయిలు ఉన్నాయి?

అధికారి: మండలంలో రూ.2.53 కోట్లు పాత బకాయిలు పేరుకుపోయాయి. అందులో గృహ అవసరాలు రూ.1.70 కోట్లు, వ్యవసాయ రంగానికి రూ.63 లక్షలు కమర్షిల్ రూ.20 లక్షల బకాయిలు ఉన్నాయి.

సాక్షి: వినాయక మంటపాల్లో విద్యుత్తు వాడకం గురించి వివరించండి?

అధికారి: వినాయక మంటపాల విద్యుత్ బిల్లులను సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ నిర్ణయిస్తారు.

సాక్షి: రూ.125 మీటర్ (డీడీ యూసీవై) స్కీమ్ గురించి చెప్పండి?

అధికారి: తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి దారిద్రరేఖకు దిగువన ఉన్న వారికి ఈ స్కీమ్ వర్తిస్తుంది. ఈ పథకం కింద 240 వాట్లుల విద్యుత్ మాత్రమే వాడుకోవాల్సి ఉంటుంది. డీఈ ఈ ఆపరేషన్, సీఏస్‌పీ డీసీఎల్ జహీరాబాద్ పేరిట డీడీ రూపేణ రూ.125 చెల్లించి కనెక్షన్ పొందవచ్చు.

సాక్షి: గృహవసరాలకు చార్జీలు ఎలా లెక్కిస్తారు?

అధికారి: గృహవసరాలకు 50 వాట్లుల వరకు విద్యుత్ వాడితే ప్రతి యూనిట్‌కు రూ.1.45 చెల్లించాల్సి ఉంటుంది. 51 యూనిట్ల నుంచి 100 యూనిట్ల వరకు రూ.2.60 చెల్లించాల్సి ఉంటుంది.

సాక్షి: బిల్లులు ఎప్పుడు చెల్లిస్తే సర్‌చార్జీ ఉండదు?

అధికారి: బిల్లు స్లిప్పు ఇచ్చిన 15 రోజులలోపు బిల్లు చెల్లిస్తే సర్‌చార్జీ చెల్లించవలసిన అవసరం లేదు. సకాలంలో బిల్లు చెల్లించి సంస్థ అభివృద్ధికి దోహదం చేయాలి.
- కోహీర్(జహీరాబాద్)



మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..



పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ల ముందు గుంతల్లో పేరుకుపోయిన మురుగు, పిచ్చి మొక్కల కారణంగా వట్‌పల్లి మండలం మర్వెల్లి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

బ్లాస్టింగ్‌తో బీటలు

- పాతాళంలో తవ్వకాలు
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు: సర్పంచ్

పుల్‌కల్(అందోల్): అనుమతి లేకుండానే అక్రమంగా బ్లాస్టింగ్‌లు చేయడంతో సమీపంలోని నివాస గృహాలు బీటలు వాలుతున్నాయి. తమకు కేటాయించిన దానికంటే అధికంగా తవ్వకాలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. సర్పంచ్ దేవుని మల్లీశ్వరి జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అరోపిస్తుంన్నారు. మండల పరిధిలోని శివంపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల సర్వే నంబర్ 78లోని ప్రభుత్వ భూమిని రెండు ఎకరాలు క్రషర్‌స్టోక్‌కు కేటాయించారు. దాంట్లో రాళ్లు కోట్టడంతో పాటు కక్కర పట్టించేందుకు గాను అనుమతి ఇచ్చారు. కాని నిబంధనలను అతిక్రమించి భారీగా బ్లాస్టింగ్‌లు చేయడంతో సమీపంలో గల నివాస గృహాలు బీటలు వాడుతున్నాయి. బ్లాస్టింగ్ చేసే సమయంలో ఎక్కడ రాళ్లు వచ్చి పడుతాయో అని స్థానికులుబయపడుతున్నారు.



శివంపేటలో తవ్వకాలు జరుగుతున్న ప్రాంతం

పన్నులు ఎగవేస్తున్నా...

స్థానికంగా ఏర్పాటు చేసిన వ్యా పార సంస్థలలో నిర్వహించే అ మ్మకాలపై స్థానిక గ్రామ పంచా యతీకి 15, మండల పరిషత్‌కు 5శాతం, జిల్లా పరిషత్‌కు మరో ఐదు శాతం చెల్లించాల్సి ఉంటుంది. ఇలా మొత్తం క్రషర్ స్టోన్ ద్వరా అమ్మకాలు నిర్వహించే దానిపై వచ్చే అదాయంలో 25 శాతం పన్నులు స్థానిక సంస్థలకు చేల్లించాలి. కాని అధికారులు పట్టించుకోవడం లేదు. అంతే కాకుండ క్రషర్ స్టోన్‌కు కేవలం రెండు ఎకరాలను మాత్రమే గతంలో కేటాయించారు. కాని ప్రస్తుతం ఐదు ఎకారాల విస్తీర్ణంలో నిర్వహిస్తున్నరు.

పన్నులు చెల్లించడం లేదు..



తమ గ్రామ పరిధిలో ఉన్న క్రషర్ నుంచి పంచాయితీకి ఎలాంటి పన్నులు చేల్లించడం లేదు. నేను సర్పంచ్ అయినప్పటి నుంచి ఐదు సార్లు నోటీసులు ఇచ్చాను. పంచాయితీ కార్యదర్శికి ఏమీ సమదానం ఇచ్చారో తెలియదు. దీనిపై డీపీఓతో పాటు జిల్లా కలెక్టర్‌కు పలు మార్లు ఫిర్యదులు చేశాను. – మల్లీశ్వరి, సర్పంచ్

పంచాయతీలో తీర్మానం చేశాం..



శివంపేటలో గల స్టోన్ క్రషర్ నుంచి పంచాయితీకి ఫైస అదాయం లేనప్పుడు మనం ఎందుకు పర్మీషన్ ఇవ్వాలి. దాన్ని సీజ్ చేసేందుకు గాను పంచాయితీ ఎకగ్రీవంగా తీర్మానం చేశాం. దాని ప్రతిని డీపీఓకు ఇచ్చాం. స్థానిక అధికారులు సహకరించడం లేదు. – దశరత్, వార్డు సభ్యులు

చర్యలు తీసుకుంటాం..



శివంపేటలో నిబందనలను అతిక్రమించి బ్లాస్టింగ్‌లు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. అనుమతి పొందిన దానికన్న ఎక్కువ ప్రాంతంలో మైనింగ్ చేసినట్లు తేలితె చర్యలు తీసుకుంటాం. స్థానికులతో మాట్లాడుతాం, వారి ఇబ్బందులు తెలుసుకుంటాం. – రవీందర్, మైనింగ్ ఏడీ

న్యూస్ బాక్స్

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



భజన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

రాయికోడ్(అందోల్): మండల కేంద్రం రాయికోడ్‌లోని వీరభద్రేశ్వర, పాండురంగ ఆలయాల్లో నెలరోజులుగా భజన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వివిధ గ్రామాల భక్తులు నిత్యం ఆయా ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రివేళల్లో కొనసాగుతున్న భజన, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

రాష్ట్ర గౌడ జేఏసీ చైర్మన్ బాలరాజ్ గౌడ్‌కు సన్మానం



బాలరాజ్ గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

జోగిపేట(అందోలు): రాష్ట్ర గౌడ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా బాలరాజ్ గౌడ్ నియమితులు కావడంతో మాజీ రాష్ట్ర గౌడ మహాసభ గౌరవ అధ్యక్షులు ఎస్.సురేందర్‌గౌడ్ ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలరాజ్ గౌడ్ నేతృత్వంలో గీతా కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి తీసుకువెళ్లి పరిష్కరించగలరన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. ఆయన మొదటి నుంచి గీతాకార్మికుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందన్నారు. గౌడ కులస్తులు అంతా ఏకం కావాలని ఆయన సూచించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.శ్రీనివాస్‌గౌడ్, అందోలు గౌడ సంఘం నాయకులు ఆర్.ప్రదీప్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు ఆయనను సన్మానించిన వారిలో ఉన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

ప్రతిభ కనబరచిన గురుకుల విద్యార్థినులు



జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన బాలుర జట్టు

జోగిపేట(అందోలు): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసారు. అండర్–14, అండర్–17 విభగాల్లో బాలబాలికలను జోగిపేట ఎన్టీఆర్ స్టేడియంలో పోటీలు నిర్వహించారు. అండర్–17 లో ఖోఖో పి.మల్లేశం, వెంకటేశం, బాలరాజ్, క్రిష్ణ, భీమేష్, పవన్, శ్రావణ్‌కుమార్, అంజి, సంపత్‌కుమార్, నవీన్‌కుమార్, మహేష్, సాయికిరణ్, కిరణ్‌కుమార్, దేవేందర్, క్రిష్ణయ్య, కబడ్డీలో నవీన్‌కుమార్, ప్రమోద్, నిఖిల్, వేణుమాధవ్, బాలక్రిష్ణ, అవినాష్, విలక్షన్, నరేందర్, విజయ్, అక్షయ్‌కుమార్, రవీందర్, సాయికిరణ్, సాయికిరణ్‌గౌడ్, మహేష్, అశోక్, రాజు, అండర్–14 బాలుర విభాగంలో కబడ్డీకి సంపత్‌గౌడ్, సతీష్, శ్రీనివాస్, శ్రీకాంత్, సామెల్, అనిల్‌కుమార్, సురేష్, సాయికిరణ్‌గౌడ్, దత్తు, నిఖిల్, అజ్గర్‌హుస్సేన్, వెంకట్, నాగరాజు, కల్యాణ్, సురేష్, అండర్–17 బాలికల విభాగంలో వాలీబాల్‌కు సీహెచ్.కీర్తన, అర్చన, బిందు, నాగరాణి, బాలమణి, మౌనిక, ప్రీతి, అంబిక, బి.మౌనిక, సురేఖ, శ్రావిక, భూలక్ష్మి, అండర్–14 బాలికలు వాలీబాల్‌లో టి.శివానీ, శ్రావణి, ఎన్.స్వాతి, సుమలత, ప్రియాంక, భవానీ, అండర్–17 బాలుర వాలీబాల్‌కు వంశీ, పండ్లిక్, రాఘవేందర్‌రెడ్డి, నాగేష్, మహిపాల్, శివచందర్, శివకుమార్, చంద్రకాంత్, దత్తు, జనార్దన్, హర్షవర్దన్, కళ్యాణ్ అండర్–14 బాలికల విభాగం ఖోఖోలో కీర్తన, దుర్గలత, ప్రియాంక, రమ్య, పుష్పలత, మేఘన, అనుబాయి, అకిల, సౌమ్య, స్వాతి, దుర్గాభవానీ, శిరీష, పుష్పలత, సంతోష, పి.అర్చనలు ఎంపికయ్యారు. పీడీ రామాగౌడ్, రమేశ్‌గౌడ్, పీఈటీ వీబీ శ్రీనివాస్, ప్రమీల, విజయలక్ష్మి, యాదయ్య, సీహెచ్.నర్సింలు, కనక ప్రసాద్, మల్లేశం, లాయక్ అలీ, సిద్దూ, జీ.వరప్రసాద్, ఏ.రాకేష్‌లు వివిధ క్రీడల్లో విద్యార్థులను ఎంపిక చేసారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు 'శ్రావణ' ముగింపు వేడుకలు

రాయికోడ్(అందోల్): మండలంలోని చిమ్నాపూర్ హనుమాన్ మందిరంలో నేడు భజన ముగింపు వేడుకలు నిర్వహించనున్నారు.

లోకల్ వాయిస్

బ్యాంక్ రుణాలు ఇవ్వాలి



పుల్‌కల్(అందోల్): కుల వృత్తిపై అదారపడి జీవణం కొనసాగింస్తున్నా నాయి బ్రహ్మణులకు బ్యాంక్‌ల ద్వార రుణాలు ఇవ్వాలి. ప్రస్తుతం మారుతున్న కాలంకు అనుగుణంగా గ్రామీణ ప్రాతంలో సైతం మోడలింగ్ వైపు యువత దృష్టి పెడుతుందని అందుకు తగిన విదంగా షాపులలో మెకప్, ఫెస్ వాష్, హెర్ కలరింగ్ సైతం గ్రామాలలో విరివిగా వాడుతున్నారు. అందుకు అనుగుణంగానే స్వయం ఉపాధి పొదేందుకు బ్యాంక్ రుణాలు ఇవ్వాలి.

– అంజయ్య, పుల్‌కల్



మన అందోల్
సాక్షి సంగారెడ్డి
సోమవారం | ఆగస్టు | 21 | 2017

వెండితెర



జయ జానకీ నాయకా: వెంకటేశ్వర 70 ఎంఎం (జోగిపేట)
బాహుబలి–2: మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)
పటేల్ ఎస్ఐఆర్: సినిమాక్స్ 11.30, 2.30, 6.30, 9.30.
నిన్ను కోరి: అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

బడి ఉంది..జర పైలం సార్లూ



మండల పరిధిలోని గౌరైకల్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు కరెంట్ డబ్బాతో ప్రమాదం పొంచి ఉంది. బోరుమోటారుకు విద్యుత్‌ను సరఫరా చేసే ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డును పాఠశాల ముందు ఉన్న స్తంభానికి చేతికందే ఎత్తులో ఏర్పాటు చేసి డబ్బాకు తాళం వేయకుండా వదిలేశారు. విద్యార్థులు ఆడుకుంటూ తరచూ ఆటువైపుగా వెళ్తారు.దీంతో వారికి ఏం ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.అధికారులు వెంటనే చర్యలుతీసుకోవాలని వారు కోరుతున్నారు. – వట్‌పల్లి(అందోల్)

పీస్ కమిటీలు ఎక్కడ?

- నిర్వాహకులకు నిబంధనలు తెలపరా?
- మండపాల వద్ద డీజేలపై అనుమతిపై అస్పష్టత!
- మరో నాలుగు రోజుల్లోనే వినాయక చవితి
- ఉలుకూపలుకూ లేని అధికారులు

జోగిపేట(అందోలు): ప్రతి సంవత్సరం వినాయక చవితి పండగను పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని మతాలకు చెందిన వారితో పీస్ కమిటీని నిర్వహిస్తారు. వినాయక చవితి ఇంకా ఐదు రోజులు మాత్రమే ఉంది. ఈ నెల 25న వినాయక చవితిని నిర్వహించేందుకు ఆయా దేవాలయాల వద్ద ఉన్న భజన మండలి, యువజన సంఘాలు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. స్నేహ భావంతో పండగలను నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో పోలీస్‌శాఖ పీస్ కమిటీ సమావేశం నిర్వహిస్తుంది. ఇప్పటి వరకు పట్టణంలో అలాంటి సంఘటనలు జరుగకున్నా సాంప్రదాయంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మండపాలు ఏర్పాటు చేసుకునే వారికి కొన్ని నిబంధనలు వివరించాల్సి ఉంటుంది. మండపాల వద్ద, వినాయక నిమజ్జనం వద్ద డీజే సౌండ్‌ల అనుమతి ఉందా? లేదా? అన్న అనుమానాలను నివృత్తి చేయాల్సి ఉంటుంది. అనుమతుల విషయమై ముందే పోలీసుశాఖ తేల్చినట్లయితే నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేసుకొనే అవకాశం ఉంటుంది. అంతే కాకుండా మండపాల వద్ద విద్యుత్ వినియోగానికి సంబంధించి కూడా ట్రాన్స్‌కో అధికారులు కొన్ని నిబంధనలు పెట్టారు. తప్పనిసరిగా అనుమతి తీసుకోని విద్యుత్‌ను వినియోగించుకోవాలని ఈ విషయాన్ని కూడా సమావేశాన్ని నిర్వహిస్తే నిర్వాహకులకు తెలిపేందుకు అవకాశం ఉంటుంది. అలాగే మండపాల వద్ద రాత్రిపూట రక్షణ విషయమై ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం ఉంది. గతంలో మండపాల వద్ద ఉన్న హుండీల్లో చోరీతో పాటు మండపాల వద్ద పేకాట ఆడుతూ ఘర్షణలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. మండపాల నిర్వాహకుల పేర్లను కూడా పోలీసు శాఖ సేకరించాల్సి ఉంది. అధికారులు ఇప్పటికైనా సమావేశంను నిర్వహించినట్లయితే పండగలు సజావుగా సాగే అవకాశం ఉంటుందాని స్థానికులు పేర్కొంటున్నారు.

పార్ట్‌టైం స్వీపర్లను రెగ్యులరైజ్ చేయాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొగులయ్య

జోగిపేట(అందోలు): పార్ట్‌టైం స్వీపర్లను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొగులయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జోగిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చాలా సంవత్సరాలుగా పార్ట్‌టైం స్వీపర్లు ప్రభుత్వ పాఠశాలల్లో వెట్టిచాకిరి చేస్తున్నారని ఆయన అన్నారు. కనీస వేతనం చెల్లించకుండా వారితో సంవత్సరాల తరబడి పనులు చేయించుకుంటున్నా వారిని రెగ్యులర్ చేయాలన్న ఆలోచన ప్రభుత్వం చేయకపోవడం విచాకరమన్నారు. స్వీపర్లుగా పనిచేస్తున్న వారు ఇప్పటికే జిల్లాలో కొంతమంది చనిపోగా మరికొందరు రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉన్నారన్నారు. ప్రభుత్వం స్వీపర్లతో వెట్టి చేయించుకుంటూ వారిని పట్టించుకోకపవోడం శోచనీయమన్నారు. వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలో జిల్లా స్థాయిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు. పార్ట్‌టైం స్వీపర్లు రాములు, ఎండీ.గౌస్, లింగం, యాదగిరిలు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

పరీక్షకు 216 మంది హాజరు



మునిపల్లి(అందోల్): సాక్షర భారత్ పరీక్షలకు 216 మంది హాజరైనట్లు సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ ప్రభు తెలి పారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామ సాక్షర భారత్ సెంటర్లలో జరుగుతున్న పరీక్షలను పరిశీలించారు. 25 గ్రామ పంచాయతీలలో 250 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 216 మంది రాసినట్లు తెలిపారు.


వీఆర్‌ఓలకు అవగాహన సదస్సు

మునిపల్లి(అందోల్): బియ్యం పంపిణీపై ఆయా గ్రామాల వీఆర్‌ఓలకు అవగాహన సదస్సు సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పద్మావతి తెలిపారు. ఆయా గ్రామాల వీఆర్‌ఓలు తప్పకుండా అవగాహన సదస్సుకు హాజరు కావాలని సూచించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ షాపుల్లో బియ్యం పంపిణీ చేయాలని అధికారులు అదేశాలు జారీ చేశారని తెలిపారు.

రాయికోడ్‌లో 40.3 ఎంఎం వర్షం

రాయికోడ్(అందోల్): మండల కేంద్రం రాయికోడ్‌లో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు 24 గంటల్లో 40.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జూలై మాసంలో నిరాశపర్చిన వర్షాలు ఆగస్టు రెండో వారం నుంచి ఊరటనిస్తున్నాయి. ఆగస్టులో 215 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. ఇప్పటి వరకు 160 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

లింగాకర్షక బుట్టల ఏర్పాటు



మునిపల్లి(అందోల్): పత్తి పంటకు వివిధ రకాల పురుగు నివారణ కోసం లింగాకర్షన బుట్టల ద్వారా పురుగులను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవచ్చని ఎఈఓ వ్యవసాయ విస్తరణ అధికారి రహీం తెలిపారు. ఆదివారం మండలంలోని పిల్లోడి గ్రామ శివారులో పత్తిపంటలో లింగాకర్శన ట్యాప్స్ ఏర్పాటు చేశారు. పత్తి పంటలో ఉన్న పచ్చపురుగు (పిరమిటఫ్స్), పింక్ కలర్ పురుగులు లింగాకర్శ ట్యాఫ్స్‌లో పడిపోతాయని తెలిపారు.ట్యాఫ్‌లో పడిన పురుగును పరిశీలించి పురుగు నివారణ కోసం మందు పిచికారి చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో శ్రీశైలంతో పాల్గొన్నారు.

Zone Guide

నేడు ప్రజావాణి

వట్‌పల్లి(అందోల్): నేడు తహసీల్దారు కార్యలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి వినతులను స్వీకరిస్తామని తహసీల్దారు జె.స్వామి తెలిపారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా సంబందిత అధికారులకు తెలిపి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు.

నేడు ప్రజా విజ్ఞప్తులు

పుల్‌కల్(అందోల్): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల ప్రజావాణి జరుగుతుందని తహసీల్దార్ సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ప్రజాలు తమ సమస్యలపై ప్రజావాణిలో అధికారులకు నేరుగా ఫిర్యాదు చేయావచ్చుఅన్నారు.

రేపు పీఆర్‌టీయూ సమావేశం

జోగిపేట(అందోల్): ఈనెల 22న మంగళవారం అందోలు మండల పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశం జోగిపేటలోని శ్రీరామా గార్డెన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి నరోత్తం తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పీఆర్‌టీయూ అధ్యక్షుడు ఏ.మాణయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పి.నరోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.చెన్నకేశవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి, పత్రికా సంపాదకులు సర్వతి సత్యనారాయణలు హాజరు కానున్నారని ఆయన తెలిపారు.

ఇంటర్వ్యూ



అభినాష్‌వర్మ
అంశం: ఖరీఫ్ పంటల సాగు
ఏఓ, రాయికోడ్

సాక్షి: ఈ ఏడాది మండలంలో వ్యవసాయ సాగు విస్తీర్ణం ఎంత ఉంది?
ఏఓ: మండలంలోని 37 గ్రామాల్లో 35,200 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి.
సాక్షి: ఏ పంటలు ఎంతెంత సాగవుతున్నాయి?
ఏఓ: 26,300 ఎకరాల్లో పత్తి, కంది, సోయాబీన్, మినుము, చెరుకు, పెసర, జొన్న, వరి ఇతర పంటలు కలిపి 8,900 ఎకరాల్లో సాగవుతున్నాయి.
సాక్షి: పత్తి పంట అధికంగా సాగు చేయడానికి కారణమేంటీ?
ఏఓ: ప్రతికూల వాతావరణంలోనూ పత్తి ఎంతో కొంత దిగుబడి వస్తుందని రైతులు భావించారు. గత ఏడాది పత్తికి మద్ధతు ధర లభించడం, కందుల ధర తగ్గడం తదితర కారణాలతో పత్తి సాగు వైపే రైతులు మొగ్గుచూపుతున్నారు.
సాక్షి: సాగవుతున్న పంటలు ఎలా ఉన్నాయి?
ఏఓ: గత రెండు వారాలుగా మండలంలో చెదురుమదురుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పంట మొక్కలు బాగా పెరుగుతున్నాయి.
సాక్షి: పత్తిలో తెగుళ్లు వ్యాపిస్తున్నాయి, నివారణపై అవగాహన కల్పించారా?
ఏఓ: సాధారణ తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించాం. గులాబి పురుగు నివారణపై త్వరలో అవగాహన కల్పిస్తాం. ఈ పురుగు ఉధ్రుతిని తెలుసుకునేందుకు సిరూర్, కర్చల్, సంగాపూర్, అల్లాపూర్‌లోని పత్తి పొలాల్లో లింగార్శక బుట్టలను ఏర్పాటు చేశాం.

– రాయికోడ్(అందోల్)



లీకవుతున్న నీరు..



మండలంలోని జమ్గి(బి) గ్రామంలోని మంచి నీటి ట్యాంకు ఉన్న వాల్వ్ వద్ద నీరు లీకవుతున్నా పట్టించుకునే వారు లేరు. అవసరం ఉన్న వారు అక్కడ ప్లాస్టిక్ బుట్టలతో నీరు పట్టు కుంటున్నారు. అధికారులు స్పందించి నీటి లీకేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

-కంగ్టి(నారాయణఖేడ్)

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

తండాలకు తారు రోడ్లు

- బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. 6.51 కోట్లు మంజూరు
- తీరనున్న గిరిజనుల కష్టాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజనులు
- త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని వినతి



రూపురేఖలు మారనున్న పోమ్యానాయక్ తండా రోడ్డు

కల్హేర్(నారాయణఖేడ్): ఏళ్లుగా రోడ్లు లేక తీవ్ర ఇబ్బం దుదు పడ్డ తండాల్లో ఉండే గిరిజనుల కష్టాలు తీరను న్నాయి. కల్హేర్, సిర్గాపూర్ మండలాల్లోని తండాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.6.51 కోట్లు మంజూరు చేసింది. రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న గిరిజనులు కష్టాలు తీర్చేందుకు నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. కల్హేర్ మండలం బీబీపేట జంలా తండాకు రోడ్డు నిర్మాణం కోసం రూ. 45 లక్షలు, మార్డి తండా రోడ్డు కోసం రూ. 90 లక్షలు, బాచేపల్లి కల వ్వనికుంట తండా రోడ్డు కోసం రూ. 33 లక్షలు, కల్హేర్ పోమ్యానాయక్ తండా రోడ్డు కోసం రూ. 4.47 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. సిర్గాపూర్ మండలం కడ్పల్ లక్ష్మణ్‌నాయక్ తండా రోడ్డు నిర్మాణానికి రూ. 75 లక్షలు, సిర్గాపూర్ జంలా తండా రోడ్డుకు రూ. 1.61 కోట్లు మంజూరయ్యాయి. ఫార్మేషన్ రోడ్డు, బీటీ రోడ్డు పనులు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. టెండర్ ప్రక్రియ నిర్వహించి కాంట్రాక్టర్లకు పనులు అప్పగించనున్నారు.

కాలినడక కూడా కష్టమే..

తండాలకు సరియైన విధంగా రోడ్లు లేకపోవడంతో కాలినడక కూడా కష్టంగా ఉండేది. వర్షాకాలంలో ఈ పరిస్థితి మరీ అధ్వానం. అత్యవసర సమయంలో ఆస్ప త్రికి వెళ్లేందుకు సైతం ప్రజలు ఇబ్బందులు పడిన ఘటనలు అనేకం. తండాలకు రోడ్లు లేని విషయాన్ని ప్రభుత్వం గుర్తించి నిధులు మంజూరు చేయడంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులు ప్రారం భించి రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిను గిరిజనులు కోరుతున్నారు.

సంతోషంగా ఉంది..



తండాకు సరియైన రోడ్డు లేక చాలా ఇబ్బంది పడుతున్నాం. బీటీ రోడ్డు కోసం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నిధులు మంజూరు చేయించారు. ప్రభు త్వం పోమ్యానాయక్ తండా రోడ్డు కోసం రూ. 2.61 కోట్లు మంజూరు చేయడం సంతోషంగా ఉంది.

-లచ్చునాయక్, పోమ్యానాయక్ తండా, కల్హేర్

త్వరగా పూర్తి చేయాలి...



తండాకు రోడ్డు లేక ఆటోలు, ఇతర వాహనాలు ఏమి రావు. రోజు నడిచి వస్తాం. వాన కాలంలో పిల్లలు బడికి పోయేందుకు చాలా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి.

-చాంగీబాయి, పోమ్యానాయక్ తండా, కల్హేర్

ఎమ్మెల్యే కృషితో నిధులు..



కల్హేర్, సిర్గాపూర్ మండలంలోని తండాలకు రోడ్లు వేసేందుకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కృషి చేశారు. 6 రోడ్ల కోసం రూ. 6.51 కోట్ల బడ్జెట్ కేటాయించింది. తండాలకు రోడ్లు లేక ప్రజలు పడిన బాధలు తీరుతాయి. ఎమ్మెల్యేకి రుణపడి ఉంటాం.

జమునాబాయి, ఎంపీపీ, కల్హేర్

న్యూస్ బాక్స్

హైదరాబాద్ తరలిన సగర సంఘం బాధ్యులు

నారాయణఖేడ్: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం జరు గుతున్న విద్యార్థుల ప్రతిభా పురస్కార కార్యక్రమానికి సగర(ఉప్పర) సంఘం బాధ్యులు ఆదివారం ఉదయం తరలివెళ్లారు. సంఘం డివిజన్ ఇన్‌చార్జి ఎన్.అంజయ్య సాగర్, నాయకులు పండరి ఆధ్వ ర్యంలో ఆయా మండలాల నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో మండలాల బాధ్యులు నారాయణ సాగర్, రమేష్ సాగర్, సాయిలు సాగర్, ప్రభు సాగర్, వెంకన్నసాగర్, పండరిసాగర్, శంకర్ సాగర్, శ్రీనుసాగర్, భూమయ్యసాగర్, సాయిలు, నర్సింహులు, మల్లేశ్, అడి వయ్య, లక్ష్మయ్య, యాదగిరి, అంజయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ

కల్హేర్(నారాయణఖేడ్): శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కంగ్టి సీఐ తిరుపతియాదవ్ సూచించారు. ఆదివారం కల్హేర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. కేసుల వివరాలు, పురోగతిపై ఎస్‌ఐ ఏండుకొండలుతో చర్చించారు. రాత్రి పూట పెట్రోలింగ్ చేయాలని సూచించారు. పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కేశయ్య, బస్వరాజు, మొగులయ్య, గంగారాం పాల్గొన్నారు.

మరుగుదొడ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

సిర్గాపూర్(నారాయణఖేడ్): మండలంలోని కడ్పల్‌లో స్వచ్ఛ భారత్ గ్రామీణ మిషన్‌లో భాగంగా మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి సర్పంచ్ యాదవరెడ్డి ప్రభుత్వం అందించిన చెక్కులను పంపిణీ చేశారు. గ్రామాన్ని బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా తయారు చేయడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పరమేశ్వర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాఘవ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రషీద్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు జరుపుకోండి



నారాయణఖేడ్: మాట్లాడుతున్న డీఎస్పీ యాదగిరి రాజు

నారాయణఖేడ్: గణేష్ నవరాత్రు లను ప్రశాంత వాతావరణంలో జరు పుకోవాలని డీఎస్పీ యాదగిరి రాజు సూచించారు. నారాయణఖేడ్ షెట్కార్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం గణేష్ ఉత్సవ కమిటీలు, పట్టణ వాసులతో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..మండపాల ఏర్పాట్లకు సంబంధించి అనుమ తులు తీసుకోవాలని, సంబంధిత మండపాల నిర్వాహకుల వివరాలు, ఫోన్ నంబర్లు అందజేయాలన్నారు. విద్యుత్‌శాఖ అనుమతి తీసుకొని విద్యుత్ సౌకర్యం కల్పించుకోవాల న్నారు. మండపాల వద్ద నిత్యం ఇద్దరు చొప్పున నిద్రించాలని సూచించారు. మండపాల్లో పత్తాలు ఆడడం, మద్యం సేవించడం లాంటివి చేపట్టకూడదన్నారు. అలా చేస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు. డీజేను ఎట్టి పరిస్థితు ల్లోనూ అను మతించేది లేదన్నారు. సమావే శంలో సీఐ సైదానాయక్, ఎస్‌ఐలు నరేందర్, సందీప్, ఇన్‌చార్జి సర్పంచ్ ఎం.ఎ నజీబ్, మాజీ సర్పంచ్ కిష్ట య్యమాస్టారు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు రవీందర్‌నాయక్, ఎంపీ టీసీ సభ్యులు ముజమిల్, ఏఎంసీ వైస్ చైర్మన్ బాసిత్, కోఆప్షన్ సభ్యులు తాహెర్, ట్రాన్స్‌కో ఏఈ హుస్సేని, ఈవో మిస్కిన్ పాల్గొ న్నారు.

కల్హేర్(నారాయణఖేడ్): గణేష్ నవరా త్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపు కోవాలని కల్హేర్ ఎస్‌ఐ ఏడుకొండలు సూచించారు. ఆదివారం కల్హేర్ పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ..శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోచయ్య, టీఆర్ ఎస్ నేతలు వెంకటేశంసేట్, నర్సింహగౌడ్, పెరుమాండ్ల బాలయ్య, బేతయ్య పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బడికి నీటి సౌకర్యం కల్పించాలి..



కంగ్టి(నారాయణఖేడ్): రాసోల్ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి వసతి లేక విద్యా ర్థులు, ఉపాధ్యా యులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం నుంచి దాదాపు 2 కిలో మీటర్ల దూరంలో ఉన్న పాఠ శాలలో నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఉదయం బాటిళ్లలో నీరు తెచ్చుకుంటు న్నారు. పాఠశాల పక్కనే మంజీర మంచినీటి పైప్‌లైన్ ఉంది. అధికారులు స్పందించి పాఠ శాలకు తాగునీటి వసతి కల్పించాలి.

-మనోహర్, రాసోల్, కంగ్టి మండలం



వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: పిదా
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : గౌతమ్‌నంద
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
హంతకుడు
11.15, 2.15, 6.15, 9.15



దైవ చింతనతో.. సన్మార్గం..

ప్రతి ఒక్కరికీ దైవ భక్తి ఉండాలని దానితోనే సన్మార్గంలో నడవగలమని సంగయ్య మహరాజ్ అన్నారు. మండలంలోని కడ్పల్‌లోని శ్రీ విద్యాధర సంగమేశ్వారాల యంలో గ్రామస్తులు ఐదు వారాలుగా చేస్తున్న ప్రత్యేక పూజలు ఆదివారంతో 40వ రోజుకి చేరుకున్నాయి. -సిర్గాపూర్(నారాయణఖేడ్)

Zone Guide

నేడు పొలాల అమావాస్య

కంగ్టి(నారాయణఖేడ్): శ్రావణ అమావాస్యను పుర స్కరించుకొని మండలంలోని అయా గ్రామాల్లో సోమవారం రైతులు ఎడ్లపొలాల అమావాస్య పండగ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నారు. రైతులకు ఎద్దులను పరిశుభ్రంగా కడిగి రంగులతో అలంకరిస్తారు. కొమ్ములకు పెయింట్‌లు వేసి గొండలు, బాసింగాలు వేస్తారు. బెల్లంతో తయారు చేసిన పానకం తాపి స్థానిక హనుమాన్ ఆలయాలుల, లక్ష్మీనర్సింహాస్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారు. అనం తరం ఆవుతో ఎద్దుల, పెళ్లిలు చేయించడం అన వాయితిగా ఉంది.

నేడు ఎమ్మార్సీలో గణితంపై క్విజ్ పోటీలు

సిర్గాపూర్(నారాయణఖేడ్): ఈరోజు ఉదయం 10గంటలకు మండల స్థాయిలో గణితశాస్త్రంపై క్విజ్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఓ ప్రక టనలో తెలిపారు. ప్రతీ పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. 6, 7 తరగ తుల విద్యార్థులకు జూలై వరకు జరిగిన సిలబస్‌పై క్విజ్ ఉంటుందన్నారు. మండల కేంద్రమైన సిర్గా పూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఈ పోటీ ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను ఎంఈఓ కోరారు.

న్యూస్ బాక్స్

రాజీవ్‌కు ఘన నివాళి



నారాయణఖేడ్: రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న ఎంపీపీ సంజీవరెడ్డి

నారాయణఖేడ్:

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి ఉత్సవాలను నారాయణఖే డ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంజీవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ నగేష్ షెట్కార్ మాట్లా డుతూ.. రాజీవ్‌గాంధీ హయాంలో దేశం ఎంతగానో అభివృద్ధి సాధించిందన్నారు. దేశంలో టెక్నాలజీ అభివృద్ధికి రాజీవ్‌గాంధీ ఆద్యుడు అని అన్నారు. ప్రతీ కాంగ్రెస్ కార్య కర్త రాజీవ్‌గాంధీ బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వాస్ప త్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వినోద్‌పాటిల్, పండరిరెడ్డి, తాహెర్, శంకరయ్యస్వామి, నరేష్‌యాదవ్, శంకర్ ముదిరాజ్, భోజిరెడ్డి, రాంరెడ్డి, మరె ళ్లి శేఖర్, కొండల్‌రెడ్డి, హన్మంతు, గుత్తి రమే ష్ తదితరులు పాల్గొన్నారు.

కంగ్టి సిద్ధేశ్వర ఆలయంలో నేడు అన్నదానం

కంగ్టి(నారాయణఖేడ్): సోమవతి అమా వాస్య, శ్రావణమాసం చివరి సోమవారం పురస్కరించుకొని కంగ్టి గ్రామ శివారులోని శ్రీసిద్ధేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించనున్నట్లు అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు రాంరెడ్డి తెలిపారు. శివలింగానికి అభిషేకం, బిల్వార్చన, మహానైవేద్యం, హారతి కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు సిద్ధేశ్వరుని దర్శించుకొని మహాప్రసాదం స్వీకరించాలని నిర్వాహ కులు కోరారు.

వానొచ్చే..వరదొచ్చే

నారాయణఖేడ్: డివిజన్ వ్యాప్తంగా శనివారం జోరుగా వర్షాలు కురిశాయి. రోడ్లు, వాగులు, వంకలు జలమయం అయ్యాయి. 13.4 సెం. మీ వర్ష పాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు, వాగులువంకల్లో నీరు చేరింది. మండలంలో శనివారం రాత్రి 108.4 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైనట్లు తహసీ ల్దార్ రాజయ్య తెలిపారు. చిన్నతరహా ప్రాజె క్టుల్లో ఖేడ్ నియోజక వర్గంలోనే పెద్దదైన దామ రగిద్దా కాకివాగు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండు కోవడంతో నీరు అలుగుపై నుంచి ప్రవహి స్తోంది. ప్రాజెక్టు కింద 1030 ఎకరాల ఆయ కట్టు ఉంది. కాగా తడ్కల్ పెద్దచెరువు, చిన్న చెరువు, ముర్కుంజాల్ సాములవాగు ప్రాజెక్టు, ఘన్‌పూర్ చెరువుల్లో భారీగా నీరు చేరు తోంది. నారాయణఖేడ్ నుంచి కంగ్టికి వచ్చే బస్సులు రాంతీర్థ్ వాగుపై ఉన్న వంతెన నిర్మాణం వద్ద బైపాస్ కొట్టుకుపోవడంతో నిలిపివేశారు. తాత్కాలికంగా మరమ్మతులు చేయడంతో ఆటోలు, జీపుల రాకపోకలు కొన సాగుతున్నాయి. మండలంలోని అనేక గ్రామాల్లో పత్తి, పెసర, సోయా, మినుము, మొక్కజొన్న పంటల్లో నీరు నిలిచాయి. ఆదివారం సైతం ముసురేసి ఉండడంతో ఇంకను వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



మనూరు(నారాయణఖేడ్): అలుగు పారుతున్న కమాలపూర్ చెరువు



సిర్గాపూర్(నారాయణఖేడ్): ఉధృతంగా ప్రవహిస్తున్న వాసర్ వాగు

భారీ వర్షంతో తెగిన రోడ్డు..

కల్హేర్(నారాయణఖేడ్): శనివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో మండలంలోని మాసాన్‌పల్లి వాగు ప్రవహించింది. వాగు వద్ద ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు వరద నీటి ప్రవ హంతో కొట్టుకుపోయింది. రోడ్డు తెగిపోవడంతో కల్హేర్– మాసాన్‌పల్లి మధ్య సంబంధాలు తెగిపోయాయి. రోడ్డు తెగిపోవడంతో కల్హేర్, మార్డి, బీబీపేట, కృష్ణాపూర్, నాగధర్, తదితర గ్రామాల ప్రజలు అత్యవసర పని మీద హైదరాబాద్, తదితర ప్రాంతాలకు వెల్లెందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు.

మనూరు(నారాయణఖేడ్): మనూరు మండలంలో శనివారం 9.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని తహసీల్దార్ వసంత కుమార్ ఆదివారం తెలిపారు. గత పక్ష రోజులుగా వర్షం జాడ లేకపోవడంతో పత్తి రైతులు ఆందోళన చెందారు. శనివారం, ఆదివారం కురిసిన వర్షాల కారణంగా రైతుల ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి.

అలుగు పారిన కమలాపూర్ చెరువు..

మండలంలో ప్రసిద్ధి చెందిన కమాలాపూర్ చెరువులో భారీగా వరద నీరు చేరడంతో చెరువులో అలుగు పారుతుంది. ఇటీ వలే చెరువులో లక్ష మేర చేప పిల్లల్ని వదలగా వాటిని సంరక్షించుకునే పనిలో జాలరులు నిమగ్నమయ్యారు.

సిర్గాపూర్(నారాయణఖేడ్): రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లన్ని జలమయం అయ్యాయి. ఆదివారం ఉదయం వాసర్–రాంతీర్థ్ మధ్యలో ఉన్న వాగు పొంగి రోడ్డుపై నుంచి నీళ్లు వెళ్లాయి. ఖాజాపూర్, సిర్గాపూర్, కడ్పల్, పోచాపూర్ తదితర గ్రామాల్లోని చెరువుల జల కళను సంత రించుకున్నాయి.

ఇంటర్వ్యూ



డాక్టర్ ప్రశాంత్
అంశం : ఎంఆర్ వాక్సినేషన్
మండల వైద్యాధికారి, కంగ్టి



ప్రశ్న: ఏ వయస్సు పిల్లలకు టీకాలు ఇవ్వ నున్నారు?

జవాబు: 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్ల లకు వ్యాక్సినేషన్ చేసి తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: కంగ్టి మండలంలో టీకాలు తీసుకొనే వయస్సులో ఎంత మంది పిల్లలు ఉన్నట్లు గుర్తించారు?

జవాబు: మొత్తం 16, 858 మంది పిల్లలను గుర్తించాం. పాఠశా లలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేసే కార్యక్రమం పూర్తి చేస్తున్నాం.

ప్రశ్న: టీకాలు వేసిన పిల్లలను ఎలా గుర్తిస్తారు?

జవాబు: టీకా వేయడం పూర్తికాగానే పిల్లల ఎడమ చేతి బొటన వేలికి పర్మినెంట్ ఇంక్ మార్కర్‌తో మార్క్ చేస్తున్నాం. రెండవ సారి టీకా వేసే ప్రసక్తి ఉండదు.

ప్రశ్న: పాఠశాలకు రాని విద్యార్థులకు టీకాలు ఎలా వేస్తారు?

జవాబు: సంబంధిత పాఠశాలలు, అంగన్‌వాడీల నుంచి డ్రాపౌట్ విద్యార్థుల లిస్ట్ సేకరిస్తున్నాం. అనంతరం వారి ఇళ్ల లోకి వెళ్లి టీకాలు వేస్తాం. ఆ తర్వాత కూడా ఇంటింటి సర్వే నిర్వ హించి అందరికి టీకాలు వేసేలా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: ఎంత మంది వైద్య సిబ్బందిని టీకాలు వేసే కార్యక్ర మంలో నియమించారు?

జవాబు: మండలంలో 8 మంది ఏఎన్‌ఎంలు ఉన్నారు. అందరు కలిసి టీంగా టీకాలు వేసే కార్యక్రమం చేపడుతాన్నారు.

ప్రశ్న: తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఏమైనా సూచిస్తారా?

జవాబు: పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా ముంద స్తుగా ప్రభుత్వం ఉచితంగా వేస్తున్న టీకాల కార్యక్రమానికి అందరు వైద్య సిబ్బందికి సహకరించాలని కోరుతున్నాం.
-కంగ్టి(నారాయణఖేడ్)



సొంతింటి కల నెరవేరేనా?

- ఇళ్ల కోసం పేదల ఎదురుచూపులు
- స్పందనలేని అధికారులు

పటాన్‌చెరు: నియోజకవర్గం పరిధిలోని పేద ప్రజలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారు. తమకు సొంతిల్లు కల నెరవేరుతుందోలేదోనని వారు ఆందోళన చెందుతున్నారు. రెండు దశాబ్దాలుగా ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వలేదు. ప్రతి ఎన్నికల మేనిఫెస్టోలో స్థలాలు ఇప్పిస్తామంటూ పాలకులు గద్దెనెక్కుతున్నారే తప్ప ఒక్క ఇల్లు ఇవ్వడం లేదు. జీఓ 58,59 కింద పటాన్‌చెరులో గతంలో ఇచ్చిన ఇళ్లకు రెగ్యూలరైజేషన్ మాత్రమే చేశారు. మూడు నెలల క్రితం చిట్కుల్ సబ్‌స్టేషన్ శంకుస్థాపనకు వచ్చిన మంత్రి హరీశ్‌రావు గ్రామస్తులకు ఆ గ్రామంలోని సర్వే నంబర్ 329లో ప్లాట్ల సమస్యను నెల రోజులుగా పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికీ కొన్ని నెలలు దాటినా సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. గతంలో మంత్రిగా ఉన్న దామోదర్‌రాజనర్సింహ చేతుల మీదుగా పట్టాలు ఇప్పించారు. అందులో అనర్హులకు ప్లాట్లు ఇచ్చారని గత సర్పంచ్, ఇతర గ్రామ నాయకులు ఆ ప్లాట్లను అమ్ముకున్నారని ఆరోపణలు వచ్చాయి. మొత్తం 518 ఉండగా అందులో 253 ప్లాట్లు వివాదాస్పదంగా మారాయి. ఇ స్నాపూర్, రుద్రారంలలో కూడా చాలా మంది పేదలకు ప్లాట్లు ఇచ్చినా ఇప్పటి వరకు పొజిషన్ చూపలేదు. ముత్తంగిలో ఎస్సీ కార్పొరేషన్ కింద ఇళ్లు నిర్మించారు వాటిలో పేదలెవరూ నేటికీ చేరలేదు. 2001లో పటాన్‌చెరు మండలం పరిధిలోని రామేశ్వరం బండలో జీహెచ్‌ఎంసీ వారు బహుళ అంతస్తుల భవంతులు నిర్మించారు. జేఎన్ఎన్‌యూఆర్‌ఎం కింద అక్కడ రెండు వేల మందికి అవాసం కల్పించేందుకు నిర్మాణాలు ప్రారంభించారు. నేటికీ అవి పూర్తి కాలేదు. అందులో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్తూ రాజకీయ నాయకులు పబ్బం గడుపుతున్నారు. తాజాగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆ ఇళ్లను డబుల్ బెడ్ రూమ్‌లుగా మార్చాలని కలెక్టర్ మానిక్‌రాజ్‌కు వివరించారు. ఇటీవల కలెక్టర్ ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు ఎమ్మెల్యే ఆయనకు అక్కడి పరిస్థితిని వివరించారు. కాని ఎలాంటి పురోగతి కానరాలేదు. చిట్కుల్ గ్రామంలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించేందుకు స్థల సేకరణ జరుగుతుందనే ప్రచారం దాదాపు ఏడాదిగా సాగుతోంది. మొత్తంమీద ఒక్క పటాన్‌చెరు మండల పరిధిలోనే కాకుండా మొత్తం నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణానికి నోచుకోలేదు. పట్టాలిచ్చి పొజిషన్ చూపకుండా ఉన్న ప్లాట్ల సంగతిని వెంటనే పరిష్కరించాలని రుద్రారం,చిట్కుల్, ఇస్నాపూర్ గ్రామస్తులు కోరతున్నారు. పటాన్‌చెరు పట్టణం, మండలం పరిధిలో మొత్తం నాలుగు వేల మందికి ఇళ్లు కావాలని గతంలో ఇక్కడ కలెక్టర్‌గా పని చేసిన అనిల్‌కుమార్ సింఘాల్ జీహెచ్‌ఎంసీ అధికారులకు ఇచ్చిన నివేదికలో స్పష్టం చేశారు. రామేశ్వరం బండలో జేఎన్ఎన్ యూఆర్‌ఎం నిర్మాణం ప్రారంభించిన సమయంలో కలెక్టర్ ఆ నివేదికనిచ్చారు. ఇప్పుడు ఇంకా చాలామంది పేదలు వలస వచ్చారు. మొత్తం ఎనిమిది వేల మంది ఆవాసం కోసం ఎదురు చూస్తున్నారని అధికారులు తమ అనధికార సంభాషణల్లో చెప్తున్నారు. కష్టార్జితంలో సగ భాగం ఇంటి అద్దెలకే పోతుందంటున్నారు.


రామేశ్వరంబండలో జేఎన్ఎన్‌యూఆర్‌ఎం నివాసాల వద్ద పరిస్థితిని కలెక్టర్‌కు వివరిస్తున్న ఎమ్మెల్యే (ఫైల్)

ఇంటి అద్దెలు ఎక్కువగా ఉన్నాయి



ఇంటి అద్దెలు ఎక్కువగా ఉ న్నాయి. కార్మికులు చాలామంది తమ జీతంలో సగం అద్దెకే కడుతున్నారు. డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టి ఇవ్వాలి.

–మహేందర్, అమీన్‌పూర్

పేదలకు ఇళ్లు ఇవ్వాలి



చిట్కుల్‌లో వివాదస్పద భూమిలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. పట్టాలు ఇచ్చారు. కాని వారు ఆ ఇళ్లలో ఉండే పరిస్థితి లేదు. సమస్యను పరిష్కరించాలి.

–నర్సింగ్‌యాదవ్, చిట్కుల్

స్థల సేకరణ పూర్తయింది

‘డబుల్’ ఇళ్ల నిర్మాణాల కోసం భూమిని సేకరించాం. చిట్కుల్ వివాదస్పద భూమిలోని ప్లాట్లు కొత్తగా ఎవ్వరికీ ఇచ్చే పరిస్థితి లేదు. నిబంధనల మేర కు అనర్హులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

–వైఎస్ గిరి. తహసీల్దార్



జిన్నారం మండలం కొడకంచి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు ప్రహరీ లేకపోవటంతో ఆవరణలో పశువులు సంచరిస్తున్నాయి. ప్రహరీ నిర్మించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలి. - జిన్నారం(పటాన్‌చెరు)

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

న్యూస్ బాక్స్

ఫంక్షన్ హాల్ ప్రారంభం


ఫంక్షన్ హాల్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జిన్నారం(పటాన్‌చెరు):మండల కేంద్రమైన గుమ్మడిదల గ్రామంలో కొత్తగా నిర్మించిన చంద్రారెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను ఆదివారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సీజీఆర్ ట్రస్టు అధినేత గోవర్ధన్‌రెడ్డి, నాయకులు కుమార్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, శంకర్, మంద భాస్కర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి


కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

పటాన్‌చెరు టౌన్ : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ శంకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు రాజశేఖర్, మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, ఆకుల యాదయ్య, సామయ్య, ఆసీఫ్, పెంటయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

‘చర్యలు తీసుకోవాలి’

పటాన్‌చెరు:పటాన్‌చెరు బస్టాండ్ వద్ద ప్రయాణికులకు అడ్డుగా వస్తున్న ఆటోలను ఆపవద్దంటే తమను బెదరిస్తున్నారని శాంతినగర్ వాసి బీజేపీ పట్టణ అధ్యక్షుడు జగన్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పటాన్‌చెరు బస్టాండ్ వద్ద బస్సులు లోపలికి వెళ్లే దారి పక్కను నుంచి శాంతినగర్‌కు వెళ్లే దారిలో ఆటోలను అడ్డంగా పెడుతున్నారని తాను ఫిర్యాదు చేశానని గుర్తు చేశారు. అయితే తాను నిత్యం ఇదే రోడ్డు మీదుగా రాకపోకలు సాగిస్తుంటానని గమనించిన ఆటో డ్రైవర్లు తనను బెదరిస్తూ ఆటోలను పైకి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

బీజేపీతోనే రాష్ట్రం అభివృద్ధి

రామచంద్రాపురం(పటాన్‌చెరు):రానున్న రోజుల్లో పటాన్‌చెరు నియోజకవర్గంలో బీజేపీని ఓ శక్తివంతంగా తయారు చేస్తామని మాజీ ఎమ్మెల్యే టి.నందీశ్వర్‌గౌడ్ అన్నారు. ఆదివారం రామచంద్రాపురం డివిజన్‌కు చెందిన పలువురు టీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చైతన్య పర్చుతున్నామన్నారు. దాంతో ఆకర్షితులవుతున్న వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిజెపిలో చేరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి పార్టీని శక్తివంతంగా తయారు చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగురవేస్తామని తెలిపారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి వెళ్లి చైతన్య పర్చుతామన్నారు.

ఇరుకు కమాన్‌తో ఇబ్బందులు


బీరంగూడ కమాన్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని బీరంగూడ కమాన్ చిన్నదిగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారిని ఆనుకుని మల్లికార్జునస్వామి ఆలయానికి వెళ్లే దారి ప్రారంభంలో అనేక ఏళ్ల క్రితం కమాన్‌ను నిర్మించారు. అదే విధంగా బీరంగూడ కమాన్ నుంచి కిష్టారెడ్డిపేట వరకు అనేక కాలనీలు రావడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు పదింతలు పెరిగాయి. వీటికి తోడు నిత్యం టిప్పర్లు, భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడున్న వాహనాల రాకపోకలకు కమాన్ అడ్డంగా మారింది. గతంలో కమాన్‌ను చిన్నదిగా నిర్మించారు. దాని కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజాప్రతినిధులు స్పందించి కమాన్‌ను మరింత వెడల్పు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

లోకల్ వాయిస్

మట్టి గణపతినే పూజించాలి



పటాన్‌చెరు టౌన్:పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి వేడుకల్లో ప్రతి ఒక్కరూ మట్టి గణపతినే పూజించాలి. విషపూరిత రసాయనాలతో చేసిన వినాయక ప్రతిమలను వాడొద్దు.

–చిన్న ముదిరాజ్, స్థానికుడు



వెండితెర



లై:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక:
వెంకటేశ్వర 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
జయ జానకి నాయక:
సంగీత(రామచంద్రాపురం)
ఫిదా:
జ్యోతి 70ఎం.ఎం.
జయ జానకి నాయక:
జ్యోతి(బొల్లారం)



రోడ్డంతా పచ్చదనమే..

పటాన్‌చెరు మండలం ఐనోల్ గ్రామ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా పచ్చని చెట్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఈ మార్గం గుండా వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు పచ్చటి వాతావరణాన్ని తిలకిస్తూ వెళ్లుతుంటారు.

-పటాన్‌చెరుటౌన్

Zone Guide

వంట గ్యాస్ సమాచారం

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని హెచ్.పి వంట గ్యాస్‌ను బుక్ చేసుకున్న వారికి ఒక్క రోజులోనే సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు డీలర్ తెలిపారు.ట్రాన్స్‌పోర్టు ద్వారా 24 గంటల సమయం పడుతుందని చెప్పారు.

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరు టౌన్:పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికిలో సోమవారం నాడు డాక్టర్ పద్మావతి విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుండి మంగళవారం ఉదయం 9 గంటల వరకు అందు బాటులో ఉంటారు.రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

ఘనంగా బాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

జిన్నారం(పటాన్‌చెరు): జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాల్‌రెడ్డి జన్మ దిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిన్నారం ఎంపీపీ రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, టీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి తదితరులు బాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, టీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు బాల్‌రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

న్యూస్ బాక్స్

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి

పటాన్‌చెరు:విద్యార్థి నాయకులు బంగారు తెలంగాణ సాధనలో క్రియాశీలంగా పాల్గొనాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక జీఎంఆర్ ఫంక్షన్ హాలులో టీఆర్ఎస్‌వీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయి కమిటీ ఎన్నికపై చర్చించారు. కమిటీ ప్రతినిధుల కోసం ప్రతిపాదనలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ సూచనల మేరకు విద్యార్థి నాయకులు బంగారు తెలంగాణలో క్రియాశీలంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. పార్టీ విద్యార్థి విభాగం నేతలకు గొప్ప ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు టీఆర్ఎస్ నాయకులు దశరథ్‌రెడ్డి, మల్లారెడ్డి, జిన్నారం హన్మంత్‌రెడ్డి, విజయ్, వెంకటేశ్‌గౌడ్, చందూ తదితరులు పాల్గొన్నారు.

'సైన్యం' సేవలు అభినందనీయం



మొక్క నాటుతున్న బాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు):సైన్యం ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం సైన్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొల్లారంలోని బాలాజీ నగర్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాల్‌రెడ్డి హాజరై మొక్కలను స్వయంగా నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సైన్యం సేవలు అభినందనీయమన్నారు. ప్రతి వారం గ్రామంలోని కాలనీల్లో శ్రమదానం చేస్తూ యువత ముందుకెళ్లటం అభినందనీయమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. అధ్యక్షులు వేణుపాల్‌రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులున్నారు.

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు):ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తాము ముందున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం రామచంద్రాపురం డివిజన్‌లోని బీరం గూడ కమాన్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న నిర్మాణ పనులను ప్రారంభించారు. మయూరినగర్‌లో పోచమ్మ ఆలయ నిర్మాణ పనుల ప్రారంభించారు. అనంతరం భారతీనగర్‌డివిజన్ పరిధిలోని ఎంఐజీ కాలనీలో కొత్తగా నిర్మించిన సొసైటీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం భారతీనగర్ డివిజన్‌లోని ఎంఐజీ కాలనీలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అంచలంచెలుగా నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రధానంగా రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్‌లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉండేదని దానిని శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఎంఐజీ, ఎల్ఐజీ కాలనీ, రామచంద్రారెడ్డినగర్ వద్ద భారీ వాటర్ ట్యాంక్‌లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ పనులను త్వరలో పూర్తవుతాయని దాని ద్వారా తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. అదే విధంగా డ్రైనేజీ సమస్య సైతం పూర్తి స్థాయిలో పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా తాను చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతామని వివరించారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



అంశం: పట్టణ అభివృద్ధి
శంకర్‌యాదవ్
పటాన్‌చెరు కార్పొరేటర్

ప్రశ్న: పట్టణంలో అభివృద్ధి కుంటుపడిందా? అన్ని పనులు మందగమనంతో సాగుతున్నాయా?
జవాబు: వాస్తవమే, కాంగ్రెస్ కార్పొరేటర్‌ను కావడంతో నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పనులు నిర్వహించలేకపోతున్నాం.
ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని నిధులు వచ్చాయి?
జవాబు: ఇప్పటి వరకు పటాన్‌చెరు పట్టణంలో రోడ్లు, మురుగు కాల్వలు, ఇతర మరమ్మతుల కోసం రూ.1.40 కోట్లు మంజూరయ్యాయి. పనులు చేపడుతున్నారు.
ప్రశ్న: కొత్త రోడ్లు ఎప్పుడు వేస్తారు? కొన్ని కాలనీల్లో రోడ్లు గుంతలమయమయ్యాయి?
జవాబు: రోడ్ల అభివృద్ధికి నిధులు కోరుతున్నాము. దశలవారీగా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం.
ప్రశ్న: మంచినీటి సమస్యలను పరిష్కరించలేకపోతున్నారు? కలుషిత నీరు వస్తోంది?
జవాబు:చాలా చోట్ల దగ్గరుండి సమస్యను పరిష్కరించే ప్రయత్నాలు చేశాను. సిబ్బందికి సూచనలిచ్చి డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నాను. ఎవరైనా ఫిర్యాదు చేస్తే స్వయంగా వెళ్లి సమస్యను పరిష్కరిస్తున్నాను. దాదాపు ఇంటింటికి కొత్తపైప్‌లైన్ వేసే పని కొనసాగుతోంది. మొత్తం సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నాను.
ప్రశ్న: అభివృద్ధి పనుల్లో మీరే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కారణాలు ఏమిటి?
జవాబు: అధికారులు సహకరించడంలేదు. పనుల ప్రతిపాదనల్లో కార్పొరేటర్‌కు ప్రాధాన్యత ఇవ్వడం లేదని భావించాల్సి వస్తోంది. పార్టీ పరంగా కొంత ఇబ్బంది ఉంది. కాంగ్రెస్ వాడిననే కారణంతోనే టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. కాని పట్టణంలో అభివృద్ధి కోసం నిధులు సాధిస్తా.

-పటాన్‌చెరుటౌన్

రాజీవ్ ఆశయ సాధనకు కృషి





జిన్నారం, గుమ్మడిదలలో రాజీవ్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు):మండల కేంద్రమైన జిన్నారంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతిని ఆదివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. శ్రీకాంత్‌రెడ్డి నిరుపేద ప్రజలకు రాజీవ్ గాంధీ అండగా ఉండేవారన్నారు. దేశానికి రాజీవ్ గాంధీ ఎన్నో సేవలు అందించారన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు తాము కట్టుబడి ఉంటామన్నారు. నాయకులు అనిల్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, గాండ్ల శ్రీనివాస్, బ్రహ్మేందర్, మల్లేశ్, మంద రమేశ్, ఆది ఎల్లయ్య పాల్గొన్నారు.

గుమ్మడిదలలో..

రాజీవ్ గాంధీ జయంతిని ఆదివారం మాజీ వైస్ ఎంపీపీ మద్దివీరారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. రాజీవ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైస్‌ఎంపీపీ సురభినాగేందర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకెళ్లాలని సూచించారు. రాజీవ్ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరారెడ్డి, నాయకులున్నారు.





సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం, ప్రహరీ పూర్తిస్థాయిలో లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

నెల రోజులకే ధ్వంసం

- రోడ్డంతా గుంతలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

హత్నూర(సంగారెడ్డి): వేసిన నెల రోజులకే రోడ్డంతా ధ్వంసమైంది. నాసిరకంగా వేయడంతో రోడ్డంతా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారులు పట్టించుకోకపోవడంతో నాసిరకంగా రోడ్డు వేయడంతో నెలరోజుల లోపే రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి.సంగారెడ్డి–దౌల్తాబాద్ ప్రధాన రహదారిపై మండలంలోని పల్పనూర్ గ్రామ శివారులో కొత్తగా నిర్మించిన బ్రిడ్జి వద్ద ఇరువైపులా నెలరోజుల క్రితమే బీటీరోడ్డును వేశారు. కాంట్రాక్టర్ నాసిరకంగా రోడ్డు వేయడంతో ఇప్పుడే పెద్దగుంతలు ఏర్పడ్డాయి. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో రహదారిపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నాసిరకంగా రోడ్డు నిర్మించిన సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పలువురు కోరుతున్నారు.





హత్నూర:ధ్వంసమైన బీటీరోడ్డు, సదాశివపేట రూరల్: కంకర తేలిన చందాపూర్ రోడ్డు

గుంతలమయంగా చందాపూర్ రోడ్డు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని చందాపూర్ రోడ్డు అధ్వానంగా ఉంది.ఆత్మకూర్ నుంచి చందాపూర్కి వెళ్లే రహదారి పొడవునా కంకర తేలి గుంతలుమయంగా మారింది. దీంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దాదాపు పదిహేను ఏళ్ల క్రితం నిర్మించింది కావడంతో ప్రస్తుతం రోడ్డు పరిస్థితి దారుణంగా మారింది. ఈ దారిపై ప్రయాణించడం నరకప్రాయంగా మారిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి



ప్రధాన రహదారిపై నాసిరకంగా రోడ్డు వేయడంతో గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సదరు కాంట్రాక్టర్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలి.

–బంటు శ్రీనివాస్, సర్పంచ్

ఇబ్బందులు పడుతున్నాం



బ్రిడ్జి వద్ద ఏర్పడిన గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు గాయలపాలవుతున్నారు. రాత్రిపూట ద్విచక్ర వాహనదారులు ఈ రహదారిపై రావాలంటే జంకుతున్నారు. సంబంధిత అధికారులు రోడ్డుకి మరమ్మతులు చేపట్టాలి.

–సురేందర్‌రెడ్డి

అవస్థలు పడుతున్నాం



మా ఊరికి వెళ్లే ప్రధాన రోడ్డు పొడవునా గుంతలు పడడంతో నరకం అనుభవిస్తున్నం. ద్విచక్ర వాహనదారులు అనేక మంది గుంతలో అదుపు తప్పి కిందపడ్డారు.

–రమేష్, చందాపూర్

త్వరలో కొత్త రోడ్డు వేయిస్తాం

పల్పనూర్ బ్రిడ్జి వద్ద ధ్వంసమైన రోడ్డును తిరిగి త్వరలోనే వేయిస్తాం. మట్టి నాసిరకంగా ఉండం వల్లనే వేసిన రహదారి పాడైపోయింది. తిరిగి కొత్త రహదారి వేసేందుకు చర్యలు చేపడతాం. వాహనదారులు, ప్రయాణికుల సమస్యలు పరిష్కరిస్తాం.

–రవీందర్, ఏఈ , హత్నూర

న్యూస్ బాక్స్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



సంగారెడ్డి రూరల్: ప్రతి వారు పుట్టిన రోజును పురస్కరించుకొని కనీసం ఐదు మొక్కలు నాటాలనినవ భారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ అన్నారు. ఆదివారం ఇస్మాయిల్‌ఖాన్‌పేట పరిధిలోని గాడిచర్లలో శ్రీధర్ జన్మదినంగా సందర్భంగా చిన్నారులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు పుట్టిన రోజు, పెళ్లి రోజులను పురస్కరించుకోని విధిగా ఒక మొక్క అయిన నాటి వాటిని సంరక్షిస్తే భవిష్యత్ తరాలను కాపాడిన వాళ్లమవుతామన్నారు.

వయోజనులకు ఎన్ఐవోఎస్ పరీక్షలు



సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్, ఆరూర్, కంబాలపల్లి, ఎన్కేపల్లి, నందికంది, పెద్దాపూర్, నిజాంపూర్, చందాపూర్, అంకేనపల్లి, ఎల్లారం, ఆత్మకూర్, మాచిరెడ్డిపల్లి, కోనాపూర్ తదితర గ్రామాలలో ఆదివారం నేషనల్ లిటరసీ మిషన్, నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో వయోజనులకు అక్షరాస్యత పరీక్షలను నిర్వహించారు.పరీక్షలు జరుగుతున్న తీరును సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ సంగమేశ్వర్ పర్యవేక్షించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

మందిర అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

సంగారెడ్డి జోన్: శ్రీ వీరభద్రేశ్వర మందిర అభివృద్ధికి తనవంతు చేయూత అందిస్తానని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఆదివారం సంగారెడ్డి కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో వీరశైవ లింగాయత్ సమాజం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అఖండ లక్షబిల్వార్చన రెండొందల మంది దంపతులతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రావణ మాసం ముగిస్తున్న నేపథ్యంలో సమాజం ఆధ్వర్యంలో బిల్వార్చన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చక్రేశ్వర్‌రావు తెలిపారు. అంతరం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం నిర్వహించారు. కార్యదర్శి ఎం.మనోహర్, సమాజగౌరవ అధ్యక్షుడు గిరిజానాథం, అధ్యక్ష, కార్యదర్శులు మరెల్లి అడివప్ప, పట్లోళ్ల శివరాజ్‌పాటిల్, శ్రీనివాస్, సంగమేశ్వర్, వీరన్నపాటిల్, వైద్యనాథ్, రాజు , శరణప్ప, ఈశ్వరప్ప, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

లోకల్ వాయిస్

రుణాలు ఇవ్వాలి



కొండాపూర్(సంగారెడ్డి): ప్రభుత్వం రజకులకు రూ 250 కోట్లు ప్రవేశ పెట్టిన నేపథ్యంలో కేవలం దుస్తులు ఉతికేందుకు ఆధునిక యంత్రాలనే కాకుండా గ్రూపులతో సంబంధం లేకుండా ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి నిర్దిష్ట కాలపరివిఎతితో రుణాలు ఇవ్వాలి.

–నామాల నాగేష్,
రజక సంఘం జిల్లా అధ్యక్షుడు

మన సంగారెడ్డి 12
సాక్షి సంగారెడ్డి
సోమవారం । ఆగస్టు । 21 । 2017

వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
గౌతమ్‌నంద:
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
లై: సితార
జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15
నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి

న్యూస్ బాక్స్

పంచాయతీలుగా చేసిన ఘనత బీజేపీదే



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత బీజేపీదే నని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య అన్నారు.మండల పరిధిలోని సీతారాం కుంటలో ఆదివారం గిరిజన మోర్చా అధ్యక్షుడు రాత్లా నెహ్రూ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎల్లయ్య మాట్లాడుతూ గతంలో తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత మాజీ ప్రధాని వాజ్‌పేయి దేనన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎటువంటి నిబంధనలు లేకుండా బేషరత్‌గా ప్రతి తండాని గ్రామ పంచాయతీగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు శివాజీ, నాయకులు శ్రీనివాస్, సికిందర్, నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు అభినందనలు

సంగారెడ్డి అర్బన్:వ్యవసాయంలో లీడర్‌షిష్, స్వామినాథన్ పురస్కారం అందుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎ.నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. రైతు బాంధవుడిగా, ఉద్యమ సారధిగా, కష్టసుఖాలను తెలుసుకున్న సీఎం కేసీఆర్‌కు అవార్డు దక్కడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి వినూత్న పతకాలు చేపడుతున్నామన్నారు. 24 గంటల ఉచిత కరెంట్ , రుణ మాఫీ, ఎకరాకు రూ.4 వేలు చొప్పున రెండు సీజన్‌లకు ఇవ్వడానికి రైతుకు చెప్పకోదగ్గ విషయమన్నారు. మిషన్ కాకతీయకు చెరువులు, కుంటలతో జల కళ వస్తుందన్నారు. దీంతో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.



భక్తిశ్రద్ధలతో సువాసిని పూజ

శ్రావణ మాసం చివరి ఆదివారం సందర్భంగా పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వర మందిరంలో మహిళలు భక్తిశ్రద్ధలతో గీతాపారాయణం, సామూహిక సువాసిని పూజ నిర్వహించారు. -సదాశివపేట(సంగారెడ్డి)

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ తదితరులు



ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న సభ్యులు

సంగారెడ్డి రూరల్:ఫొటోగ్రఫీ వృత్తి సృజనాత్మకతతో కూడినది అని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం కంది మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి చౌరాస్తాలో జనప్రియ హోటల్‌లో ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ గాయని మాంగ్లీ తన ఆట, పాటలతో అలరించారు. అనంతరం ఎస్పీని సన్మానించారు. కార్యక్రమంలో ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు జగన్, సభ్యులు గోపాల్, శ్రీనివాస్, సురేందర్‌గౌడ్, కాశిరాం, వంశీ , రవి తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లకు సన్మానం

సంగారెడ్డి జోన్ : ఫొటోగ్రాఫర్ల వృత్తి చాలా సవాళ్లతో ముడిపడి ఉంటుందని రాష్ట్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. ఆదివారం కూన గంగమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని పత్రికల ఫొటోగ్రాఫర్లకు ప్రపంచ ఫొటోగ్రాఫి దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్మానించారు. పదేళ్ల క్రితం వచ్చిన ఆధునిక, సాంకేతిక విప్లవం కారణంగా ఫొటో అనేది నేడు ఎంతో కీలకంగా మారిందన్నారు. ప్రతి రోజు తన పరిజ్ఞానంతో ప్రపంచంలోని ఏ మూలనైనా జరిగే అభివృద్ధి సమస్యలను ప్రపంచానికి తెలియజేసేందుకు నిత్యం శ్రమించే ఫొటోగ్రాఫర్ల కోసం ఒక రోజును కేటాయించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మీడియా ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు ఆరీఫ్, సంతోష్, సతీష్, గిరి, సత్యనారాయణలను సత్కరించారు. కూన దుర్గయ్య, సత్యనారాయణ, సీహెచ్ నాగరాజు. పూల్‌సింగ్ నాయక్, వెంకట్ పాల్గొన్నారు.

రాజీవ్ చూపిన బాటలో నడవాలి





హత్నూర: రాజీవ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, సంగారెడ్డిలో..

హత్నూర(సంగారెడ్డి):కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నాయని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మెదక్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇబ్రహిం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వసతి గృహంలోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, నాయకులు కొన్యాల వెంకటేశం, ఇబ్రహిం, కృష్ణ, నర్సింలు, నాయకులు పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్:రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జార్జ్ మ్యాథ్యూస్ పిలుపునిచ్చారు. స్థానిక రాజీవ్‌పార్కులోని రాజీవ్ గాంధీ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. పలువురు పాల్గొన్నారు.

Zone Guide

నేడు 'డయల్ యువర్ మున్సిపల్ కమిషనర్'

సంగారెడ్డి టౌన్ :పట్టణంలోని సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చేందుకు సోమవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ మున్సిపల్ కమిషన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీరు, రోడ్లు తదితర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చేందుకు 8008321666 ఫోన్ చేసి ప్రజలు ఫిర్యాదులు చేయవచ్చు.

రిటైర్డ్ ఉద్యోగులకు అండగా ఉంటాం

సదాశివపేట:(సంగారెడ్డి): ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఆర్యవైశ్య సంఘం అండగా ఉంటుందని సంఘం పట్టణ గౌరవ అధ్యక్షుడు కోడూరి అంజయ్య పేర్కొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వర మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన 37 మందిని ఘనంగా సన్మానించి అభినందించారు, ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సహాయసహకారాలతో కన్యకా పరమేశ్వర మందిరం అవరణలో కల్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఆర్థికంగా స్థోమత లేని ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు సంఘం తరపున కృషి చేస్తామని తెలి పారు, మాశెట్టి రాచయ్య, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు మాశెట్టి ప్రకాశం, కార్యదర్శి పురం సుధాకర్, వాసవీ కన్యకపరమేశ్వర అలయం అధ్యక్షుడు అనుముల సాయిరాజ్, కార్యదర్శి మల్లికార్జున శంకర్, కోశాధికారి పారిషం భిక్షపతి, వాసవీ క్లబ్ పట్టణ అధ్యక్షుడు కంది కృష్ణ, ఉపాధ్యక్షుడు చిలపల్లి వెంకన్న, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు దిడ్డిగె నాగేష్‌లున్నారు.

ఇంటర్వ్యూ

అంశం: విద్యుత్ సమస్యలు





ప్రకాష్
విద్యుత్ ఏఈ

ప్రశ్న:మండలంలో మొత్తం ఎన్ని విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి?
జవాబు: మొ 11,022 కనెక్షన్లు ఉన్నాయి
ప్రశ్న:గ్రామాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలొస్తున్నాయి?
జవాబు: అలాంటిది ఏమిలేదు, డీఎన్ఆర్ పథకం వస్తుంది.దీని ద్వారా ప్రతిపాదనలు పంపి సరిచేస్తాం.
ప్రశ్న:మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు వంగి ఉన్నాయి?వాటికీ మరమ్మతులు ఎప్పటివరకు పూర్తి చేస్తారు?
జవాబు: ఇప్పటికే కొన్ని గ్రామాల్లో మరమ్మతులు పూర్తి చేశాం.మరికొన్ని గ్రామాల్లో త్వరలో పూర్తి చేస్తాం.
ప్రశ్న:రైతులకు ఎన్ని గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు?
జవాబు:నెలకు రూ.30 చార్జీతో రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నా. రైతులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
ప్రశ్న:కొత్తగా విద్యుత్ కనెక్షన్ కావాలని వచ్చిన వారికీ ఎన్ని ఇస్తున్నారు?
జవాబు:నూతనంగా విద్యుత్ కనెక్షన్ కావాలని వచ్చిన వారికీ వారం రోజుల్లోనే ఇస్తున్నం.అవసరమైన వారు డీడీలు చెల్లించాలి
ప్రశ్న:మండలంలోని అన్ని గ్రామాలకు అవసరమైన సిబ్బంది ఉన్నారా?
జవాబు:మండలంలోని అన్ని గ్రామాలకు అవసరమైన సిబ్బందిసరిపడ లేకపోవడంతో చాలా ఇబ్బందిగా వుంది.
-సదాశివపేట రూరల్(సంగారెడ్డి)